21-7Pg1FB.qxd:21-7Pg1FB.qxd 01/01/01 7:30 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
21-7-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 172 పేజీలు: 10+2 వెల: 8.00

## 22న పార్లమెంటుకు ఆర్థిక సర్వే

## చైనాలో ఆకస్మిక వరదలు: వంతెన కూలి 11మంది మృతి

5లో

# తెగిన రోడ్లు..కూలిన ఇళ్లు



ఏజెన్సీలో కొట్టుకొని పోయిన ఎన్.హెచ్.326



ఏజెన్సీలో జాతీయ రహదారిపై మునిగిపోయిన వంతెన

### రాష్ట్రమంతా వర్షబీభత్సం

### చింతూరు- కల్లేరు గ్రామాల నడుమ తెగిన 316వ జాతీయరహదారి

### ఎపి, ఒడిశా నడుమ రాకపోకలు బంద్

### ధవళేశ్వరం వద్ద పెరుగుతున్న వరద

### ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ఉధృతి

### ఉత్తర, కోస్తాంధ్రలో స్తంభించిన రవాణా

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:**బంగాళా ఖాతంలో వాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు పలు జిల్లాల్లో భయానక,బీభత్స పరిస్థితులను సృష్టిస్తున్నాయి.ప్రస్తుతం వాయుగుండం పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.గోపాల్‌పూర్‌కు ఈశాన్యంగా 70 కిలో మీటరు దూరంలో ఉంది.ఒడిశా నుంచి చిలక సరస్సు దగ్గరగా ఉన్న వాయుగుండం గంటకు మూడు కిలో మీటర్ల వేగంతో కదులుతుంది. వాయవ్యంగా కొనసాగుతూ ఒడిశా- చత్తీస్‌గడ్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. దీని ప్రభావంతో వాతావరణ శాఖ చెప్పినట్లుగా ఉత్తర కోస్తాంధ్ర,ఒడిశా తీర ప్రాంతాల్లోని జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి.ఉత్తరాంధ్ర,కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వానలకు రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ స్తంభించింది.ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగుతున్న నేపథ్యంలో గోదావరి ఉపనది శబరి వరద నీరు పోటెత్తింది.,భారీ వరద ప్రవాహంతో అల్లూరి సీతారామరాజు జిల్లాలోని చింతూరు- కల్లేరు గ్రామాల మధ్య గండిపడి 316వ నెంబరు జాతీయ రహదారి కోతకు గురైంది.దీంతో ఎపీ- ఒడిశా రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోవేలాది ఎకరాల పంట భూములు నీట మునిగాయి.,చెట్లు,విద్యుత్తు స్తంభాలు నెలకు ఒరిగాయి.పలు గ్రామాలో కాల్వలు కట్టలు తెంచుకుని ప్రవహి స్తున్నాయి. చెరువులు అలుగుబారి పంట చేలు నీట మునిగాయి. లోతట్టునున్న గ్రామాలకు,గ్రామాలు నీటి మునిగాయి.వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ.ప్రకృత్తి విపత్తులు నిర్వాహణ యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించారు.జిల్లాల్లో ఏర్పాటు చేసిన కంట్రోలు రూమ్‌ల ద్వారా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.సీఎం చంద్రబాబు, హోం, వ్యవసాయం. విద్యుత్తుశాఖల మంత్రులు వంగలపూడి అనిత, కింజరపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నారు.తూర్పుగోదావరిజిల్లాలోని గండిపోచమ్మ వరద >>2

# రేపటి నుంచి అసెంబ్లీ




### మూడు శ్వేతపత్రాలు విడుదల

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 22 సోమవారం నుంచి జరుగుతాయి. ఈ సమావేశాలు అయిదు రోజులపాటు జరుగుతాయి.ఆ మేరకు ఇటీవల సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు. సమావేశాల సన్నాహాలపై ఇప్పటికే శాసనసభా స్పీకరు అయ్యన్నపాత్రుడు,మండలి చైర్మన్ మోషేన్‌రాజు మీడియాకు స్పష్టతను ఇచ్చారు. ఈ నేపథ్యంలో సమావేశాల నిర్వహణపై ఏపీ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సూర్యదేవర ప్రసన్నకుమార్ పలు విషయాలు ఈ రోజు వెల్లడించారు.తొలి రోజు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్ ప్రసంగించే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర పరిస్థితులపై ఏడు శ్వేత పత్రాలు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.వీటిలో నాలుగింటిని సీఎం చంద్రబాబు ఇప్పటికే విడుదల చేసారు. మిగిలిన మూడింటిలో >>2

# కేంద్రం నుంచి పోలవరం నిధులు తెండి



### ఎపి అభివృద్ధే అజెండాగా కేంద్రంతో చర్చలు జరపాలి

### పోలీసులు రాజీపడక్కరలేదు.. లా అండ్ ఆర్డర్ నాకు ముఖ్యం

### టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సీఎం చంద్రబాబు

**విజయవాడ.జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం పూర్తికి అవసరమైన నిధుల విడుదలకు కేంద్రాన్ని ఒప్పించే దిశలో ఏపీ పార్లమెంటు సభ్యులంతా కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.ఏపీ అభివృద్ధే ప్రధాన అజెండాగా ఎంపీలు,మన రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు పోటీపడి పని చేయాలన్నారు. శనివారం సీఎం చంద్రబాబు కార్యాలయంలో ఆయన అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. అందుబాటులో ఉన్న ఎంపీలు, రాష్ట్రమంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వారికి మంత్రుల నుంచి వివిధశాఖలకు చెందిన సమాచారాన్ని తీసుకుని కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు సూచించారు.అవసరతను బట్టి రాష్ట్ర మంత్రులను వెంటపెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్రమంత్రులను కలవాలని ఆదేశించారు. అమరావతి,పోలవ ప్రాజెక్టులకు రావాల్సిన నిధులపై బేటీలో చంద్రబాబుకీలకంగా ప్రస్తావించారు.ఏపీ అంటేనే అమరావతి,పోలవరం అన్న దిశలో మనం >>2

## ఒకేసారి 62 మంది ఐఎఎస్‌ల బదలీ

2లో

## కట్టతెంచుకొన్న పెదవాగు కొట్టుకుపోయిన జీవితాలు

7లో



21-7pg2exHMNWJQE.qxd:21-7pg2exHMNWJQE.qxd 01/01/01 7:28 AM Page 1





శనివారం విజయవాడలో జోరు వానదృశ్యం



శనివారం విశాఖ జిల్లాలో కూలిన ఇళ్లు



శనివారం విశాఖ నగరంలో రోడ్లన్నీ జలమయం

# తెగిన రోడ్లు..కూలిన ఇళ్లు

>> ప్రవాహం ఉధృతంగా ఉంది.అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీలరు చేరింది.అమ్మవారి ఆలయం వద్ద ఇళ్ళు పూర్తిగా నీట మునిగిపోయాయి.వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు నిలిపివేసారు.ఈ ఆలయ ప్రాంతం నుంచి పాపికొండలు విహరయాత్ర నిలిచిపోయింది. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవహం నిలకడగా ఉంది.ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 7.8 అడుగుల నీటి మట్టం కొనసాగుతుంది.సముద్రంలోకి 3.09 లక్షల కూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.తూర్పు,మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800ల కూసెక్కుల నీటిఇ విడుదల చేస్తున్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి.ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3వేల కూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేసారు. పులిచింతలకు ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగుతుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 175 అడుగులుగా ఉంది.ఇప్పటికే 100 అడుగులకు నీటి మట్టం చేరింది.అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ రిజర్వాయర్ నీటి మట్టం గరిష్ట స్థాయికి చేరింది. దీంతో రెండు గేట్లు ఎత్తివేసి,నీటిని దిగువకు విడుదల చేసారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసారు.తాండవ జలాశయం ప్రస్తుత నీటి మట్టం 365 అడుగులుగా ఉంది.,తాడిగిరి వంతెనపై నుంచి ప్రమాదకరమైన స్థితిలో వరద ప్రవహిస్తోంది.దాంతో వంతెనపై నుంచి రాకపోకలు లేకుండా పోయాయి,10గ్రామాలకు రవాణా సౌకర్యం లేకుండా పోయింది,భారీ వనాలకు అనకాపల్లిజిల్లా ప్రాంతాల్లో ఆకుమడులు కొట్టుకుని పోయాయి,ఈ పరిస్థితితో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.విజయనగరం,శ్రీకాకుళం జిల్లాల్లో వాన ప్రభావంతో పంట చేలకు తీరని ఇబ్బంది.పలు ప్రాంతాల్లో గడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి.,వ్యవసాయ శాఖా మంత్రి వర్షాలపై జిల్లా కలెక్టరు స్వప్నిల్ దినకర్‌తో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కొమ్మ్యూరు మండలం రామరాజు పాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది.కేడీపేట- చింతపల్లి మధ్య ఈ పరిస్థితి కారణంగా వాహనాల రాకపోకలు నిలిపోయాయి.రామవోమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. వట్టిగెడ్డ జలాశయం పోర్లు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుంది.గుంటూరు,ప్రకాశం, ఏలూరు, విశాఖ, విజయవాడ నగరాలపై వర్షం ప్రభావం తీవ్రంగానే ఉంది. విశాఖ నగరంపై వర్షం ప్రభావం జనజీవనాన్ని అతాకుతలం చేసింది. విజయవాడ నగరంలో ఎడతెరపిలేని వానలకు జనజీవనం స్తంభించింది.

రాష్ట్రంలో భారీగా వరి,శనగ,వేరుశనగ,మిర్చి.పత్తి చేలకు భారీ నష్టం వాటిల్లింది.అరటి తదితర ఉద్యానపంటలు అనుహ్య నష్టం వాటిల్లింది.కూరగాయల పంటలు భారీగా దెబ్బతిన్నాయి.

# ఒకే సారి 62 మంది ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ.జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు. 62మంది ఐఎస్‌లను బదిలీ చేసారు.ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతమందిని ఒకే సారి బదిలీ చేయడం ఇదే మొదటి సారి. ఈ 62మందిలో అత్యధికులకు జాయిం ట్‌కలెక్టర్లు. మున్సిపల్ కమీషనర్లుగా నియమించారు. పరిపాలన సౌలభ్యం కోసం ఈ అదికారులందరిని సీఎం చంద్రబాబు పర్యవేక్షణలో అధికారులు తీవ్ర కసరత్తు అనంతరం బదిలీ చేసి పోస్టింగులు ఇచ్చారం టున్నారు. సీహెచ్ శ్రీదత్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ కమీషనర్(మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అదనపు బాధ్యతలు), ఎంవీ శేషగిరి రావు స్టాంపులు,రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ కమీషనర్‌గా, రేఖారాణికి హ్యాండ్‌లూమ్స్ టెక్స్‌టైల్స్ శాఖ కమీషనర్‌గా, మల్లిఖార్జునకకు బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్( బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కమీషనర్‌గా అదనపు బాధ్యతలు) నియమించారు.చేవూరి హరికిరణ్‌ను ప్రజారోగ్యం,కుటుంబసంక్షేమ శాఖ డైరెక్టర్‌గా, ప్రసన్న వెంకటేష్‌ను సాంఘిక ,సంక్షేమశాఖ కార్యదర్శిగా, శ్రీకేష్ బాలాజీరావును భూసర్వే సెటిల్‌మెంట్ల సంచాలకునిగా, గిరిశ్‌షాను పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీగా, నారపురెడ్డి మౌర్యను తిరుపతి మున్సిపల్ కమీషనర్‌గా, గుంటూరు మున్సిపల్ కమీషనర్‌గా .ఎం.వేణుగోపాల్‌రెడ్డిని మహిళా శిశుసంక్షేమశాఖ సంచాలకునిగా,నిషాంత్‌కుమార్‌ను ఎక్సైజ్‌శాఖ ప్రొహిబిషన్ సంయాలకునిగా,. నిషా సూరజ్ ధనుంజయ్‌ను పల్నాడు జేసీగా, జెసీ కిశోర్‌కుమార్‌ను క్లీన్ కృష్ణా,గోదావరి కెనాల్ మిషన్ ఎండీగా,రామసుందర్‌రెడ్డిని ఆర్‌అండ్‌ఆర్ కమీషనర్‌గా నియమించారు.కీర్తి చేకూరిని ట్రాన్స్‌కో జాయిండీ ఎండీగా, విజయసునీతను వ్యవసాయ,మార్కెటింగ్ శాఖ సంచాలకునిగా,సంపత్ కుమార్‌ను విశాఖ మున్సిపల్ కమీషనర్‌గా, ధాన్యచంద్రను విజయవాడ మున్సిపల్ కమీషనర్‌గా, కేతన్ గార్గ్‌ను రాజమహేంద్రవరం మున్సిపల్ కమీషనర్‌గా,అమిలినేని భార్గవతేజను గుంటూరు జిల్లా జేసీగా, హిమన్షు కోహ్లిని తూర్పుగోదావరి జేసీగా, నిశాంతిని కోనసీమ జిల్లా జేసీగా, ఎస్.తేజ్‌భరత్‌ను కడప మున్సిపల్ కమీషనర్‌గా నియమించారు.సెకండరీ హెల్త్ డైరెక్టర్ సిరిని,సీఆర్డీఏ కమీషనర్‌గా రమా సుందర్‌రెడ్డిని,స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ గుమ్మల గణేష్‌కుమార్‌ను,జీఎస్ కమీషనర్‌గా సంపత్‌కుమార్‌ను నియమించారు.

# ఏజెన్సీలో వారంరోజులుగా కుండపోత

## గోదావరి-శబరి నదులకు వరదపోటు

### జలదిగ్బంధంలో ముంపు మండలాల రహదారులు

**చింతూరు జూలై 20 ప్రభాతవార్త:** తుఫాను ప్రభావంతో ఏజెన్సీలో గత వారం రోజులుగా వానలు దంచికొడుతున్నాయి.దాంతో గోదావరి-శబరి నదుల్లో వరద పోటెత్తుంది.భారీ వర్షాలతో ఎపి-ఒరిస్సాలను కలిపే జాతీయ రహదారి (యన్.హెచ్) 326పై ఉన్న కల్వర్టు కొట్టుకోనిపోయి ,రోడ్డు కోతకు గురైంది. దాంతో రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.భారీ వర్షాలతో వాగులు,వంకలు ఉప్పొంగి ముంపు మండలాలను కలిపే రహదారులు అన్ని నీటమునిగాయి.దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.చింతూరు నుండి వి.ఆర్.పురం రహదారిలో చీకటివాగు వరదతో రోడ్డు మునిగిపోయింది.సోకిలేరు ఉగ్రరూపంతో వంతెన మునిగిపోయింది. అత్తకొడళ్ళవాగు ఉధృతికి వరద ఉరకలేస్తుంది.రామవరం కాలువ పొంగి ప్రవహిస్తుంది.అనవరం వాగు భయపెడుతుంది.ఇలా చింతూరు నుండి వి.ఆర్.పురంకు ఉన్న 34 కిలోమీటర్ల మధ్యలో ఇన్ని చోట్ల రహదారులు నీట మునిగాయి.దాంతో వందలాది గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది.ఇక చింతూరు నుండి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్. 326 ఇప్పటికే నీట మునిగింది.ఈ రహదారిపై కుయుగూరు వద్ద ఉన్న వంతెన నీట మునిగిపొయింది.2006లో ఈ వంతెన పై నుండి వరదనీరు సుమారు 12అడుగులు పారగా అది 2022కు 20 అడుగులు దాటింది.ఇప్పుడు ఇక్కడో మరో కొత్త వంతెన మంజూరైంది.డిపిఆర్‌లో ఈ పాత సర్వేలను పరిగణలోకి తీసుకున్నారో లేదో తెలియదుకాని.వనోస్తే వరదోస్తాది.వరదొస్తె వంతెన మునుగుతాది అనేలా డిపిఆర్ అంచనావేశారో వేచి చూడాలి.ఇక కుయుగూరు-కల్లేరు మధ్య అధికారుల అవగాహన రాహిత్యంతో,గతంలో రహదారి నిర్మించినప్పుడు ఉన్న చిన్న వంతెన(దీనిని సరిహద్దు వంతెన అంటారు) రహదారి నిర్మాణం పేరుతో కల్వర్టును మూసివేశారు.దాంతో కుంభ వృష్టికి వరదనీరు రోడ్డు ప్రక్కనే నిలిచిపోయి తన బలాన్ని కూడగట్టి రోడ్డును ఎత్తిపడేసింది.దాంతో రోడ్డు కోతకు గురై కొట్టుకొని పోయింది.కొత్త రెడ్డు సైతం కొన్ని మీటర్ల పొడువు కొట్టుకొని పోయింది.రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.ఇది తాజా పరిస్థితి కాగా శబరి,గోదావరి ఎగువ ప్రాంతాల్లో సైతం భారీ వర్షాలు దంచికొడుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం సాయంత్రానికి 40అడుగులకు చేరవచ్చని అంచనా,శబరి నది నీటి మట్టం సైతం క్రమ క్రమంగా పెరు గుతుంది.తాజాగా వాతవరణశాఖ ఆదివారం సాయంత్రం వరకు తెలం గాణాలోని ఆసిఫాబాద్,మంచిర్యాల, జగిత్యాల,భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం,మహబూబాబాద్ ,హన్మకొండ జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారిచేసింది.ఇదే విధంగా ఒరిస్సా,ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ ,మహా రాష్ట్రలకు సైతం భారీ వర్ష సూచన ఉన్నట్టు సూచించారు.వీటి ప్రభావంతో మరింత వరద ఉధృతి పెరిగే పరిస్థితి ఉంది.అధికారులు సైతం కంట్రోల్ రూములు ఏర్పాటుచేసుకోని ఎటువంటి విపత్తు ఎదురైనా ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.ఇది తాజా పరిస్థితి.ప్రస్తుతానికి ముంపు మండలాలకు వరద ముంపు లేకున్నా ఈ వర్షాలు ఇలానే కొనసాగితె మళ్ళీ 2022 పరిస్థితి పునరావృతం అవుతుందేమో అనే భయం మాత్రం ముంపు మండలాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండాచేస్తుంది.

# రేపటి నుంచి అసెంబ్లీ

>> ఆర్థిక, శాంతి భద్రతలు,రెవెన్యూ అంశాలకకు సంబంధించిన వైట్ పేపర్స్ ఉన్నాయి.వీటిని అసెంబ్లీలో ప్రతి పక్షాల ఎదుటనే చర్చించాలనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు ఆ దిశలో మొగ్గు చూపారు.కాబట్టి మూడు శ్వేత పత్రాలు అసెంబ్లీలో ప్రవేశపెడతారు.ఆ దిశలో తీర్మానం చేస్తారు.ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెడతారు, శాంతి భద్రతలపై పరిస్థితిపై చర్చిస్తారు.శాసనసభకు 11మంది వైకాంగ్రెస్‌పార్టీ సభ్యులు హాజరయ్యే అవకాశం ఉంది.ఆ పార్టీ శాసనసభలో ప్రతిపక్ష హోదాను ఈ సభలో అడిగే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ అంశంపై ఆ పార్టీ నాయకుడు వైఎస్ జగన్ స్పీకరు అచ్చెన్ననాయుడికి లేఖ రాసారు.ఈ అంశంపై నిర్ణయం జరగలేదు.అయితే శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇప్పటికే వైకాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా రాదని స్పష్టం చేసారు.వైకాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడరు షిప్పుకే పరిమితం కావాల్సి ఉందని తెలిపారు.ఇక ఈ నెల 22వ తేది ఉదయం 10గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి.శాసనసభలో టీడీపీ,జనసేన,బిజెపి కూటమికి 164 స్థానాలు, వైకాంగ్రెస్‌పార్టీకి 11 స్థానాలు ఉన్నాయి.

# విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల ప్రభావం ఉన్న జిల్లాల్లో విద్యుత్తు శాఖాధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు.ఆయన తన కార్యాలయం నుంచి ఏపీఈపీడీసీఎల్ అధికారులతో శనివారం వరదలు,భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్తు సరఫరా పరిస్థితులపై ఏపీఈపీడీసీఎల్ అధికారులతో వర్చువల్‌గా సమీక్షను నిర్వహించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల అధికారులతో మంత్రి గొట్టిపాటి ప్రత్యేకంగా మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు.విద్యుత్తు సరఫరా, ఇతర సమస్యల పరిష్కారానికి సమాయత్తం కావాలని సూచించారు. విద్యుత్తు స్తంభాలు,వృక్షాలు నేలకొరిగిన చోట వెంటనే సహాయకచర్యలు ఉండాలన్నారు.

# కేంద్రం నుంచి పోలవరం నిధులు తెండి

>> అడుగులు ముందుకు వేస్తున్నాం,ఈ రెండు బృహత్తర పథకాలను మనం అన్ని అడ్డంకులను తొలిగించుకుని పూర్తి చేసుకోవాలన్నారు. అమరావతి, పోలవరం,జలజీవన్ మిషన్ వంటి పథకాలకు మనం కేంద్రం నుంచి నిధులు రాబట్టాలి. విభజన చట్టంలోని హామీలు అమలయ్యేవిధంగా చూడాలన్నారు.విభజన చట్టంలోని షెడ్యూల్ 9,10లో ఉన్న ఆస్తుల పంపకాన్ని పూర్తి చేయాలి, ఇప్పటికే ఈ విషయం గురించి తెలంగాణ ప్రభుత్వంతో చర్చలు చేపట్టామన్నారు. పెట్రోలియం విశ్వవిద్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో తప్పుడు ప్రచారాలకు చెక్‌పెట్టాలన్నారు. రాజధానితో పాటు వెనుక బడిన జిల్లాకు నిధులు తీసుకుని రావాలన్నారు.విశాఖ రైల్వే జోన్‌కు అవసరమైన భూకేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.నేషనల్ హైవేస్‌పైనా అమరావతి- అనంతపురం,రాజధాని ఔటర్‌రింగ్ రోడ్డు ప్రాజె క్టులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు ఎంపీలంతా తమ వంతు కృషిగా కేంద్ర సహకారం మనకు అందే విధంగా కృషి చేయాలన్నారు. కొత్తవలసలోనే గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటవుతుందన్నారు.క్రిమినల్ రాజకీయాలను సహించమని ప్రజలకు మాట ఇచ్చామన్నారు. నేరాలు చేసిన వారిని తప్పించేందుకు మనం లేం,వ్యక్తిగత అంశాలకు రాజకీయాలను ఆపాదించడం సరికాదు, జగన్‌ది నకిలీ రాజకీయం. పోలీసులు లా అండ్ ఆర్డర్ విషయంలో రాజీపడన వసరం లేదు.ఢిల్లీలో జగన్ ధర్నా చేస్తే మన కెంటీ,ఇందువలన ఎవ్వరికి ఇబ్బందిలేదు.మీరు జగన్ గురించి,అతని పార్టీ గురించి ఆలోచించాల్సిన పనేలేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.జగన్ గురించి ఒక్క క్షణం కుడా ఆలోచించకండి,ఆ సమయాన్ని రాష్ట్రాభివృద్ధి కోసం వెచ్చించాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానిం చారు. ఇందుకు ఒక మంత్రి సీఎం చంద్రబాబును సమర్థిస్తూ మాట్లాడారంటున్నారు. మళ్ళీ చెబుతున్నా, మహిళలపై అఘాయిత్యాల విష యంలో తీసుకునే చర్యలు చూసి,.నేరం చేయా లంటేనే భయపడాలన్నారు.మరో విషయం స్పష్టంగా చెబుతున్నా,



టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చంద్రబాబు, వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు

చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి కఠిన చర్యలు తప్పవు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కేంద్రానికి వివరించండి.వీలైనంత వరకు మనకు రావాల్సిన నిధులను తీసుకుని రండి.ప్రతి అంశాన్ని మన ఎంపీలే కాకుండా రాష్ట్రంలో మన కూటమి పక్ష సభ్యులతో సమన్వయ పర్చుకుంటూ ముందుకు వెళ్ళాలని సీఎం చంద్రబాబు సూచిం చారు. ఎంపీలు కేశినేని శివనాథ్,లావు కృష్ణదేవరా యలు తదితరులు వైకాంగ్రెస్ పార్టీ హయంలో టీడీపీ కార్యకర్తలపై దారుణమైన దాడులు జరిగాయని,వాటిని ఢిల్లీ తాము వివరి స్తామని ముఖ్య మంత్రికి తెలిపారు.జగన్ ఎటువంటి కుట్రపూరిత వైఖరిని ప్రదర్శించినా,అతని వాస్తవ రూపాన్ని ఢిల్లీ పెద్దలకు వివరిస్తామని తెలిపారు.పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సీఎం చంద్ర బాబుతో పాటు టీడీపీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు,ఏపీ టీడీపీ అధ్య క్షుడు పల్లా రాజేశ్వరరావు వేదికపై ఉన్నారు.మరో వైపు జనసేన అధినేత,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తమ పార్టీకి చెందిన ఎంపీలకు పార్లమెంటులో రాష్ట్రాభివృద్ధి దిశలోనే వాణి విన్పించాలని సూచించారంటున్నారు. కూటమి సభ్యులతో సమన్వయంగా ఉంటూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతర ప్రాజెక్టుల విషయంలో కేంద్రంతో సంప్రదిం పులు జరపాలని సూచించినట్లు సమాచారం,

# అట్టడుగు వ్యక్తి జీవితాన్ని మార్చేట్లుగా ప్రభుత్వ విజన్: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూలై20,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికం లేని సమాజం,జనాభా సమతుల్యతపై కసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.అన్ని రంగాల్లో కృతిమమేధ(ఎఐ)నిను అనుసంధాం చేసామన్నారు.రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు.వ్యవసాయరంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామన్నారు, అట్టడగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శినిక ఉండాలన్నారు.మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళికయుతంగా కార్యచరణ ఉండాలన్నారు.వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు గ్రోత్‌రేటు సాధిస్తే తలసరి ఆదాయం పెరుగుతుంది,పేదల జీవనం మెరుగవుతుందన్నారు.సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉండాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంటర రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.ఈ క్రమంలో సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం.సంస్థ ప్రతినిధులు కలిసారు.ఈ విషయాన్ని ఆయన ఎక్స్(పూర్వపు ట్విటరు)వేదిక వెల్లడించారు. వికసిత భారత్-2027 ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లుగానే వికసిత ఆంధ్రప్రదేశ్-2047కు విజన్ డాక్యూమెంట్ తయారు చేయడంపై నీతి ఆయోగ్ బృందంతో చంద్రబాబు చర్చించారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి చేట్టాల్సిన కార్యక్రమాలు,ప్రాజెక్టులపై సమావేశంలో ప్రస్తావించారు.రాష్ట్ర స్థాయి నుంచి మండల,కుటుంబస్థాయిల వరకు అభివృద్ది స్పష్టంగా ఉండాలన్నారు.కీలక ఆదాయ వనరులు వ్యవసాయం,ఉద్యానం, విద్యుత్తురంగాల్లో భవిష్యత్తులో అనుహ్యం మార్పులుండాలన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు తన గత అనుభవాలు, నిర్ణయాలు,వాటి ఫలితాలు, భవిష్యత్తు ఆలోచనలను నీతి ఆయోగ్‌తో పంచుకున్నారు.దేశాభివృద్దిలో తమ వంతు పాత్ర పోషించేందుకు ప్రత్యేకమైన ప్రణాళికతో ఏపీ పనిచేస్తోందని అన్నారు.

సంపద సృష్టికి దోహదపడే పాలసీలను వినియోగించుకోవాలన్నారు.మానవ వనరుల సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఐఐటి, ఐఐఎం,ఐఎస్‌బీ వంటి సంస్థలు,మేధావులు, ఇతర నిపుణులతో చర్చించి డాక్యుమెంట్ రూపొందించాలన్నారు, దేశంలో ఒక శక్తివంతమైన రాష్ట్రంగా ఏపీ ఎదగాలన్నారు.

ఈ సమా వేశంలో మంత్రులు నారా లోకేష్,పయ్యావుల కేశవ్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 21-07-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
పౌర్ణమి మ.3.47
ఉత్తరాషాఢ రా.12.13
వర్జ్యం ఉ.9.16-10.46, 2) రా.3.55-5.24
దు.సా.5.04-5.56
శుభసమయం : ఉ.6.00-7.00
సా.6.50-7.40
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కొత్త విషయాలు తెలుస్తాయి. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగులోకి వస్తాయి.

**వృషభం :** నూతన వ్యక్తుల పరిచయాలు పెరుగుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం:** పనులు నిదానంగా సాగుతాయి. గృహనిర్మాణ ఆలోచనలు కలిసిరావు.

**కర్కాటకం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**సింహం:** పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది. సంఘంలో గౌరవం పొందుతారు.

**వృశ్చికం:** రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** చేపట్టిన పనులు ముందుకు సాగవు. ఇంటి బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. విద్య, ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**కుంభం:** సన్నిహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**మీనం:** శ్రమకు తగిన ఫలితం. పనులు సాఫీగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 20/07/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 881890
2nd Prize Rs.7000/- 77859
3rd Prize Rs.3500/-
26635 37377 54393 59110 60761
67296 71605 82497 84990 99796
4th Prize Rs.200/-
1379 3001 4766 5066 5120
6043 6208 7856 7909 8803
5th Prize Rs.100/-
0311 1766 2133 2693 3240
4441 6627 7096 7523 8220
6th Prize Rs.50/-
0003 1608 2678 4492 6955 8477
0146 1686 2732 4519 6972 8508
0548 1714 2900 4765 7072 8518
0681 1724 2903 4966 7094 8539
0905 1886 3118 5138 7175 9020
0922 1912 3147 5419 7320 9183
0931 1961 3173 5685 7341 9241
0982 2030 3261 5835 7482 9262
1055 2140 3478 6074 7520 9421
1114 2166 3661 6111 7647 9457
1218 2343 3836 6127 7793 9495
1298 2346 3962 6203 7819 9573
1471 2424 4144 6278 7967 9625
1477 2432 4251 6543 8016 9815
1498 2440 4420 6742 8166 9937
1528 2578 4426 6793 8176
1551 2610 4480 6884 8203

KUIL SERIES Dr No:3
1st Prize Rs.100000/- 540551
2nd Prize Rs.7000/- 37735
3rd Prize Rs.3500/-
16064 17830 23312 40930 45582
51834 52861 62687 90538 93443
4th Prize Rs.200/-
2699 3253 3410 4259 5500
5803 6614 8199 9380 9833
5th Prize Rs.100/-
0523 0955 1906 2891 3621
5010 7109 7317 7995 9624
6th Prize Rs.50/-
0026 1762 3399 5204 7341 8790
0058 1806 3552 5410 7362 8849
0078 1822 3659 5432 7605 8910
0336 1872 4037 5489 7805 8915
0448 1882 4049 5532 7814 9032
0456 1923 4150 5537 7958 9124
0503 2081 4330 5709 7977 9158
0509 2370 4421 5713 7985 9201
0694 2710 4735 5868 8003 9363
0744 2785 4765 5875 8028 9426
1008 2881 4839 6121 8198 9461
1296 2917 4888 6182 8214 9597
1436 3023 4940 6224 8312 9621
1466 3074 5003 6643 8366 9749
1520 3127 5124 6661 8416 9848
1558 3272 5159 6726 8548
1660 3382 5198 6992 8660

## THE GOVERNMENT OF BODOLAND

Results of 20/07/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:3
1st Prize Rs.100000/- 423543
2nd Prize Rs.7000/- 52672
3rd Prize Rs.3500/-
01205 13923 35832 38218 54987
64305 67128 71031 89699 92562
4th Prize Rs.200/-
3510 4389 5062 5482 6023
6328 7353 8427 8437 8751
5th Prize Rs.100/-
0105 0626 0856 1867 1978
2256 2683 4063 4507 7431
6th Prize Rs.50/-
0049 1712 4098 5795 7280 8670
0219 1850 4169 5835 7515 8787
0291 2537 4197 5884 7643 8880
0491 2582 4334 6037 7667 9027
0702 2698 4372 6044 7696 9137
0749 2967 4404 6179 7697 9186
1101 3122 4553 6278 7891 9190
1197 3170 4598 6286 7895 9222
1254 3382 4628 6407 8047 9268
1301 3397 4886 6444 8053 9384
1419 3403 5017 6642 8076 9430
1437 3505 5020 6648 8112 9514
1475 3700 5021 6669 8287 9676
1508 3739 5344 6780 8318 9723
1588 3869 5521 6834 8445 9749
1615 4045 5525 7075 8446
1702 4082 5567 7190 8546

VISHNU SERIES Dr No:3
1st Prize Rs.100000/- 147541
2nd Prize Rs.7000/- 72276
3rd Prize Rs.3500/-
17707 21535 31518 31715 37038
37653 42377 80293 86286 98554
4th Prize Rs.200/-
0177 0220 1269 1532 3544
4021 4539 6148 6442 8624
5th Prize Rs.100/-
0464 1688 2374 3262 4371
5582 7252 8443 8563 9671
6th Prize Rs.50/-
0068 1869 3321 4720 6925 8170
0310 1980 3325 4832 7163 8264
0532 1992 3330 4922 7259 8275
0795 2030 3352 4966 7269 8936
0819 2033 3600 5256 7385 9014
0902 2081 3620 5289 7471 9102
1119 2256 3711 5592 7489 9105
1172 2290 3883 5656 7495 9107
1199 2376 3994 5705 7584 9289
1237 2538 4110 5755 7765 9472
1501 2563 4156 6018 7768 9521
1539 2757 4190 6049 7962 9689
1604 2853 4199 6076 8023 9787
1617 2882 4239 6170 8044 9825
1728 3080 4254 6365 8048 9899
1852 3083 4515 6398 8135
1855 3227 4667 6426 8159

ROSA SERIES Dr No:3
1st Prize Rs.100000/- 527333
2nd Prize Rs.7000/- 80419
3rd Prize Rs.3500/-
08366 15246 15693 17078 32427
40593 48419 48533 51742 60885
4th Prize Rs.200/-
0305 1120 1294 1326 2672
3926 4374 6744 8628 9899
5th Prize Rs.100/-
0220 0800 1880 2648 2986
4136 4232 6870 7635 8323
6th Prize Rs.50/-
0008 1914 3348 4898 6595 7891
0062 2072 3409 5098 6600 7977
0120 2123 3468 5125 6768 8202
0227 2279 3725 5153 6783 8263
0550 2347 3776 5291 6852 8356
0559 2458 3843 5397 6866 8364
0784 2520 3895 5515 7066 8546
0883 2601 3960 5811 7134 8698
1034 2775 4075 5953 7229 8841
1171 2867 4169 6109 7348 9303
1246 2891 4210 6123 7377 9413
1263 2914 4213 6221 7451 9581
1497 2927 4294 6326 7553 9661
1553 3070 4398 6346 7566 9766
1843 3107 4496 6391 7571 9780
1863 3203 4544 6421 7655
1887 3344 4778 6555 7773

DEAR SERIES Dr No:3
1st Prize Rs.100000/- 442125
2nd Prize Rs.7000/- 31443
3rd Prize Rs.3500/-
07933 14573 16323 39744 48095
53457 55065 60997 98020 98428
4th Prize Rs.200/-
1132 1724 2795 2941 3425
4021 5017 5136 5362 9814
5th Prize Rs.100/-
1344 3080 6092 6727 7060
7864 7951 8167 9083 9502
6th Prize Rs.50/-
0231 2233 3838 5413 6838 8199
0243 2334 3869 5549 6869 8394
0333 2735 4007 5735 6938 8463
0470 2763 4216 5786 7005 8560
0541 2875 4217 5848 7079 8604
0973 2897 4350 5861 7240 8683
1265 2988 4426 5909 7247 8808
1434 2992 4478 6113 7268 8850
1679 3153 4528 6145 7364 8912
1704 3168 4537 6173 7474 8961
1708 3175 4538 6260 7678 8966
1919 3213 4649 6261 7813 9226
1939 3249 4672 6297 7935 9521
1977 3354 4948 6506 7937 9951
2081 3524 5188 6595 7946 9961
2089 3616 5195 6775 8034
2187 3703 5200 6785 8197

SWARNALAXMI SERIES Dr No:3
1st Prize Rs.100000/- 546447
2nd Prize Rs.7000/- 68766
3rd Prize Rs.3500/-
13897 24808 35494 46819 57322
68100 79152 79477 81494 92231
4th Prize Rs.200/-
1079 1479 1956 3409 4727
5225 7146 7159 9664 9876
5th Prize Rs.100/-
0202 1041 1534 2216 2342
3556 3570 3690 5376 7308
6th Prize Rs.50/-
0094 1610 3567 5698 6746 8710
0132 1615 3850 5829 7000 8767
0150 1672 4045 5830 7119 8844
0211 1761 4312 5847 7160 8853
0224 1826 4313 5862 7217 8911
0306 2170 4320 5878 7384 8925
0432 2603 4348 5912 7492 9046
0531 2969 4413 5946 7551 9208
0562 3121 4508 6100 7647 9279
0719 3151 4796 6105 8218 9281
0777 3206 5061 6134 8284 9558
1241 3209 5103 6268 8304 9785
1324 3224 5348 6456 8369 9961
1375 3277 5387 6506 8411 9964
1419 3280 5498 6536 8415 9967
1514 3511 5596 6595 8469
1531 3534 5610 6731 8580

LION SERIES Dr No:3
1st Prize Rs.100000/- 745411
2nd Prize Rs.7000/- 23991
3rd Prize Rs.3500/-
12571 23429 34351 34921 45922
56420 67736 78336 89224 91914
4th Prize Rs.200/-
0053 1600 1641 2254 2363
2374 3828 7449 8248 9012
5th Prize Rs.100/-
0976 2356 3985 4277 4282
4677 5776 6988 7485 7834
6th Prize Rs.50/-
0148 2834 4476 5744 7229 8830
0275 2900 4620 5798 7261 8837
0698 3036 4670 6009 7269 8849
0774 3142 4682 6176 7314 8928
0988 3201 4796 6263 7594 8949
1061 3474 4818 6337 7662 9000
1548 3620 4893 6400 7778 9020
1559 3674 5099 6528 7824 9152
1621 3740 5130 6752 7826 9258
1670 3947 5250 6823 7963 9365
1687 4013 5262 6843 8077 9509
1714 4062 5318 7009 8623 9605
1724 4080 5390 7074 8668 9664
2049 4156 5420 7098 8697 9748
2563 4171 5504 7171 8710 9950
2629 4267 5530 7190 8788
2734 4398 5666 7208 8819

THANGAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 397841
2nd Prize Rs.7000/- 56221
3rd Prize Rs.3500/-
06346 10231 12752 21485 64187
69866 76341 77314 84592 86754
4th Prize Rs.200/-
0839 1522 1926 2191 2905
5235 7740 8163 8846 8936
5th Prize Rs.100/-
1574 2321 5817 6411 7129
7209 7376 8026 9602 9679
6th Prize Rs.50/-
0056 1865 3030 4607 6824 8837
0185 1882 3107 4759 7056 8882
0276 1905 3161 4805 7188 8895
0299 1919 3182 4831 7189 9039
0378 1947 3254 5132 7225 9041
0382 2040 3296 5310 7367 9103
0437 2049 3316 5343 7408 9206
0565 2207 3369 5385 7433 9243
0641 2391 3395 5476 7772 9416
0701 2460 3454 5515 7794 9531
0780 2520 3643 5593 7891 9610
0820 2565 3657 5698 8063 9667
1506 2599 3668 5907 8080 9678
1583 2613 3709 6160 8172 9752
1710 2625 3752 6181 8470 9897
1748 2760 3925 6594 8475
1840 2784 3946 6653 8701

NALLANERAM SERIES Dr No:3
1st Prize Rs.100000/- 144494
2nd Prize Rs.7000/- 64559
3rd Prize Rs.3500/-
09708 13522 16626 52983 57403
73683 88751 89255 93293 96089
4th Prize Rs.200/-
0857 2194 2302 2460 4248
4770 4867 6172 7781 8618
5th Prize Rs.100/-
0214 1495 1757 2103 2330
5530 8573 8814 9729 9939
6th Prize Rs.50/-
0096 1909 3351 4834 6203 8137
0422 1957 3401 4880 6285 8188
0460 2012 3414 5016 6598 8322
0575 2242 3501 5137 6641 8698
0581 2348 3558 5209 6732 8725
0607 2514 3684 5264 6757 8763
0652 2636 3695 5266 7106 8846
0705 2662 3765 5373 7108 8908
0906 2798 3857 5563 7152 9319
1049 2913 4256 5565 7329 9444
1051 2925 4348 5693 7340 9446
1077 2987 4452 5723 7364 9674
1140 2999 4628 5782 7446 9721
1409 3028 4680 5833 7657 9754
1541 3162 4691 6030 7878 9901
1651 3211 4737 6033 7904
1906 3320 4759 6192 7960

## THE GOVERNMENT OF BODOLAND

Results of 20/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:20/07/24

NAGARAJA SERIES Dr No:3
1st Prize Rs.5000/- N 917153
2nd Prize Rs.1000000/- 465725
3rd Prize Rs.7000/- 15126
4th Prize Rs.3500/-
13499 15254 22443 27717 44701
51408 66601 72999 80420 86649
5th Prize Rs.200/-
0140 0628 0983 1420 5287
6695 6891 7538 7984 9299
6th Prize Rs.100/-
0589 1398 2692 3075 3115
4809 4860 5394 9203 9953
7th Prize Rs.50/-
043 162 294 350 465
539 618 750 803 904
8st Prize Rs.100000/- 917153
9st Prize Rs. 50000/- 17153
10st Prize Rs. 30000/- 7153
11st Prize Rs. 1000/- 153
12st Prize Rs. 100/- 53
13st Prize Rs. 10/- 3

FUTURE SERIES Dr No:3
1st Prize Rs.5000/- F 741234
2nd Prize Rs.1000000/- 176520
3rd Prize Rs.7000/- 26317
4th Prize Rs.3500/-
06815 21529 42325 47577 53483
62996 71157 75784 76276 98412
5th Prize Rs.200/-
1170 1564 1782 2876 5587
5748 6715 8080 9183 9360
6th Prize Rs.100/-
0560 3788 3799 4696 5201
5205 5921 7763 9392 9449
7th Prize Rs.50/-
011 103 251 312 425
555 621 711 820 914
8st Prize Rs.100000/- 741234
9st Prize Rs. 50000/- 41234
10st Prize Rs. 30000/- 1234
11st Prize Rs. 1000/- 234
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

21-7Pg3exHMNWJQE.qxd:21-7Pg3exHMNWJQE.qxd 01/01/01 6:57 AM Page 1





# క్షేత్రస్థాయిలో లోపాలను గుర్తించా

**- భక్తుల సమస్యల మానిటరింగ్‌కు వ్యవస్థ అవసరం**
**- మెరుగైన సౌకర్యాల కల్పనలో రాజీపడను**
**- ఆన్‌లైన్ టిక్కెట్ల జారీలో లోపాలు సరిదిద్దుతా**
**- నెలరోజుల పాలనపై టిటిడి ఇఒ శ్యామలరావు**

**తిరుమల, జులై 20 ప్రభాత వార్త ప్రతి నిధి:** ఐఏఎస్ అధికారిగా ప్రభుత్వశాఖల్లో పనిచేయడం ఒక ఎత్తయితే....ప్రసిద్ధ హిందూ ధార్మికసంస్థ....నిత్యం లక్షలాదిమంది భక్తుల భక్తివిశ్వాసాలు....మనోభిప్రాయాలతో కూడుకున్న తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో భక్తుల్లో భగవంతుడిని చూసేలా పనిచేయడం మరో ఎత్తని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అభిప్రాయం వ్యక్తం చేశారు. నెలరోజుల పాలనలో తిరుమలలో సామాన్యభక్తులకు అందుతున్న సౌకర్యాలు, సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించానని, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ,నాణ్యతా ప్రమాణాలతో అన్నప్రసాదాలు, స్వామివారికి నైవేద్యప్రసాదాలు తయారీలో రాజీలేని ధోరణితో పనిచేస్తున్నానని వెల్లడించారు. సామాన్యభక్తులు వెలుపల క్యూలైన్లలో నిరీక్షించే సమయంలో కనీసం తాగునీరు, పాలు, అన్నప్రసాదాలు కూడా అందని పరిస్థితి నుండి నిరంతరాయంగా భక్తులకు అందించేలా చూడటం తనకు ఆత్మతృప్తికలిగించిందన్నారు. పారిశుధ్యంపై ప్రధానంగా దృష్టి సారించానని, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లు, వెలుపల క్యూలైన్లలో పారిశుధ్యం మెరుగుపడేలా పర్యవేక్షణ జరిగిందన్నారు. ప్రభుత్వ ఉన్నతవిద్య ప్రిన్సిపల్ కార్యదర్శి నుండి జూన్ 16వతేదీ టిటిడి ఇఒగా బాధ్యతలు చేపట్టిన జె.శ్యామలరావు తననెలరోజుల పాలనపై, భక్తులకు సౌకర్యాల మెరుగుపరచడంపై శనివారం గోకులం విశ్రాంతి భవనంలోని కార్యాలయంలో మీడియాప్రతినిధులతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. ఆయన పనితీరుపై అభిప్రాయాలతో బాటు మీడియానుండి సూచనలు తీసుకున్నారు.ఇఒగా బాధ్యతలు చేపట్టిన తొలిరోజే ఆలయం వెలుపల క్యూలైన్లు తనిఖీచేసి, సామాన్యభక్తులకు అందుతున్న సౌకర్యాలు, సేవలపై ఆరా తీయడంతో లోపాలు గుర్తించానన్నారు. అంతేగాక అన్నప్రసాద భవనంలో అన్నప్రసాదాల నాణ్యత, దేవునికి సమర్పించే నైవేద్య ప్రసాదాల తయారీలో మరింత నాణ్యత తీసుకు రావడం జరిగిందన్నారు. భక్తులు ఎంతో ఇష్టంతో తీసుకెళ్ళే లడ్డూప్రసాదాల తయారీలో నెయ్యి నాణ్యత, ముడిసరుకులు నాణ్యతగా ఉండటం వాడుతున్నామన్నారు. తిరుమల పవిత్ర తను కాపాడటంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రక్షాళన చేపట్టానన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో రాజీలేని పనితీరు సాగిస్తున్నానని, దళారులను గుర్తించి సాగనంపడంలో పోలీసులు, విజిలెన్స్ పనితీరు మెరుగుపరిచానని ఆత్మతృప్తి వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో టిక్కెట్ల జారీ వ్యవస్థలో కూడా లోపాలను గుర్తించానని, త్వరలోనే ఈ వ్యవస్థలో కూడా పారదర్శకత ఉండేలా మార్పులుచేస్తానని ఉద్ఘాటించారు. తిరుమలలో భక్తుల సమస్యలు మానిటరింగ్ చేసేందుకు ఇప్పటివరకు ఓ వ్యవస్థ లేదని, దాన్ని నూతనంగా ఏర్పాటుకు కసరత్తుచేస్తున్నానన్నారు. నిపుణుల సూచనలతో అన్నప్రసాదాల తయారీ నాణ్యతను పెంపొందించామన్నారు. ప్రతి ఏటా దాదాపు 500కోట్ల రూపాయలు విలువైన ముడిసరుకులు లడ్డూతయారీకోసం కొనుగోలుచేస్తున్నట్లు ఇఒ తెలిపారు. ఈ నాణ్యతను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఆహారపర్యవేక్షణ నిపుణులతో ల్యాబ్‌ను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. తిరుమలలో భక్తుల సౌలభ్యంకోసం నడుస్తున్న హోటళ్ళు, జనతాక్యాంటీన్లు లీజుకు ఇచ్చే విధానంలో మార్పులు తీసుకువస్తామని, జనతా,పెద్ద క్యాంటీన్లు టెండర్‌విధానంలో నూతన విధానం అమలుచేస్తామన్నారు. టిటిడి ఐటి వ్యవస్థలో లోపాలు ఉన్నాయని, అర్హత లేని వ్యక్తిని ఐటి జిఎంగా నియమించారని అసహనం వ్యక్తం చేశారు. లక్కీడిప్‌ద్వారా పదేపదే టిక్కెట్లు పొందే భక్తులను గుర్తించామని, అలాంటి వారిపై ఇక చర్యలు తీసుకుంటామన్నారు. ఐటి వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తానని అన్నారు. సామాన్యభక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శనం, వసతి, అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు చేపట్టానని ఇఒ శ్యామలరావు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం నారాయణగిరి ఉద్యానవనం క్యూలైన్లలో ఆరువేలమంది భక్తులు వేచివుండేలా నూతన షెడ్లు ఏర్పాటుచేసినట్లు ఇఒ చెప్పారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం నెయ్యి, ముడిసరుకులు కొనుగోలుచేయాలని మార్కెటింగ్ విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చానన్నారు. రానున్న రోజుల్లో తిరుమలలో మరిన్ని మార్పులు దిశగా అడుగులేస్తానని, సామాన్యభక్తులకు సంతోషకర దర్శనమ్ కల్పించేందుకు అందరి సహకారం అవసరమని ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## భగవన్నామస్మరణతోనే ముక్తి

**- అడ్మార్‌మఠం పీఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి**

**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు భగవంతుని నామస్మరణతోనే మోక్షం లభిస్తుందని ఉడిపి అడ్మార్‌మఠం పీఠాధిపతి విశ్వప్రియతీర్థస్వామి తెలిపారు. చాతుర్మాసదీక్షలో భాగంగా శనివారం ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న విశ్వప్రియతీర్థస్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వాగతం పలికారు. విఐపి బ్రేక్ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు



వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిటిడిలో పనితీరు మెరుగుతో ప్రతి భక్తునిలో సంతోషం చూస్తున్నా

**-ప్రజలకు మరింత సేవచేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నా:హోంమంత్రి అనిత**



**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న ప్రతి భక్తుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇప్పటికే తనకు పలువురు భక్తులు సౌకర్యాల మెరుగుపై ఆనందం చెందారని రాష్ట్రహోమ్‌శాఖామంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. భక్తులకు అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదం నాణ్యత ఎంతో పెంపొందిందని, దర్శనమ్ కూడా సంతోషంగా చేసుకునేలా చూస్తున్నారని భక్తులు తనతో అనుభూతి పంచుకున్నారన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమిప్రభుత్వం నెలరోజుల పాలనలో తిరుమలలో పూర్తిప్రక్షాళన చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఈ ప్రభుత్వం ప్రజలకు మరిన్ని మంచి పనులు చేసే శక్తిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రసాదించాలని వేడుకున్నానన్నారు. శనివారం ఉదయం ఆమె హోమ్ మంత్రి హోదాలో రెండవసారి కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకుని వేంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల పలువురు భక్తులు ఆమెతో సౌకర్యాలపై సంతోషం వ్యక్తం చేశారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి :ప్రముఖులు





**తిరుమల,జులై 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు.

శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుధ, ఎంఎల్‌సి కల్యాణి, తెలంగాణా ఎమ్మెల్సీ రగోతం రెడ్డి, సినీనటుడు శ్రీకాంత్ కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# సిఎం కార్యాలయంలో నలుగురు అధికారులకు శాఖల కేటాయింపు

**విజయవాడ.జులై20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యాలయంలోని నలుగురు అధికారులకు శాఖలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య కార్యదర్శి రవిచంద్ర ముద్దాడకు కార్యాలయం సాధారణ పరిపాలన శాఖ, హోం, ఆర్థిక, ఎక్సైజ్, రెవెన్యూ, దేవాదాయ శాఖలు కేటాయించారు, కార్యదర్శి ఏవీ రాజమౌళికి జలవనరులు, విద్యుత్తు, గనులు, వ్యవసాయం, సీఎంఆర్ఎఫ్, ఫిర్యాదులు తదితర శాఖలు కేటాయించారు. వీరి ఆయా శాఖలను పర్యవేక్షిస్తారు, ప్రద్యుమ్నకు రవాణా, పురపాలక, పంచాయతీరాజ్, ఆర్టీజీఎస్, అటవీ, పౌరసరఫరా శాఖలు కేటాయించారు. కార్తికేయ మిశ్రాకు ఆర్థిక, ఐటీ, ఎన్ఆర్ఐ వ్యవహారాలు, సమాచార పౌరసంబంధాలు, పరిశ్రమలు, సీఎం ఢిల్లీ, విదేశీ పర్యటలన సమన్వయం విభాగాలు చూడనున్నారు. ఈ నలుగురు అధికారులు కేటాయించిన శాఖలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

# పేదలకు మేలు చేయడమే లక్ష్యం



శనివారం గుంటూరులో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

**-కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్**

**అమరావతి, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిర్యాదుల బాక్సులు ఉండాలని, బాక్సులు ఓపెన్ కంట్రోల్ యాక్సెస్ కలెక్టర్ చేతిలో ఉండాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ఆర్అండ్‌బి, రైల్వే, జిజిహెచ్ అధికారులతో శనివారం కేంద్ర మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గుంటూరు కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో డాక్టర్ పెమ్మసాని మాట్లాడారు. చాలా ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆర్ఓబి, ఆర్‌యుబి ప్రతిపాదనలతో పాటు, పలు రైల్వేగేట్ల సమస్యలపై పెమ్మసాని సమీక్షించారు. కార్యక్రమంలో భాగంగా ఇతర విభాగాల అంశాలపై చర్చిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సగంలో ఆగిన భవన నిర్మాణం ఖర్చుల లెక్కలపైన అసహనం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి ఎపి నిధులతోపాటు సేవా ట్రస్టు అందించిన యావత్ నిధులోన్ల ఖర్చుల లెక్కలు చూపాల్సిందేనని మంత్రి పెమ్మసాని స్పష్టం చేశారు. అలాగే ఆసుపత్రిలో వైద్యులు ఏఏ సమయాల్లో విధులకు హాజరవుతున్నారని అంశంపై పారదర్శకతతో వ్యవహరించాలని వివరించారు. అలాగే ప్రభుత్వాసుపత్రుల్లో వలంటీర్‌గా పనిచేస్తామని ముందుకొచ్చే వైద్యుల సేవలను కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. అలాగే ఆర్‌యుబి, ఆర్వోబి ప్రతిపాదనల్లో భాగంగా ఇంకా ముందుకు సాగని మూడు అంశాలపై త్వరితగతిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు వివరించారు. నగరంలో ఇబ్బందికరంగా ఉన్న పలు ప్రధాన రహదారుల పునర్నిర్మాణాలకు, ప్యాచ్ వర్క్‌లకు సంబంధించిన అంశాలపై ఆర్అండ్‌బి అధికారులతోనూ పెమ్మసాని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నశీర్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్‌కుమార్ కలెక్టర్ నాగలక్ష్మితోపాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండుగలా మారుస్తాం

**- గతపాలకుల నిర్లక్ష్యంతోనే జిల్లాలో మురుగు సమస్య**
**- సాగునీటి రంగ సమస్యలపై కలెక్టర్‌తో మాట్లాడిన మంత్రి కొల్లు రవీంద్ర**



**అమరావతి, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎడతెరపి లేని వర్షాల కారణంగా తలెత్తిన వరదలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర గనులు, భూగర్భ, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అధికారులను ఆదేశించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్, వైద్యాధికారులు, మునిసిపల్ సిబ్బందితో శనివారం ఫోన్‌లో మాట్లాడారు. గత పాలకుల నిర్లక్ష్యం, చేతకానితనం కారణంగానే ప్రస్తుతం జిల్లాలో వర్షాల కారణంగా ముంపు తలెత్తిందని అన్నారు. వర్షాలకు నీరు పారే అవకాశాలు లేకుండా పోయాయని తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో ఏ రోజు కూడా ప్రజల సమస్యలపై దృష్టి సారించకుండా దోచుకున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజు నుంచి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని అన్నారు. గట్టు బలోపేతం చేయాలని, కాలువల్లో తూడు తొలగించాలని అన్నారు. ఎంత వర్షం వచ్చినా ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. గత రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 21.4 మి.మీ వర్షపాతం నమోదైందని తెలిపారు. మరో రెండు రోజులపాటు వర్షాలుకురిసే అవకాశం ఉందని అన్నారు. ఇదే సమయంలో సాగుకు రైతులు సిద్ధమయ్యారని తెలిపారు. వారికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రకాశం బ్యారేజ్‌కి ఇన్‌ఫ్లో పెరిగిందని, గేట్లు తెరిచిన తర్వాత దిగువ ప్రాంతాల్లో ఇబ్బందులు రాకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. అదే సమయంలో వర్షాల కారణంగా వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అధికారులు తగు ఏర్పాటు చేయాలని మంత్రి కొల్లు రవీంద్రసూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మురుగు కాల్వలను తక్షణమే శుభ్రం చేయాలని ఆదేశించారు. బ్లీచింగ్ చల్లి వ్యాధుల వ్యాప్తి జరగకుండా చూడాలని అన్నారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్, మునిసిపల్ అధికారులను మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశించారు.

# విద్యార్థులకు ఇబ్బంది కలిగితే క్షమించేది లేదు

**వ్యాధులు వ్యాపించకుండా మెరుగైన చర్యలు తీసుకోవాలి**

**బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**సచివాలయం. జులై 20. ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత హెచ్చరించారు. వర్షాలు పడుతుండటం, వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండటంతో తక్షణమే హాస్టళ్లల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. విద్యార్థులకు అందించే తాగునీరు, భోజనం, వసతుల విషయంలో రాజీ పడకుండా చూసుకోవాలన్నారు. మన ఇంట్లో పిల్లల్ని ఏ విధంగా చూసుకుంటామో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో హాస్టళ్లలోని పిల్లల విషయంలోనూ అదే విధమైన శ్రద్ధ చూపాలన్నారు. ఇప్పటికే హాస్టళ్లలో పరిశీలన చేయగా చాలా చోట్ల వసతులు సరిగా లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ప్రధానంగా డయేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణపై చాలా చోట్ల ఫిర్యాదులు అందాయన్నారు. వసతుల విషయంలో రాజీపడే అధికారులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయాన్నరు. అన్ని హాస్టళ్లలో కూడా విధగా నిర్వహణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం కల్పించినప్పుడే విద్యార్థులు మరింత మెరుగ్గా చదువుకునే అవకాశం ఉంటుందని మంత్రి అన్నారు.

# మా కుమారుడిని మా వద్దకు చేర్చండి!

**- గల్ఫ్ దేశంలో చిక్కుకున్న కుమారుడి ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రుల ఆందోళన**
**- ఎంపి, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లిన స్థానిక ప్రజాప్రతినిధులు**



సౌదీ వెళ్లిన వీరేంద్రకుమార్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , జులై 20, (ప్రభాతవార్త) :** పది రోజుల క్రితం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశం వెళ్లి ఎడారిలో చిక్కు కున్న తమ కుమారుడిని మా వద్దకు చేర్చాలని ఆ యువకుడి తల్లిదండ్రులు ప్రజా ప్రతినిధులు, అధికారులను వేడుకుంటున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం ఇసుకపూడి మెరకపేటకు చెందిన సరెళ్ళ వీరేంద్రకుమార్ ఈనెల 9న మధ్యవర్తులు, ఏజెంటు సహాయంతో ఖత్తార్ దేశం వెళ్లాడు. 10న ఖత్తార్‌లో దిగిన వీరేంద్రకుమార్‌ను అక్కడ నుండి సౌదీ అరేబియా పంపించారు. ఇంటిలో వంట మనిషి (కుక్)గా పనిచేసేందుకు వెళ్లిన వీరేంద్ర కుమార్‌ను సౌదీ అరేబియా ఎడారిలో ఒంటెలు కాపరి నియమించారని అతని తల్లిదండ్రులు చెప్పారు. భగభగ మండే ఎడారి ఎండలో ఒంటెల కాపరిగా ఉండలేకపోతున్నానని, అధిక ఉష్ణోగ్రతల కారణంగా రక్తపు వాంతులు అవుతున్నాయని, తాగేందుకు నీరు, తినేందుకు ఆహారం దొరకక ఆరోగ్యం క్షీణిస్తుందని తనను స్వగ్రామం తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కన్నీళ్ళ పర్యంతం అవుతూ ఆవేదనతో వాట్సాఫ్ మేసేజ్ ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం పంపించాడు. దీంతో ఆ తల్లిదండ్రులు సరెళ్ళ సత్తిరాజు, మరియమ్మ అతని సోదరుడు రవికుమార్‌లు ఆందోళనలకు గురయ్యారు. దీంతో గ్రామ సర్పంచి తరపట్ల మోహన్ సింగ్ బాబురావు, ఎంపిటిసి సభ్యుడు ముత్తాబత్తుల ప్రశాంత్‌లు ఈనెల 19న అమరావతిలోని ఏపి ఎన్ఆర్‌టీఎస్ విభాగం (తెలుగు సొసైటీ ) అధికారులకు వీరేంద్ర కుమార్ గల్ఫ్ దేశంలో పడుతున్న ఇబ్బందులను తెలియజేశారని తెలిపారు. అలాగే అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లి వీరేంద్రకుమార్‌ను స్వదేశం రప్పించేందుకు సహకరించాలని కోరామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు నుండి బయట పడేందుకు పరాయి దేశం వెళ్లిన తమ కుమారుడికి ఇన్ని కష్టాలు రావడంతో ఆ తల్లిదండ్రులు తట్టుకోలేకపోతున్నారు. తమ కుమారుడిని గల్ఫ్ దేశం పంపించేందుకు సుమారు రూ.1.70 లక్షలు ఖర్చు అయ్యిందన్నారు. బంధువులు, స్థానికుల నుండి అప్పులు చేసి పంపించామని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులను ఎలాగైనా తీర్చుకుంటామని, తమ కుమారుడు తమ వద్దకు వస్తే చాలని ఆ తల్లిదండ్రుల రోదన కంటతడి పెట్టిస్తుంది. వీరేంద్రకుమార్ స్నేహితులతో పాటు గ్రామస్థులు ఆ తల్లిదండ్రులకు, సోదరుడికి ధైర్యంగా ఉండాలని చెబుతున్నారు.

సౌదీ అరేబియా ఎడారిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరెళ్ళ వీరేంద్రకుమార్‌ను సురక్షితంగా స్వదేశానికి తీసుకొస్తామని ఏపీ మంత్రి లోకేష్ చెప్పి నట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం జరుగుతోంది.

# హత్యలు చేసే సంస్కృతి జగన్‌రెడ్డిదే

**- ఏ ముఖం పెట్టుకుని ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తారు?: మంత్రి 'అనగాని' ఎద్దేవా**

**అమరావతి, జులై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** హత్యలు చేసే సంస్కృతి జగన్‌రెడ్డి, ఆయన పార్టీ వైఎస్సార్సీదేనని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సిఎం నివాసం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యలన్నింటినీ 'కూటమి' ప్రభుత్వానికి జగన్‌రెడ్డి అంటగడుతున్నారని మండిపడ్డారు. పార్టీ మారనందుకు తమ నేత తోట చంద్రయ్యను హత్యచేసిన సంస్కృతి వైఎస్సార్సీదే అని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం హత్య రాజకీయాలను అసలు ప్రోత్సహించదని అన్నారు. తోట చంద్రయ్య లాగా ఎంతో మంది టిడిపి నేతలను జగన్‌రెడ్డి హత్యలు చేయించారని, ఏ ముఖం పెట్టుకుని జగన్‌రెడ్డి ఢిల్లీ వెళ్లి ధర్నాచేస్తారని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో టిడిపి అనేక ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తే, జగన్‌రెడినడ హేళన చేశారని, నిండు సభలో మాజీ సిఎం అని కూడా చూడకుండా తమ పార్టీ అధినేతను అవమానించారని అన్నారు. తమ దళిత ఎమ్మెల్యేపై దాడిచేశారని పేర్కొన్నారు. దీన్ని గమనించే ప్రజలు 11 సీట్లే గెలిపించారని అన్నారు. అయినా జగన్‌రరెడ్డికి బుద్ధిరాలేదని అన్నారు. జగన్‌రెడ్డి బెదిరింపులకు బెదిరేవారు



ఎవరూ లేరన్నారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి శవరాజకీయాలను మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజలకు ఉపయోగపడే చర్చల్లో పాల్గొంటే మంచిదని మంత్రి అనగాని హితవు పలికారు.

# ఉత్తర గోగ్రహణం: కన్నుల పండువగా ఉత్సవం

**శ్రీకాళహస్తి,జులై 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉత్తర గోగ్రహణం కార్యక్రమాలు జరిగాయి. ఆలయంలో అర్జున తపస్సు తరువాత అలుగు కుంభాగ్రాన నిలుపు పవిత్ర కార్యక్రమాల్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కుండపై కత్తిని నిలబెట్టడం అనేది అరుదైన కార్యక్రమాలు. రాత్రి పట్టణంలో ఊరేగింపు జరిపిన తరువాత స్థానిక పూజారులు మహిమాన్వితమైన ఈ కార్యక్రమాల్ని చేపట్టారు. రఘు, పురుషోత్తం పూజారుల సారథ్యంలో అలుగు కుంభాగ్రాన నిలబెట్టు ఉత్సవాన్ని జరిపారు. శనివారం ఉదయం ఉత్తర గోగ్రహణం సందర్భంగా అర్జునుడు బృహన్నల వేషంలో పట్టణంలో ఊరేగించారు. ఉత్సవంతో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ ఉత్సవాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దఫేదార్ వెంటరాగా ఉత్సవం జయరామారావు వీధి, బజారు వీధి, తేరువీధి, నెహ్రూవీధి, నగరి వీధుల మీదుగా సాగింది. పురాతన కాలం నుంచి ఇక్కడి ద్రౌపదీసమేత ధర్మరాజుల ఉత్సవాల సందర్భంగా భారత పఠనంలో ఉత్తర గోగ్రహణం రోజు వైష్ణవ కోనేరు నుంచి నీటిని కలశాల్లో తీసుకొని ఆలయం వద్దకు చేరి అక్కడి మూల విరాట్టులకు అభిషేకం చేయటం ఆనవాయితిగా వస్తుందని పెద్దలు చెబుతారు.

# రాష్ట్రంలో 650 మంది తహసీల్దార్లు పునఃబదలీ

**విజయవాడ.జులై20,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫరైన 650మంది తహసీల్దార్లను తిరిగి వారి పూర్వస్థానాలకు బదిలీ చేస్తూ రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. రాష్ట్రవ్యాప్తంగా మేలో జరిగిన సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 650 మంది మండల తహసీల్దార్లను నిబంధనలు అనుసరించి ఇతర జిల్లాలకు బదిలీ చేసారు. ఎన్నికల నియమావళి జూన్ 6వ తేదితో ముగిసింది. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 45రోజులు దాటింది. అయినప్పటికి వీరి పున:బదిలీలు ఒక కొలిక్కిరాలేదు. ఈ క్రమంలో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోషియేషన్ అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి రమేష్‌లు ఇటీవల రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి తహసీల్దార్లను గతంలో పనిచేసిన స్థానాలకు తిరిగి పంపాలని విజ్ఞప్తి చేసారు. ఇందుకు మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. ఆ దిశలో తక్షణ చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేసారు. ఈ నేపథ్యంలో బదిలీలైన తహసీల్దార్లను తిరిగి వారి పూర్వస్థానాలకు బదిలీ చేస్తూ రెవెన్యూశాఖ ప్రధాన కార్యదర్శి సిసోడియా ఉత్తర్వులు జారీ చేసారు. వారందరిని తక్షణం రిలీవ్ చేయాలని ఆదేశించారు. పునఃబదిలీ అయిన తహసీల్దార్లు వెంటనే విధుల్లో రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

నైరుతి రుతుపవనాలు పూర్తిస్థాయిలో విస్తరించడంతో దేశ వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు పడుతున్నాయి. దీంతో దేశంలో ప్రస్తుత ఖరీఫ్ సీజను వేగం పుంజుకుంది. వర్షాలతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. గత పక్షం రోజులుగా మెరుగైన రుతుపవనవర్షాల కారణంగా 57.5 మిలియన్ హెక్టార్లకు చేరుకుంది. వరి సాగు విస్తీర్ణం గత ఏడాది కంటే 20.75శాతం పెరిగి 11.50మిలియన్ హెక్టార్లకు చేరుకుంది. అదేవిధంగా నూనె గింజల సాగు విస్తీర్ణం 22 శాతం మేర గణనీయమైన వృద్ధిని నమోదుచేసింది. అయితే వృద్ధి రేటు అన్నిపంటల్లోనూ లేకపోవడం విశేషం. ముతక ధాన్యాల సాగు విస్తీర్ణం మాత్రం అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 7శాతం క్షీణించింది. ఇక ఇప్పటి వరకూ వర్షాల కోసం ఎదురుచూసిన అన్నదాతలకు గత పదిరోజుల నుండి భారీ వానలు కురుస్తుండటంతో ఖరీఫ్ సీజను పనులు ప్రారంభించారు. ఫలితంగా దేశంలో గత ఏడాది కంటే ఇప్పుడు ఖరీఫ్ పంటల సాగు విస్తీర్ణంలో భారీగా పెరుగుదల చోటు చేసుకుంది. అయితే గత పది రోజుల వరకూ కొన్ని రాష్ట్రాల్లో అక్కడక్కడా ఒక మోస్తరు వర్షాలు, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసినా మొత్తంగా మోజార్టీ రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. జూన్ నెలలో దేశవ్యాప్తంగా సగటువర్షపాతంఐఎండీ అంచనాల కంటే 19 శాతం తగ్గింది. అలాగే జూలై నెల మొదటి వారం వరకూ దేశంలో రుతుపవనాల మందగమనం కారణంగా వర్షపాతం లోటు కన్పించింది. అయితే ఇప్పుడు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున వర్షాలు కురుస్తున్నాయి. కర్ణాటక, గోవా, అరుణాచల్‌ప్రదేశ్, మహారాష్ట్రల్లో భారీవర్షాల కోసం ఇప్పటికే వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీచేసింది. అస్సాం, మేఘాలయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలకు ఆరెంజ్ అలెర్ట్ అమల్లోఉంది. ఇటీవల ముంబాయిలో భారీవర్షాలతో విధ్వంసం జరిగింది. అలాగే పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మేఘాలయలలో విస్తృతంగా వర్షాలు కురిశాయి.

# జోరుగా పంటల సాగు

**సిహెచ్ వి వి రఘుబాబు**

నైరుతి రుతు పవనాలు, అల్పపీడన ప్రభావంతో దేశ వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ఖరీఫ్ సీజనులో పంటల సాగు జోరుగా సాగుతోంది. దీంతో 2024-25 ఖరీఫ్ సీజనులో సాగు విస్తీర్ణం 10.3 శాతం పెరిగింది. ఖరీఫ్ సీజనులో దేశవ్యాప్తంగా ఇప్పటి వరకూ 14కోట్ల 37లక్షల 50 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గత ఏడాది ఇదే సమయానికి 1 కోటి 23 లక్షల 75 వేల ఎకరాలున్న పప్పు ధాన్యాల సాగు, ఈ ఏడాది 1 కోటి 55 లక్షల 80 వేల ఎకరాలకు చేరింది. అలాగే గత ఏడాది ఇదే సమయానికి 2 కోట్ల 87 లక్షల ఎకరాలు ఉన్న నూనె గింజల సాగు, ఈ ఏడాది ఇప్పటికి 3 కోట్ల 51 లక్షల 07 వేల ఎకరాలకు చేరింది. ఇక దేశ వ్యాప్తంగా ఇంత వరకూ వరి 115.64 లక్షల హెక్టార్లలోను (గత ఏడాది ఇదే సమయానికి 95.78 లక్షల హెక్టార్లు), పప్పు ధాన్యాలు 62.32 హైక్టార్లు (49.50 లక్షల హెక్టార్లు), కంది 28.14 హెక్టార్లు (9.66లక్షలహెక్టార్లు), మినుములు 13.90 లక్షల హెక్టార్లు (12.75లక్షల హెక్టార్లు), పెసలు 15.79 లక్షల హెక్టార్లు (19.57 లక్షల హెక్టార్లు), ఇక శ్రీ అన్న, ఇతర ముడి ధాన్యాలు 97.64 లక్షల హెక్టార్లు, నూనె గింజలు 140.43 లక్షల హెక్టార్లు (115.08 లక్షల హెక్టర్లు), వేరుశెనగ 29.20 లక్షల హెక్టార్లు (28.27 లక్షల హెక్టార్లు), సోయాచిక్కుడు 108.10 లక్షల హెక్టార్లు (82.47 లక్షల హెక్టార్లు), నువ్వులు 3.21 లక్షల హెక్టార్లు (3.59లక్షల హెక్టార్లు), చెరకు 57.68 లక్షల హెక్టార్లు (56.86 లక్షల హెక్టార్లు), దేశవ్యాప్తంగా పత్తి ఈ ఖరీఫ్ సీజనులో ఇప్పటి వరకూ 95.79 లక్షల హెక్టార్లలో సాగు చేయగా, గత ఏడాది ఇదే సమయానికి 93.02 లక్షల హెక్టార్లలో వేశారు. కాగా తెలంగాణ వ్యాప్తంగా ఈ సీజనులో అంటే జూన్ 1 నుండి ఈ నెల 18వ తేదీవరకూ సాధారణం కంటే మించి వర్షపాతం నమోదైంది. ఈ కాలానికి రాష్ట్ర వ్యాప్తంగా సగటున 251.4 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి 285.5 మిల్లీ మీటర్లు నమోదైంది. గద్వాల జిల్లా (170 శాతం), వనపర్తి (181 శాతం), నారాయణ్‌పేట్ (156శాతం), ఖమ్మం (129 శాతం)జిల్లాల్లో అత్యంత అత్యధిక వర్షపాతం చోటు చేసుకుంది. అలాగే కరీంనగర్, ములుగు, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ జిల్లాలో అత్యధిక వర్షపాతం, మరో 21 జిల్లాల్లోనసాధారణ వర్షపాతం రికార్డయింది. అయితే కామారెడ్డి జిల్లా (-24 శాతం), మెదక్ (-25 శాతం) జిల్లాలో మాత్రం లోటు వర్షపాతం చోటు చేసుకుంది. దీంతో రాష్ట్రంలో ఖరీఫ్ (వానాకాలం) సాగు జోరుగా సాగుతోంది. రాష్ట్రం మొత్తం మీద 1 కోటి 29 లక్షల 32



వేల 310 ఎకరాల సాధారణ విస్తీర్ణం కాగా, ఈ నెల 18వ తేదీ వరకూ 46.73 శాతం మేర 60 లక్షల 42 వేల 669 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. గతఏడాది ఇదే కాలానికి 60 లక్షల 69 వేల 912 ఎకరాల్లో సాగైంది. వీటిలో వరి, జొన్న, మొక్కజొన్న, రాగి, కంది, మినుము, పెసర, శనగ తదితర ఆహార ధన్యాల సాగు 19.84 శాతం చొప్పున 14 లక్షల 39 వేల 611 ఎకరాల్లో సాగయ్యాయి. అలాగే సన్‌ఫ్లవర్, సోయాబీన్ తదిర ఆయిల్ పంటల సాగు 73.82 శాతం మేర 3 లక్షల 54 వేల 187 ఎకరాల్లో, పత్తి, చెరకు తదితర వాణిజ్య పంటలు 450.29 శాతంమేర 3లక్షల 90 వేల 288 ఎకరాల్లో వేయడం జరిగింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 12.21 శాతం మేర 6 లక్షల 98 వేల 005 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. మొక్కజొన్న 50.88 శాతంగా 3 లక్షల 10 వేల 063 ఎకరాల్లో, కంది 47.70శాతం మేర 3లక్షల 39 వేల 200ఎకరాల్లోను, సోయాబీన్ 80.71 శాతంగా 3లక్షల 46 వేల 632 ఎకరాల్లోను, పత్తి 76.11 శాతం చొప్పున 38 లక్షల 42 వేల 676 ఎకరాల్లో సాగైంది. రాష్ట్రంలో అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో 100 శాతం సాగు కాగా, 75శాతం నుండి 90 శాతం మధ్యలో ఆసిఫాబాద్ (3 లక్షల 60 వేల 055 ఎకరాలు), నిజామాబాద్ (3 లక్షల 99 వేల 013 ఎకరాలు) జిల్లాలు ఉన్నాయి. 50 శాతం నుండి 74 శాతం వరకూ సాగు జరిగిన జిల్లాల్లో మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, నారాయణ్‌పేట్ జిల్లాలు ఉన్నాయి. అయితే అత్యల్పంగా వనపర్తి జిల్లాలో 11.08 శాతం, సూర్యాపేట్‌లో 16.78 శాతం, మల్కాజిగిరిలో 17.56 శాతం, ములుగు 16.48 శాతం, కరీంనగర్ జిల్లాలు 19.84 శాతం మేర మాత్రమే వివిధ పంటలు సాగయ్యాయి. కాగా ఆంధ్రప్రదేశ్‌లో పోయిన ఏడాదితో పోలిస్తే ఈఖరీఫ్ సీజనులో సాగు దిగుబడితోపాటు, సాగు విస్తీర్ణం కూడా పెరిగే అవకాశం ఉన్నట్లు వ్యవసాయ శాఖ చెబుతోంది. గతఏడాది కంటే ఈసీజనులో మరో 4 లక్షల ఎకరాల్లో అదనంగా సాగవుతుందని అంచనా. ఈ నేపథ్యంలో ఈఖరీఫ్ సీజనులో మొత్తం 85.65 లక్షల ఎకరాల్లో పంటలు వేస్తారని, తద్వారా 167.15 లక్షల టన్నుల ఆహారఉత్పత్తి జరుగుతుందని వ్యవసాయశాఖ ఖరీఫ్ ప్రణాళికలో పేర్కొంది. కాగా రాష్ట్రంలో వారంరోజుల వరకూ సాధారణ వర్షపాతం 134.1 మిల్లీ మీటర్లకు గాను 189.5మిల్లీ మీటర్లు నమోదైంది. 41.3 శాతం ఎక్కువకాగా, తాజాగా అది70 శాతానికి చేరింది. రాష్ట్రంలోని పశ్చిమగోదావరి, ఏలూరు, నెల్లూరు, నంద్యాల, అమలాపురం, సత్యసాయి అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, తూర్పుగోదావరి జిల్లాల్లో 60 శాతం పైగా వర్షపాతం రికార్డు కాగా, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూల్, వైఎస్సార్ కడప జిల్లాల్లో 20 నుండి 59 శాతం పైగా వర్షపాతం చోటు చేసుకుంది. మిగిలిన జిల్లాల్లో ఒకటి రెండు మినహా మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. రాష్ట్రం మొత్తంమీద గతవారం వరకూ 68శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా సాధారణ విస్తీర్ణం 85 లక్షల 65 వేల ఎకరాలు కాగా, 11లక్షల 27వేల 500ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయడం జరిగింది. వీటిలో ఆహార ధాన్యాలు 92 శాతం మేర 6లక్షల 50 వేల ఎకరాలు, ఆయిల్ పంటలు 2 లక్షల 17వేల 500ఎకరాల్లో సాగు చేశారు. ఈ పంటల్లో వరి 4 లక్షల 12వేల 500 ఎకరాల్లోను, పత్తి 2 లక్షల 37 వేల 500 ఎకరాలు, కంది 1లక్షా 10వేల ఎకరాల్లో సాగయ్యాయి. మరోవైపు ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో ఖరీఫ్ సాగుమరింత జోరుగా సాగుతోంది. వచ్చే పది పదిహేను రోజుల్లో ఖరీఫ్‌నాట్లు పూర్తవుతాయనే అంచనాలతో రెండు ప్రభుత్వాలు ఉన్నాయి.

---

విశ్లేషణ

ఉత్తరప్రదేశ్

# ఎదురు గాలి!

**ఎ.వి.వి ప్రసాద్**

ఒక ఒరలో రెండు కత్తులు ఇమడవంటారు. పార్టీల్లో కూడా అంతే. సమానస్థాయి కలిగిన ఇద్దరు నేతలు పక్కపక్కన ఇమడలేరు. వారిద్దరు ఎంతో సయోధ్యతో ఉన్నట్లు పైకి కనిపించినా, కాళ్ల కింద తేళ్లు కదులుతూనే ఉంటాయి. ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ పరిణామాలను చూస్తేఅదే అభిప్రాయం కలుగుతుంది. యోగి ఆదిత్యనాథ్ సారథ్యంలో యుపి రాజకీయంపైకి అంతా సవ్యంగానే కనిపించినా, చాపకింద నీరు చాలాకాలం నుంచే ప్రవహిస్తోంది. తాజా లోక్‌సభ ఎన్నికల తర్వాత అది ఇప్పుడు పెల్లుబుకుతోంది. పార్టీలోను, ప్రభుత్వంలోను తనకు వ్యతిరేకంగా పెరుగుతున్న అసమ్మతిని యోగి ఏమీ పట్టించుకోనట్లు కనిపించినా, ఆయన వ్యవహరిస్తున్న తీరు అందుకు విరుద్ధంగా కనిపిస్తోంది. డిప్యూటీ సిఎంగా ఉన్న కేశవ్ ప్రసాద్ మౌర్యతో చాలాకాలం నుంచి విభేదాలు ఉన్నా అధిష్టానం 'చల్లని చూపు' తనపైనే ఉన్నట్లు యోగి అనుకొని తనస్థానం పదిలమే అని భావిస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు అధిష్టానం చూపు మౌర్యపై కూడా పడుతున్నదని తెలియడంతో కాలికింద నేల కదులుతున్నట్లు వణుకుతున్నారు. రాష్ట్రంలో గత మూడు, నాలుగు రోజులుగా సంభవిస్తున్న రాజకీయ పరిణామాలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. దానికితోడు ప్రతిపక్ష ఎస్‌పి అధినేత అయిన అఖిలేష్ యాదవ్ 'వర్షాకాల ఆఫర్లు' ప్రకటిస్తుండడం యోగిని మరింత వణికిస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇటీవలి లోక్‌సభ ఫలితాలలో యుపిలో బిజెపి వెనుకడుగులు చాలా వేసింది. ఒకప్పటి కాంగ్రెస్ కంచుకోట కొన్ని సంవత్సరాలుగా బిజెపికి అంకపేటిలా ఉన్నా, లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ప్రతికూల ఫలితాలు సమీకరణాలు మారిపోయేట్లు చేస్తోంది. దేశంలో అత్యధికంగా 80లోక్‌సభ స్థానాలున్న యుపిలో బిజెపి కొంతకాలం నుంచి ఎదురులేని విజయకేతనం ఎగురవేస్తోంది. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా 62 స్థానాలు గెలుచుకొన్న బిజెపి ఈసారి 33 స్థానాలకే పరిమితమైంది. బిజెపి కంటే సమాజ్‌వాది పార్టీకి ఎక్కువ సీట్లు రావడం 'కమల నాథు'లను కలచివేస్తోంది. యుపిలో బిజెపి ప్రతికూలత ఎంతవరకు వెళ్లిందంటే వారణాసిలో ప్రధాని మోడీ గెలిచినా ఆయనకు లభించిన ఓట్ల ఆధిక్యత కూడా బాగా పడిపోయింది. 2014లో ఇదే నియోజకవర్గం నుండి 3.71 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించిన ప్రధాని 2019ఎన్నికల్లో ఆ ఆధిక్యతను 4.77 లక్షల ఓట్లకు పెంచుకున్నారు. నిజానికి ఈ సారి అంతకంటె ఆధిక్యత లభించగలదనే అనుకున్నారు. కానీ ప్రధాని ఆధిక్యత కూడా అనూహ్యంగా 1.52లక్షల ఓట్లకు పడిపోయింది. ఇదే పరిస్థితి రాష్ట్రమంతా కనిపించింది. సీట్లు గణనీయంగా తగ్గిపోవడమేగాక, గెలిచిన అభ్యర్థుల ఆధిక్యత కూడా చాలా తక్కువగా కనిపించింది. ఆ కారణంగా ఎన్నికల ఫలితాల తరువాత నుంచి యోగి వ్యతిరేక పవనాలు కూడా బలంగా వీస్తున్నాయి. ముఖ్యమంత్రిఅనుసరించిన ఒంటెద్దు పోకడ వల్లనే రాష్ట్రంలో పార్టీ పరిస్థితి క్షీణించిందనీ, తనకు అవకాశమిస్తే పార్టీని తిరిగి బలోపేతం చేస్తాననీమౌర్య అధిష్టానం వద్ద విన్నవించుకున్నారనీ, ఆమాటలు నమ్మిన బిజెపి అగ్రనేతలు రాష్ట్రంలో యోగి సారథ్యాన్ని తప్పించడానికి పావులు కదుపుతున్నారనీ విశ్వసనీయంగా తెలుస్తోంది. రాష్ట్రంలో బిజెపికి 29 సీట్లు తగ్గడానికి కారణం ఏమిటని 'మథనం' ప్రారంభించిన అధిష్టానానికి యోగి ఎదురుగా కనిపిస్తుండడంతో ఆయన లక్ష్యంగానే ఇప్పుడు ప్రతి అడుగు వేస్తున్నట్లు కూడా కనిపిస్తోంది. పది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు సమీపిస్తుండడంతో నాయకత్వం మార్పు తప్పదనే పరిస్థితి తలెత్తుతోంది. రాష్ట్రబిజెపి అధ్యక్షుడుగా ఉన్న భూపేందర్ చౌదరిని కూడా మార్చుతారనే ఊహాగానాలు అధికమవడంతో యోగి మార్పు కూడా అనివార్యమనే అనిపి స్తోంది. ఎనిమిదిశాతం ఓట్లను కూడా కోల్పోవడం పార్టీ అధిష్టానాన్ని మరింత కలవర పెడుతున్నట్లుగా ఉంది. యోగి ఆధ్వర్యంలో ఇంతకుముందు జరిగిన నాలుగు ఎన్నికలలో మంచి ఫలితాలే వచ్చా యి. ప్రధాని మోడీకి యోగి చాలా ఆత్మీయుడనే ప్రచారం కూడా జరిగింది. బహుశా అదే ఇప్పుడు యోగికి ప్రతిబంధకమవుతున్నట్లుగా భావిస్తున్నారు. మోడీ అండ చూసుకొని యోగి రాష్ట్రంలో పార్టీ భవిష్యత్తును పట్టించుకోలేదనీ, అందుకే సమాజ్‌వాది పార్టీ మళ్లీ బలపడిందనీ అంటున్నారు. యోగికి వ్యతిరేకంగా విమర్శలు ఎక్కువవడం తో ఆయనకు ఊపిరి సలపని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో మౌర్య తన స్థానాన్ని పెంచు కోవడానికి పావులు కదుపుతూండడంతో అది యోగికి కొత్త తలనొప్పిగా మారింది. నాలుగు రోజుల క్రితం మౌర్య ఢిల్లీ వెళ్లి అధిష్టాన వర్గాలతో చర్చలు జరిపిన తర్వాత 'ప్రభుత్వం కంటె పార్టీయే గొప్ప' అంటూ వ్యాఖ్యానించడం కూడా సంచలనం సృష్టిస్తోంది. యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశించే ఆయన ఆ వ్యాఖ్యలు చేశారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేబినెట్ సమావేశాలకు హాజరు కాకుండా ఢిల్లీ వెళ్లి పెద్దలను కలవడానికే మౌర్య ప్రాధాన్యమివ్వడం కూడా అనేక అనుమానాలు కలిగిస్తోంది. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా రెండేళ్లపైగా వ్యవధి ఉన్నా, ఇప్పటినుంచే తగిన చర్యలు తీసుకోవాలనీ, భూపేంద్ర చౌదరి స్థానంలో మరొకసారి పార్టీ అధ్యక్షుని చేయాలనీ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. జాట్ సామాజిక వర్గానికి చెందిన భూపేంద్ర చౌదరి స్థానంలో ఒక ఒబిసి నేతకు పార్టీపగ్గాలు అప్పగించే విషయం ఆలోచిస్తున్నట్లుగా కూడా తెలుస్తోంది. 2017లో పార్టీ సారధిగా ఉన్న మౌర్యకే తిరిగిపార్టీ పగ్గాలు అప్పగించవచ్చని కూడా కొందరు భావిస్తున్నారు. ఈ సమయంలో అఖిలేష్ 'బిజెపి నుంచి 100మంది బయటకు రండి, కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేద్దాం' అని పిలుపు నివ్వడం కూడా కలకలం సృష్టిస్తోంది. ఎస్పీకిప్రస్తుతం 111 మంది సభ్యుల బలం ఉంది. అఖిలేష్ ఈ ఆఫర్ మౌర్యకు ఉద్దేశించి చేసినట్లుగానే చెబుతున్నారు. యోగిపట్ల వ్యతిరేకతతో ఉన్న మౌర్య పార్టీలో అటువంటి చీలికకు సిద్ధపడతారా? అన్నది సందేహమే అయినా, ఏమో! ఒక ఒరలో ఇమడలేనప్పుడు ఎవరు ఎంతకైనా సిద్ధపడవచ్చు. లేక బిజెపి అధిష్టానమే రాష్ట్ర నాయకత్వంలో మార్పులు చేయవచ్చు. చెప్పలేం.



యోగి ఆదిత్యనాథ్

---

ఐరోపా

యూరోపియన్ యూనియన్

# ఇసి నాయకత్వం ఆమెకే!

**గన్ని మోహన్**

ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన యూరోపియన్ కమిషన్‌కు అధ్యక్షురాలిగా ఉర్సులా వాన్ డెర్‌లేయన్ రెండోసారి ఎన్నికయ్యారు. ఖండాంతర రక్షణ కూటమిని సృష్టించి యూరోప్ హరిత పరివర్తనం కోసం కృషిచేస్తానన్న హామీలతో ఆమె ఈ వారాంతంలో రెండోసారి ఎన్నికయ్యారు. ఐరోపా కూటమి శక్తివంతమైన కార్యనిర్వాహక సంఘంలో ఐదేళ్లకాలానికి వాన్‌డెర్‌లేయన్ దాఖలుచేసిన బిడ్‌కు ఐరోపా పార్లమెంటు సభ్యులు మద్దతు లభించింది. 720మంది సభ్యులున్న ఛాంబర్‌లో నిర్వహించిన రహస్య బ్యాలెట్‌లో ఆమెకు అనుకూలంగా 401ఓట్లు రావడం గమనార్హం. వ్యతిరేకత కూడా గణనీయంగానే వ్యక్తమైంది ఆమెకు వ్యతిరేకంగా 284 ఓట్లు వచ్చాయంటే గణనీయంగా వ్యతిరేకత ఉన్నదని ఒప్పుకోవాల్సిందే. అప్పటి ఐరోపా కమిషన్ అధ్యక్షుడు జీన్‌క్లాడ్ జంకర్‌నుంచి 2019 డిసెంబరు ఒకటవ తేదీ ఆమె యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. జర్మనీ రక్షణమంత్రిగా ఏంజెల్లా మెర్కెల్ ప్రభుత్వంలోపనిచేసిన ఆమె అంతకుముందు కార్మిక, సాంఘికసంక్షేమ వ్యవహారాల మంత్రిగాను, కుటుంబ వ్యవహారాలు, సీనియర్ సిటిజన్లు, మహిళలు యువజన వ్యవహారాల మంత్రిగాకూడా సమర్థవంతంగా పనిచేసారు. బెల్జియంలోని లెక్సెల్లెస్‌లో 1958 అక్టోబరు 8న జన్మించిన ఆమె స్వతహాగా జర్మన్. 1990వరకూ క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్ పార్టీలోపే కొనసాగారు. ఇతరత్రా యూరోపియన్ పీపుల్స్ పార్టీలో కూడా ఆమె ప్రాతినిధ్యం ఉంది. ఉన్నత విద్యావంతురాలైన ఆమె రాజకీయాల్లో విభిన్న కేడర్లలో రాణించారు. గొట్టిన్‌జెన్ యూనివర్సిటీ, మున్‌స్టర్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ఎకనామిక్స్ వంటి ఉన్నత సంస్థల్లో అభ్యసించిన ఆమె రాజకీయ నేతగాను, మంచి ఫిజిషియన్‌గాను, పరిశోధక ప్రముఖురాలిగా పేరుపొందారు. రాజకీయనేపథ్యంఉన్న కుటుంబం నుంచే వచ్చిన ఆమె ప్రజాజీవితంలో కొత్తగా అడుగులు వేయాల్సిన అవసరం లేకపోయింది. ఆమె తండ్రి సహాయ ప్రధానిగా కూడా పనిచేసారు. ఈ రాజకీయ నేపథ్యంతోనే ఇప్పుడు వాండర్‌లేయన్ కూడా ఐరోపాకమిషన్‌లో రాణిస్తున్నారు. 1990 లోనే జర్మనీలోని అతిపెద్ద పార్టీ క్రిస్టియన్ డెమొక్రటిక్ యూనియన్‌లో చేరిన ఆమె అంచలంచెలుగా ఎదిగారు. విదేశీ ఉద్యోగులకు ఎదురవుతున్న ఇమ్మిగ్రేషన్ అడ్డంకులను తొలగించేందుకు కూడా ఆమె విశేష కృషిచేసారు. జర్మనీ కొలువుల్లో నిపుణులు రావాలన్న లక్ష్యంతోనే ఆమె వలస విధానాల్లోని అడ్డంకులను సడలించేందుకు కృషిచేసారు. 2010 జర్మనీ అధ్యక్ష ఎన్నికల్లో వాండర్‌లేయన్ పేరును కూడా పరిశీలించారు. అయితే నాటి అధికారి సిడియు పార్టీలు జర్మనీ అధ్యక్షునిగా అనూహ్యంగా క్రిస్టియన్ వూల్ఫ్ పేరును తీసుకురావడంతో ఆమె వెనక్కితగ్గాల్సి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న ఆర్థికసవాళ్లు, వాతావరణ మార్పులు, పర్యావరణ కాలుష్యం, ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రతో ఎదురవుతున్న సవాళ్ల వంటివాటిపై ఆమె ప్రకటించిన ధృఢసంకల్పానికి ఐరోపా కూటమి నేతలు సంఘీభావం ప్రదర్శించారు. వచ్చే ఐదుదశాబ్దాలపాటు ప్రపంచంమొత్తం ఐరోపాను తలుచు కునేవిధంగా వచ్చే ఐదేళ్లలోనే కూటమి ప్రగతికి కృషిచేస్తానని ప్రకటించారు. మనంతట మనమే మన భవిష్యత్తును అభివృద్ధివైపు మలుచుకుందా మా లేక ఎవరో మరొకరికి మన భవిష్యత్తును మలిచే అవకాశం ఇస్తామా అంటూ ఆమె ఇచ్చిన సందేశానికి యూరోపియన్లు ఆకర్షితులయినట్లే భావించాలి. అన్నింటికంటే ముఖ్యంగా యూరోపియన్ యూనియన్ ఆర్థిక వ్యవస్థపై ప్రధానంగా చూపిస్తున్న వాతావరణ మార్పులపై విశేష కృషి చేయాల్సిన అవసరం ఉందని, వామపక్ష గ్రూపులు, లిబరల్‌గ్రూపుల్లోని ప్రజాప్రతినిధులు సైతం తనకు కలిసివస్తే సవాళ్ల సునాయాసంగా అధిగ మిస్తామంటూ వాండర్‌లేయన్ పిలుపునిచ్చారు. అక్కడితో ఆగకుండా రష్యాదండయాత్ర కొనసాగించినంత కాలం ఐరోపాకూటమి ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తుందని, యూరోప్ స్వేచ్ఛ, శాంతి సామరస్య వాతావరణం కోసం రక్షణరంగంలో మరింతగా పెట్టుబడులు పెంచాలనికూడా నిర్ణయించారు. జర్మనీ మాజీ రక్షణమంత్రి అయిన వాండర్‌లేయన్ ఒక కొత్త యూరోపియన్‌డిఫెన్స్ యూనియన్ సృష్టించాలన్న లక్ష్యంతో ఉన్నట్లు ఆమె ప్రసంగం స్ఫూరింపచేసింది. ఆమె లక్ష్యాలను అప్పటికప్పుడు పరిశీలించిన రష్యా ఇది కేవలం సైనికీకరణ మాత్రమేనని, ఘర్షణలకు ఆజ్యంపోస్తున్నారన్న విమర్శలు కూడాచేసింది. అయినా కూడా వాండర్‌లేయన్ లెక్కచేయలేదు. రష్యాపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్న వాండర్‌లేయన్ హంగరీ ప్రధాని విక్టర్ ఒర్బాన్ ఇటీవల రష్యా పర్యటనకు వెళ్లి ఆ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను కలవడం కూడా ఆమెతీవ్రంగా వ్యతిరేకించారు. ఇది కేవలం రష్యా అధ్యక్షుడిని ప్రసన్నం చేసుకునే ధోరణి మాత్రమేనన్న ఆమె వ్యాఖ్యలకు ఐరోపా కమిషన్ ప్రజాప్రతినిధులు పెద్దపెట్టున మద్దతు ప్రకటించారు. యూరోప్‌లో రక్షణవిధానం జాతీయ ప్రభుత్వాల కూటమినాటో కేంద్రస్థావరంగా కొనసాగుతుంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని పరిగణనలోనికి తీసుకుంటే అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్ గెలిస్తే యూరోప్ తన రక్షణకోసం అమెరికాపై ఎంతవరకూ ఆధారపడగలదనే అనిశ్చితి నెలకొంటున్నది. ఈ పరిస్థితిని అధిగమించేందుకే పటిష్టమైన యూరోపియన్ డిఫెన్స్‌రంగాన్ని ఏర్పాటు చేసేందుకు వాండర్‌లే యన్ కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది. హరిత వాతావరణ ఏర్పాటు కోసం అవిరళ కృషిచేస్తామన్న వాండర్‌లేయన్‌కు మెజార్టీ రావాలంటే 361ఓట్లు అవసరమైతేఆమెకు 401సీట్లు వచ్చాయి. 27 దేశాల కూటమిలో తుదివిడత ఎన్నికలు కూడా జరగాల్సి ఉంది. చివరి విడత ఓటింగ్‌కు ముందు ఈ కమిషనర్ల టీమ్ నియామకం జరగాల్సి రావడంతో ఈ ఎన్నిక కూడా వాండర్‌లేయన్‌కు నల్లేరుమీద నడకేనని నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు.



ఉర్సులా వాండర్‌లేయన్

---

# నైపుణ్యమే ఉపాధి అవకాశాలకు పునాది



**సుంకవల్లి సత్తిరాజు**

చిత్తశుద్ధితో లక్ష్యాన్ని ఛేధించగలిగే నైపుణ్యం అలవడితే క్లిష్టమైన కార్యాన్ని సైతం పట్టుదలతో సాధించగలం. అసాధ్యం అనుకున్న పనిని సైతం సుసాధ్యం చేయగల ప్రతిభను 'నైపుణ్యం' లేదా నేర్పరితనం అంటారు. ఇలాంటి నేర్పరితనాన్ని వర్తమాన విద్యావ్యవస్థకు అన్వయిస్తే, ఫలితాలు అద్భుతంగా ఉంటాయనడంలో సందేహం లేదు. చదువు లేకపోయినా గతంలో ఏదో విధంగా జీవించే పరిస్థితులుండేవి. ప్రస్తుత పరిస్థితుల్లో చదువులేకపోతే, బతుకుభారం మోయడం కష్టం. చదువుకు ఉపాధికి మధ్య అవినాభావ సంబంధం ఏర్పడిన వర్తమాన పరిస్థితుల నేపథ్యంలో నాణ్యమైన ప్రమాణాలతో విద్యనభ్యసించి నైపుణ్యాలను కలిగి ఉంటేనే ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి. విద్యార్థి దశ నుండే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. ఉపాధికి అవసరమైన పాఠ్యాంశాలను క్రమశిక్షణతో కూడిన ప్రణాళికతో నేర్చుకోవాలి. ప్రతినిత్యం విద్యను వినూత్నంగా తీర్చిదిద్దాలి. వర్తమాన ప్రపంచంలో మారిన పరిస్థితులకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు తీసుకురావాలి. నవ ప్రపంచ నిర్మాణంలో యువత పాత్ర కీలకమైనది. ప్రతి వ్యవస్థ నైపుణ్యతతో కూడకుని ఉండాలి. మంచి ఉద్యోగాలు సంపాదించడానికి, తాము ఆర్థికంగా ఎదిగి, మరో పది మందికి ఉద్యోగాలు కల్పించడానికి నాణ్యతగల విద్యతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. ప్రపంచంలో అపర కుబేరులుగా ఎదిగిన అనేక మంది ప్రముఖులు సాధారణ ఉద్యోగాలు చేస్తూనే, తమలో ఉన్న నైపుణ్యాల ఆధారంగా సిఇఒలుగా రాణిస్తున్న సంగతి విదితమే. దీనికి కారణం వారిలోని నైపుణ్యాలే కాబట్టి. నేటి యువతలో స్కిల్స్ పెంపొందించడానికి ఉత్తమమైన శిక్షణనివ్వాలి. విద్యావ్యవస్థలో ఎప్పటికప్పుడు సంస్కరణలు చేపడితేనే, నాణ్యమైన చదువులు అందుబాటులోకి వస్తాయి. భారతదేశంలో పూర్వకాలంలోనే క్రమశిక్షణతో కూడిన విద్య అందించబడింది. అయితే అప్పటి పరిస్థితుల్లో నీతి, ధర్మం, న్యాయం వంటి అంశాలతో విద్యాబోధన జరిగేది. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం, క్రమశిక్షణతో మెలగడం, సత్ప్రవర్తన, మానవీయ విలువలు నాటి విద్యావ్యవస్థలో బోధించబడేవి. కులవృత్తుల మనుగడ సాగిన నాటి కాలంలో కుటుంబాల పోషణ పెద్ద ఇబ్బందిగా ఉండేదికాదు. దాతృత్వ లక్షణాలు మెండుగా ఉండడంతో ఆర్థిక లేమిగల వారికి వివిధ రూపాల్లో ఆర్థికసహాయం లభించేది. ఇప్పటి మాదిరిగా కరెన్సీలో కాకుండా వస్తురూపంలోప్రజల మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగేవి. అయితే అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. నేటి శాస్త్రసాంకేతిక యుగంలో వెల్లువెత్తిన విప్లవాత్మక మార్పుల వలన ప్రపంచం ఎంతగానో మారిపోయింది. జనాభా విపరీతంగా పెరిగింది. అప్పట్లో ఉన్న కులవృత్తులు అంతరించిపోయాయి. పెరిగిన జనాభాకు విద్య, ఉపాధి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వాలకు భారంగా మారింది. నేటి కాలంలో ఉపాధి అవకాశాలు పెరిగినప్పటికీ చదువుల్లో నాణ్యత కొరవడడంతో అవకాశాలు అందుకోవడంలో యువత విఫలమవుతున్నది. నాణ్యమైన విద్య కేవలం ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్నవారికి మాత్రమే లభ్యమవుతున్నది. ప్రభుత్వ విద్య అంతంత మాత్రంగానే ఉన్నట్టుగా విద్యారంగ నిపుణులు భావిస్తున్నారు. కేవలం ఆర్థిక స్తోమత లేనివారే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, విద్యాప్రమాణాలు పడిపోతున్నాయని విశ్లేషకుల వాదన. ప్రభుత్వ ప్రోత్సాహాలు లేకపోతే దాదాపు ప్రభుత్వ విద్య అంతరించినట్టేనన్న భావన ఏర్పడింది. అయితే కొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఉన్నత విద్యాప్రమాణాలు గల పాఠశాలవిద్య లభ్యంకావడం గమనార్హం. కేవలం కంఠస్థం చేయడం వలన ప్రతిభ అలవడదు. ఉత్తమ విద్యాబోధనతోపాటు పరిశీలన, పరిశోధన వంటి అంశాలు చదువుల్లో మిళితం చేస్తేనే నైపుణ్యం పెరుగుతుంది. ముఖ్యంగా హైస్కూల్ స్థాయి నుండి డిగ్రీ, పి.జిస్థాయి వరకు అత్యున్నత ప్రమాణాలతో గల విద్య బోధించాలి. నైపుణ్యాలు లేని చదువులు కేవలం పట్టాలను మాత్రమే



ప్రసాదించగలవు. ప్రతిభను అందించలేవు. అన్ని రంగాలు నైపుణ్యత గల యువతకోసం అన్వేషిస్తున్నాయి. ఈ దశలో యువతకు శిక్షణనిచ్చి నైపుణ్యాలను పెంపొందించాలి. ఈ సందర్భంగా మనదేశంలోను, విదేశాల్లోను విద్యాప్రమాణాల గురించి, విద్యావ్యవస్థల తీరుతెన్నుల గురించి విశ్లేషణ జరగాలి. ఎన్నో ఉన్నత ప్రమాణాలు గలవిద్యాసంస్థలు అమెరికాలో ఉన్నాయని అంతర్జాతీయ ప్రమాణాలు గల విశ్వవిద్యాలయాలున్నాయని పలు వార్తా కథనాలు సూచిస్తున్నాయి. అమెరికా ప్రభుత్వం తన స్థూల జాతీయోత్పత్తిలో ఆరు శాతం పైగా విద్యపై ఖర్చు చేస్తున్నది. కిండర్ గార్డెన్ నుండి ప్రాథమిక స్థాయి, ఆ పైస్థాయి వరకు ప్రతీ ఉపాధ్యాయుడు కేవలం 15 మందికి మాత్రమే ప్రభుత్వపాఠశాలల్లో విద్యాబోధన చేయడం జరుగుతున్నది. ప్రైవేట్ యాజమాన్యం నిర్వహించే పాఠశాలల్లో సుమారు 12 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడున్నాడు. మంది పెరిగితే మజ్జిగ పలచనబడుతుందన్న చందంగా విద్యార్థుల సంఖ్య పెరిగి, బోధనా సిబ్బంది తగ్గితే, విద్యార్థులపై శ్రద్ధపెట్టలేరు. కాబట్టి విద్యార్థుల, ఉపాధ్యాయుల నిష్పత్తి హేతుబద్ధంగా ఉండాలి. అమెరికాలో ప్రీస్కూల్, ప్రైమరీ, మాధ్యమిక, ఉన్నత విద్యతో కూడిన నాలుగంచెల విద్యావ్యవస్థ అమల్లో ఉంది. అమెరికా విద్యావ్యవస్థలో ప్రయోగాత్మకమైన పద్ధతికి ప్రాధాన్యతనిస్తారు. సైన్స్, గణితం, సోషల్ స్టడీస్ వంటి అంశాలతోపాటు ఆరోగ్యవంతమైన సమాజం కోసం పోషకాహారం గురించి, లైంగిక విజ్ఞానం గురించి తప్పనిసరిగా బోధిస్తారు. అమెరికాలో కిండర్ గార్డెన్ తప్పనిసరి. ప్రాథమిక విద్యకు సంసిద్ధం చేయడానికి కె.జి విద్యాభ్యాసం తప్పనిసరి. ఆరో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు మిడిల్ స్కూల్, ఏడు నుంచి తొమ్మిదవతరగతి వరకు జూనియర్ హైస్కూల్ ఉంటుంది. సెకండరీ విద్యలో చివరిస్థాయి సీనియర్ హైస్కూల్. విశ్వవిద్యాలయాల్లో ఉన్నతమైన ప్రమాణాలు పాటిస్తుండడంతో పలు దేశాలు ఉన్నత చదువుల కోసం అమెరికాను ఆశ్రయిస్తున్నారు. అమెరికా విద్యావ్యవస్థలో పఠనానికి, పరిశోధనలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తారు. ఉన్నత స్థాయిలో విద్యార్థుల మధ్య చర్చలకు వీలు కల్పిస్తారు. దీనివలన విద్యార్థుల్లో భయంలేకుండా మాట్లాడగలిగే సామర్థ్యం, నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు అలవడతాయి. ఉద్యోగాలు పొందడానికే కాదు ఎంటర్ ప్రెన్యూర్స్‌గా ఎదగడానికి అమెరికా విద్యావ్యవస్థ దోహదపడుతున్నది. అమెరికాలో ఉన్నత విద్యనభ్యసించే వారికి యేటా 25 లక్షలనుండి 50లక్షలవరకు ఖర్చవుతుంది. అమెరికా, యు.కె, జర్మనీ, కెనడా, ఫ్రాన్స్ వంటి దేశాలు అత్యుత్తమ విద్యావ్యవస్థను కలిగి ఉన్నాయి. ప్రపంచంలోని 150 అత్యుత్తమ విద్యాసంస్థల్లో ముంబయి, ఢిల్లీ, ఐఐటిలు స్థానం సంపాదించుకున్నాయి. ఐర్లాండ్, సింగపూర్, దక్షిణ కొరియాల కంటే ఉత్తమ విద్యావ్యవస్థలో చైనా వెనుకబడి ఉంది. ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో చైనా 100వ స్థానంలో ఉన్నట్టు కొన్ని గణాంకాలు సూచిస్తున్నాయి. ఉత్తమ విద్యను ప్రదర్శించే దేశాల్లో భారత్ 33వ స్థానంలోఉన్నట్లు కొన్ని నివేదికల వలన తెలుస్తున్నది. ఈ విషయంలో చైనా 65వస్థానంలో ఉన్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఉత్తర ఐర్లాండ్‌లో 16 సంవత్సరాల వయస్సుగల వారందరికీ విద్యను తప్పనిసరి చేశారు. ఇంగ్లాండ్‌లో 18 సంవత్సరాలలోపు గల వారికి నిర్బంధ విద్య అమలులో ఉంటుంది. చైనాలో ప్రతి ఒక్కరికీ తొమ్మిది సంవత్సరాల పాటు నిర్బంధ విద్య అమలులో ఉంటుంది. భారతదేశం లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు 10:3 నిష్పత్తిలో ఉన్నాయి. 2023-24 విద్యా సంవత్సరం నుండి భారతదేశంలో కొత్త విద్యావిధానం అమల్లోకి వచ్చింది. నూతన విద్యావిధానంలో 5+3+3+4 రూపంలో నాలుగుదశల నిర్మాణానికి రూపకల్పన జరిగింది. గతంలో ఐదోవతరగతి వరకు ప్రాథమిక విద్యకొనసాగింది. ప్రాథమిక విద్యలోని కొన్నితరగతులను హైస్కూల్ విద్యలో విలీనం చేయడంవలన చిన్నవయసు గల బాలలంతా తరగతి గదివరకు ఒకే వయసుగల బాలలతో విద్యాభ్యాసం చేస్తున్నప్పటికీ మిగిలిన సమయాల్లో హైస్కూల్ వాతావరణంలో తమకంటే పెద్ద వయసు గల బాలబాలికల మధ్య ఇమడగలరా? ఏదిఏమైనప్పటికీ భారతదేశంలో విద్యావ్యవస్థ మెరుగుదల కోసం మరిన్ని వినూత్న చర్యలుఅవసరం. ఇతర దేశాల విద్యావ్యవస్థలను అధ్యయనం చేసి, మనదేశంలో కూడా అత్యున్నత ప్రమాణాలు గల చదువులకు శ్రీకారం చుట్టాలి. యువతను నైపుణ్యాల దిశగా నడిపించాలి.

july 21MN 5 PG-bz.qxd:july 21MN 5 PG-bz.qxd 01/01/01 8:49 AM Page 1



## చిత్తడిగా మారిన గ్రామాలు: పంట పొలాల్లోకి వర్షపునీరు

కారంపూడి, జులై 20 ప్రభాతవార్త: మండలంలో గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షాలు కురవడంతో గ్రామాలు చిత్తడిమయంగా మారాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తుండటంతో గ్రామాల్లోని చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. వర్షాలతో గ్రామాలలోని వీధులు బురదమయంగా మారాయిఇ. శనివారం 9.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షంతో పంట పొలాలకు జీవం పోసినట్లయింది. నాలుగు వేల ఎకరాల్లో రైతులు పత్తిపంటను సాగు చేయడంతో వర్షపు నీరు చేరింది. వర్షం కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



# అమరావతి వార్త






# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజలు మనపై అనేక ఆశలు పెట్టుకున్నారని, తిరుగులేని మెజారిటీతో గెలిపించారని టిడిపి అధ్యక్షుడు, సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలని, అభివృద్ధి, సంక్షేమం చేసి చూపించాలని అన్నారు. శనివారం



-రాష్ట్రప్రయోజనాల విషయంలో కేంద్రంతో నిరంతర సంప్రదింపులు
టిడిపి పార్లమెంటరీ సమావేశంలో సిఎం చంద్రబాబు



టిడిపి పార్టీమెంటరీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే 5 హామీలపై నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తున్నామని, ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని అన్నారు. ఎంపిలకు శాఖలు అప్పగించామని, ప్రతి మూడు నెలలకు ఒకసారి పనితీరుపై సమీక్షిస్తానని అన్నారు. ఎన్ని నిధులు తెచ్చారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులు, అనుమతుల విషయంలో మీ పనితీరును సమీక్షిస్తామని చంద్రబాబు అన్నారు.

వివరాలు మెయిన్‌లో

## ఘనంగా బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వ్యవస్థాపక దినోత్సవం

అమరావతి, జూలై 20, ప్రభాతవార్త : 1908లో స్థాపించబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా నేటికి 8,200 బ్రాంచీలతో 100 విదేశీ బ్రాంచ్‌లతో దినదినాభివృద్ధి చెందుతుందని బ్యాంక్ ఆఫ్ బరోడా విజయవాడ రీజనల్ మేనేజర్ చందన్ సాహూ, డిప్యూటీ రీజినల్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాసులు తెలిపారు. ప్రతి




మూడు మాసాలకు రూ.4వేల కోట్ల నికర లాభాలను బ్యాంకు అందుకుంటుందని అన్నారు. ఖాతాదారులకు నాణ్యమైన సత్వర సేవలు అందిస్తూ ఏటా 12 లక్షల 16వేల కోట్లు టర్నోవర్ చేస్తున్నాని తెలిపారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని సిటీలోని బిఆర్‌టిఎస్‌రోడ్‌లో బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగులు ప్రజలను చైతన్యవంతం చేసేందుకు వాకథాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ ఆఫీస్ సిబ్బంది, ఆయా శాఖల సిబ్బంది, అధికారులు పాల్గొని బ్యాంకు సేవలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా , విజయవాడ రీజనల్ మేనేజర్‌చందన్ సాహూ, డిప్యూటీ మేనేజర్‌సిహెచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ, బ్యాంక్ ఆఫ్ బరోడా అన్ని రకాల రుణాలను తక్కువ వడ్డీ రేట్లకే అందిస్తుందని తెలిపారు. పబ్లిక్ సెక్టార్ బ్యాంకుల్లో రెండో అతిపెద్ద బ్యాంకుగా బ్యాంక్ ఆఫ్ బరోడా నిలిచిందని తెలిపారు. ఈసందర్భంగా రీజనల్ మేనేజర్ చందన్ సాహూ బ్యాంకు ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పారిశుద్ధ్యం, ప్రజారోగ్యానికి తొలిప్రాధాన్యత

### ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వెల్లడి

ఎ కొండూరు, జులై 20, ప్రభాతవార్త : పారిశుధ్యం ప్రజారోగ్యానికి ఫస్ట్ ప్రయార్టీ ఇవ్వాలని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాల్లో శనివారం ఎంపిపి కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన శనివారం జనరల్ బాడీ సమావేశంలో ఎమ్మెల్యే చీఫ్‌గెస్ట్‌గా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా సిఎం చంద్రబాబు కూటమి



ప్రభుత్వం ఏర్పాటుతో గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన పంచాయతీ రాజ్ వ్యవస్థను తిరిగి పునరుజీవనం చేయడానికి గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లకు ప్రత్యేక నిధులు, విధులు కల్పించి గ్రామాలను జాతిపిత మహాత్మ గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్యానికి జీవం పోసి గ్రామాల పంచాయతీ వ్యవస్థ పట్టుకొమ్మలైన పంచాయతీల అభివృద్ధికి సిఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాల్లో పారిశుధ్యం ప్రజారోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి గ్రామాల అభివృద్ధికి ప్రజారోగ్యానికి పెద్దపీట వేయనున్నట్లు ఎమ్మెల్యే శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో వైస్ ఎంపిడిలు గుంటక శివారెడ్డి, సిద్దం పద్మ జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, ఎంపిటిసి మెంబర్లు మండల కోఆప్షన్ మెంబర్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిడివో శ్రీకృష్ణపరమాత్మ తహశీల్దార్ రియాజ్ హుస్సేన్ వివిధ శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

### ఫోల్డబుల్ ఫోన్లకు డిమాండ్

విజయవాడ, జూలై 20, ప్రభాతవార్త : భారత మార్కెట్లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లకు డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తునా న్నమని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్, హెడ్ టిఎం రోహ్ అన్నారు. గెలాక్సీ ఏఐ నుఫోల్డబుల్ ఫోన్‌లకోసం అందించడంతో గెలాక్సీ జెడ్‌ఫ్లిప్ 6, జెడ్‌ఫోల్డ్ 6 లపై ఆదరణ పెరుగుతుందని అంచనాగా పేర్కొన్నారు. మునుపటి తరం ఫోల్డబుల్ ఫోన్లతో పోలిస్తే కేవలం 24 గంటల్లో 40 శాతం అధిక ప్రీ ఆర్డర్లను నమోదు చేశాయన్నారు.

# ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు

### -కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్



**గుంటూరు, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలోని ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధికార్యక్రమాలను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టేందుకు ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగంను సమన్వయం చేసుకుంటూ అందుబాటులోని వనరులతో పటిష్ట ప్రణాళిక ప్రకారం మనస్ఫూర్తిగా కృషిచేస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం కలెక్టరటేట్‌లోని డిఆర్సీ హాలులో కేంద్ర మంత్రి పెమ్మసాని, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు మొహ్మద్ నశీర్, తెనాలి శ్రావణ్‌కుమార్, బూర్ల రామాంజనేయులుతో కలిసి మీడియాతో మాట్లాడారు. జిజిహెచ్, ఆర్‌అండ్‌బి శాఖలపై గతంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పేర్కొన్న నిర్ణయాలపై చేపట్టిన పనుల తీరుతెన్నులపై జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించటం జరిగిందన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రికి సంబంధించి సిటిస్కాన్ మరమ్మతులు, బ్లడ్‌బ్యాంకుకు అవసరమైన పరికరాలను సిఎస్‌ఆర్ నిధులను సమకూర్చేందుకు ఉన్న అవకాశాలను సమీక్షించటం జరిగిందని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యసేవలపై రోగుల నుంచి ఫిర్యాదులు స్వీకరించటానికి ఒక ప్రత్యేక విధానం తీసుకురావటం జరగుతుందని తెలిపారు. రోగులకు అందుబాటలో ఉండేలా ఫిర్యాదు బాక్స్‌లను ఏర్పాటు చేసి అందులో వచ్చిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. విధులు నిర్వహించే వైద్యులు, సిబ్బంది వివరాలు, డ్యూటీ సమయాలపై రోగులకు అవగాహన కల్పించేలా అన్ని విభాగాల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే జిజిహెచ్ సూపరింటెండెంట్ సత్వరమే చర్యలు తీసుకుని కొన్ని ఏసీలు, లిఫ్టులు తదితర సమస్యలను పరిష్కరించటం జరిగిందన్నారు. ఇంకా పరిష్కరించాల్సిన అశాలను జిల్లాస్థాయిలోని కలెక్టర్, రాష్ట్రస్థాయిలో ఉన్న వాటిని రాష్ట ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఆర్వోబి, ఆర్‌యూబి నిర్మాణ పనులు నిధుల లభ్యత మేరకు ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేసేలా రైల్వే, ఆర్‌అండ్‌బి అధికారులతో చర్చించటం జరిగిందన్నారు. నందివెలుగు రోడ్డు ఆర్వోబి నిర్మాణ పనులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల మేరకు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వ నిధులకు సంబంధించి పనులు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఆదాయం పెరగుతున్న క్రమంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిచేయటం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు త్వరలోనే చేపట్టటం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వంకు ఉన్న వెసులబాటు మేరకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయింపు జరుగుతుందని భావిస్తున్నామని పెమ్మసాని అన్నారు. మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రోడ్లపై తిరుగుతున్న ప్రతిక్షణం రాష్ట్రానికి మంచిది కాదన్నారు. వినుకొండలో ఇద్దరు స్నేహితుల మధ్య ఘర్షణతో చోటుచేసుకున్న హత్యను రాజకీయం ఎలా అవుతుందన్నారు. మాచర్ల నియోజకవర్గంలో జరిగిన చంద్రయ్యది అసలైన రాజకీయ హత్య అని అపుడు సిఎంగా ఉన్న జగన్‌రెడ్డి అక్కడికి వెళ్లి ఎందుకు పరామర్శించలేదన్నారు. అత్యంత అవినీతితో రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేసిన జగన్ పాలన వలన ఢిల్లీస్థాయిలో రాష్ట్రం గురించి చాలా అవమానకరంగా ఉందన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నశీర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలోని సంజీవయ్యనగర్, సీతానగరం, నెహ్రూనగర్, శ్యామలానగర్‌తో సహా శంకర్ విలాస్ ఆర్వోబిల నిర్మాణానికి సంబంధించి డిపిఆర్‌లు సిద్ధం చేయటం జరిగిందని, నిధుల మంజూరుకు కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని కృషిచేస్తున్నారని తెలిపారు. తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కేంద్ర మంత్రి పెమ్మసాని జిల్లా కలెక్టర్, ప్రజా ప్రనిధులను సమన్వయం చేసుకుంటూ అధికారులతో సమీక్షలు నిర్వహించి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కేంద్ర మంత్రి చొరవతో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న పనులు ముందుకు సాగేందుకు యుద్ధప్రాతిపదికన ప్రణాళికలు రూపొందించటం జరగుతుందని తెలిపారు.

## పేస్కేల్ పై శాశ్వత పరిష్కారం చూపండి: మంత్రి 'అనగాని'కి వినతి

అమరావతి, జూలై 20, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ స్టేట్ విఆర్‌ఏ ఎస్ జెఏసి ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సహాయకుల పేస్కేల్‌ను శాశ్వత పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాక మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి సమర్పించారు. మంత్రిని ఆయన క్యాంప్ కార్యాలయంలో శనివారం జెఏసి నేతలు కలిసి



ఏపిలో 27వేల మంది విఆర్‌ఏలకు గ్రాను ప్రస్తుతం 19వేల మంది విఆర్‌ఏలను రెవెన్యూ శాఖలో గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతమిస్తున్న రు.11వేల వేతనంతో కుటుంబాలను పోషించుకోలేక, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 2018లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెంచిన వేతనమేతప్ప ఇప్పటివరకు ఎటువంటి వేతన పెంపు లేదని తెలిపారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో డిఏను రు.100 నుండి రు.300 లకు పెంచగా, దానిని గత ప్రభుత్వం తొలగించి సుమారు రు.14వేలను ప్రతి ఒక్క విఆర్‌ఏ నుండి డియర్‌రికవరి చేశారంటూ ఆవేదన వ్యక్తంచేశారు. విఆర్‌ఏలకు పేస్కేల్ అమలు చేసి నాలుగోతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనకాపల్లి లోవరాజు, రాష్ట్ర కోశాధికారి నంద్యాల నారాయణ, కర్నూలు జిల్లా అధ్యక్షులు సురేష్, నారాయణ, శివ పాల్గొన్నారు.

## 'ఖాళీ స్థలాలను యజమానులు శుభ్రం చేసుకోవాలి'

గుంటూరు నగరపాలక సంస్థ,జూలై 20,ప్రభాతవార్త : గుంటూరు నగరంలోని ఖాళీ స్థలాల వలన ప్రజలకు అసౌకర్యం వాటిల్లుతుందని,స్థల యజమానులు స్వచ్ఛందంగా 7రోజుల్లోపు స్థలాలను శుభ్రం చేసుకోవాలని,లేని ఎడల ఆయా స్థలాలను జిఎంసి స్వాధీనం చేసుకొని ప్రజోపయోగ కార్యక్రమాలకు వినియోగిస్తామని నగర కమీషనర్ కీర్తి చేకూరి స్పష్టంచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వార్డుల వారీగా ఖాళీస్థలాలు ఉన్నాయని,పశ్చిమ నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నాయి,ఖాళీ స్థలాల నుండి పాములు,నీరు నిల్వ ఉండడం వలన దోమలు పెరిగి దుర్గంధం వలన ప్రజలుఅనారోగ్యానికి కారణం అవుతున్నాయని పశ్చిమ నియోజవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి తమ దృష్టికి తెచ్చారన్నారు.ఇప్పటికే నగరపాలక సంస్థ గతంలో అనేక పర్యాయాలు నోటీసుల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు.నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు ఖాళీ స్థల యజమానులకు తుది నోటీసులు జారీ చేయాలని ఆదేశించామని,స్థల యజమానులవివరాలు కోసం రిజి స్ట్రేషన్ కార్యాలయం నుండి సేకరిస్తామన్నారు.

## జిఎంసీ అధికారుల తీరుపై నల్లచొక్కాతో మేయర్ నిరసన



గుంటూరు క్రైమ్,జూలై 20,ప్రభాతవార్త : గత 13 రోజుల క్రితం ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ద్వారా నగర ప్రజలకి,కొత్తపార్టీ నేతలకు ఈనెల 20న జిఎంసీ కౌన్సిల్ సమావేశం నిర్వహిద్దామని గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ పిలుపునిచ్చారు.అయితే అధికారులు కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు చేయకపోవడంతో కావటి మనోహర్ నాయుడు నల్లచొక్కా ధరించి నిరసన వ్యక్తంచేశారు.నూటికి నూరుశాతం తమ పాలకవర్గం నగరాభివృద్ధి కోసం కృషిచేస్తుందని స్పష్టంచేశారు.

### ధాల్మియా భారత్ ఫౌండేషన్ నైపుణ్య శిక్షణ

అమరావతి, జూలై 20, ప్రభాతవార్త : స్థానిక యువతకు సాధికారిత కల్పించే దిశగా కీలకమైన ముందడుగు వేస్తూ నూతన నైపుణ్య శిక్షణ బ్యాచ్‌ను కస్టమర్ రిలేషన్ షిప్ మేనేజ్‌మెంట్‌లో దీక్ష కడప సెంటర్, జమ్మలమడుగు డివిజన్ వద్ద ప్రముఖ సిమెంట్ కంపెనీ దాల్మియా భారత్ లిమిటెడ్ ప్రారంభించింది. ఈ రీజియన్ నుండి కరూర్ వైశ్యాబ్యాంక్ స్పాన్సర్ చేసిన 25 మంది నూతన ట్రైనీలు ప్రారంభ బ్యాచ్‌లో చేరారు. కోర్సులు పూర్తిచేసుకున్నవారికి ప్లేస్‌మెంట్‌లు అందుతాయని ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 30 మంద్రి ట్రైనీలు కోర్సు పూర్తిచేసుకున్న సందర్భంగా వేడుకలునిర్వహించింది. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆఫర్‌లేఖలను కెవిబి ప్రొద్దుటూరు శాఖాధిపతి హెచ్ సునీల్‌కుమార్, జమ్మలమడుగు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె సురేంద్రనాథ్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కలీమ్, డిసిబిఎల్‌కడప యూనిట్ హెడ్ ముఖేష్‌కుమార్ సిన్హా, హెచ్ హెడ్ ఉమేష్ కోల్హాట్కర్‌లు అందించారు.

### శాంసంగ్ నూతన శ్రేణి

విజయవాడ, జూలై 20, ప్రభాతవార్త : తమ సరికొత్త గెలాక్సీ బడ్స్ 3, గెలాక్సీ బడ్స్ 3 ప్రో, గెలాక్సీ వాచ్ 7, గెలాక్సీ వాచ్ అల్ట్రా స్మార్ట్‌వాచ్‌లను భారత వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చినట్లు ఎలక్ట్రానిక్స్ శాంసంగ్ ప్రతినిధులు ప్రకటించారు.

### ఏపి న్యూరోకాన్ యాన్యువల్ కాన్ఫరెన్స్

గుంటూరు క్రైమ్,జూలై 20,ప్రభాతవార్త : ఏపి న్యూరోకాన్-2024, 31వ యాన్యువల్ కాన్ఫరెన్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ న్యూరో సైన్స్ సిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించిన గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మహ్మద్ నసీర్ జ్యోతి ప్రజ్వలన గావించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత మానవాళి రకరకాల ఒత్తిడికి గురవుతున్నారని మానసిక రుగ్మతలు కలుగుతున్నాయని ఇలాంటి మానసిక ఒత్తిడిని తగ్గించడం కోసం న్యూరాలజిస్టులు యోగాలోఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ ను చొప్పించడం ద్వారా ఒత్తిడిని తగ్గించే ప్రయోగాలు మానసిక వైద్య నిపుణులు చేయాలని ఎమ్మెల్యే నసీర్ సూచించారు.

# పల్నాడు జిల్లా వార్త



## జగన్ శవరాజకీయాలు: ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: రాష్ట్రంలో శవం కనిపిస్తే చాలు జగన్‌రెడ్డిలోని సైకో మళ్లీమళ్లీ నిద్రలేస్తున్నాడని మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ జగన్ జిమ్మిక్కులు, శవరాజకీయాల్లోనే ఇటీవల ఎన్నికల్లోనే ప్రజలు తిరస్కరించిన విషయాన్ని జగన్ గుర్తుపెట్టుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు.



జగన్ వికృత మనస్తత్వం గుర్తించే వైనాట్ 175 అని విర్రవీగిన వ్యక్తిని ఎన్నికల్లో ప్రజలు 151 నుంచి 11కు తెచ్చినా బుద్ధి రాకుంటే ఎలా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పల్నాడు జిల్లా వినుకొండలో జరిగిన హత్యోదంతాన్ని అడ్డం పెట్టుకొని రాజకీయ పబ్బం గడుపుకోవాలని జగన్ రెడ్డి పడుతున్న అవస్థలు చూస్తూంటే అసహ్యం కలుగుతుందన్నారు. ఐదేళ్ల రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి ఎక్కడికెళ్లి ఏం మాట్లాడాలనే కనీస వివేకం, విచక్షణను కూడా జగన్ రెడ్డి కోల్పోయినట్లు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. బిడ్డపోయిన బాధలో ఉన్నవారికి పరామర్శలో రాజకీయ ప్రసంగాలు, అమ్మఒడి, ఇతర పథకాల ప్రస్తావన ఎందుకో సమాధానం చెప్పాలన్నారు. అన్నింటికి మించి జగన్ పెంచి పోషించిన హత్యారాజకీయాలతోనే ఇన్ని దారుణ హత్యలు, దాడులు జరుగుతున్నది వాస్తవం కాదా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తన రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం ఐదేళ్లపాటు యువతకు గంజాయి, కత్తులు అందించిన జగన్ పాపాలకు ఫలితమే ఇప్పుడు ఎన్నో ప్రాణాలు కత్తిమొనన వేలాడుతున్నది చేదు నిజమని ప్రత్తిపాటి వాపోయారు. ఇంత జరుగుతున్నా బాధితులకు ఊరట కంటే విద్వేషాలు ఎగదోయటమే లక్ష్యంగా జగన్ శవయాత్రలు సాగిస్తున్నారని తూర్పార బట్టారు. దానికి ముందుగా తన అనుకూల మీడియా తప్పుడు పోస్టులతో ప్రజల మధ్య, వర్గాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇవన్నీ చూస్తూంటే కోర్టు విచారణలు నుంచి తప్పించుకోవడానికి, అసెంబ్లీ సమావేశాలను తప్పించుకోవడానికే జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నట్లు కనిపిస్తోంది తప్ప మరొకటి లేదన్నారు. నెలరోజుల్లోనే ఏదో జరిగిపోతుందని గావుకేకలు పెడుతూ, ప్రధానికి లేఖ రాసి, ఢిల్లీలో దీక్ష చేస్తున్నా అంటున్న జగన్ తన ఐదేళ్ల రక్తచరిత్రపై కూడా ప్రధానికి మరో సవివరమైన లేఖ రాయాలని ప్రత్తిపాటి సూచించారు.

## ఉనికిని కాపాడుకోవటానికి జగన్ కుటిలయత్నం: 'జనసేన' బాలాజీ

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: జగన్‌రెడ్డి తన ఉనికి కాపాడుకోవాడానికే శవరాజకీయాలకు



పాల్పడుతున్నారని, వ్యక్తిగత కక్షతో జరిగిన హత్యకు రాజకీయరంగు పులమడం, దాన్ని వివాదం చేసి లబ్ధిపొందాలనుకోవడం సరికాదని జనసేనపార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 22మంది ఎంపీలు ఉన్నా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక్కసారైనా ధర్నాచేయని జగన్ ఇప్పుడు ధర్నా చేస్తామని చెప్పడం, ఎపిలో రాష్ట్రపతి పాలన కోరతానని, అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం అడ్డుకుంటామని చెప్పటం హస్యాస్పదంగా ఉందని బాలాజీ మండిపడ్డారు. వైసిపి పాలనలోనే ముస్లింలపై ఎక్కువగా హత్యలు జరిగాయని, నంధ్యాలలో అబ్దుల్ సలాం అనే వ్యక్తి కుటుంబసమేతంగా ఆత్మహత్య చేసుకున్నారని బాలాజీ గుర్తుచేశారు. కోవిడ్ సమయంలో అక్సిజన్ కొరత ఉందని డాక్టర్ సుధాకర్ ప్రశ్నిస్తే ఆయన్ను తీవ్రంగా వేదించిన సంఘటన, దళితుడిని చంపి డోర్‌డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు విషయం గుర్తులేదా అని బాలాజీ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఐదేళ్ల కాలంలో దాడులతో, హత్యలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది జగన్ కాదా అని బాలాజీ నిలదీశారు. సంఘ విద్రోహ శక్తులపై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసిందని బాలాజీ వివరించారు.

## ఎఎంజిలో ఘనంగా అంతర్జాతీయ చదరంగ దినోత్సవం

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: అంతర్జాతీయ చదరంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని



ఎయంజి పాఠశాలలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను శనివారం ఎయంజి ఇండియా ఇంటర్నేషనల్ డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం ఆడటం ద్వారా విద్యార్థిని, విద్యార్థులలో మానసిన ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయంజి హైస్కూల్ హెచ్ఎం కె కృపాదానం, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, మరియు రాజేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోరాట యోధుడు సీఆర్ మోహన్ : మారుతీ వరప్రసాద్

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: పోరాట యోధుడు, కార్మికకర్షక ప్రజా సమస్యలకోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నత వ్యక్తి సిఆర్ మోహన్ అని జిల్లా సిపిఐ కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. శనివారం సిఆర్ మోహన్ సంస్మరణ సభను సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం నరసరావుపేట సెంటర్‌లోగల సిఆర్ మోహన్ స్మారక స్తూపం వద్ద



నాయకులు సిఆర్ మోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మారుతీవర ప్రసాద్ మాట్లాడుతూ సిఆర్ మోహన్ నుంచి స్ఫూర్తి పొందాలని, అనారోగ్యం గా ఉన్నప్పటికి పార్టీ ప్రకటించిన ప్రతి కార్యక్రమంలోనూ చురుగ్గా పాల్గొని ఎందరికో ఆదర్శ ప్రాయుడిగా సిఆర్ నిలిచారని కొనియాడారు. ప్రజా నాట్యమండలి కళాకారుడిగా, జాతీయ, అంతర్జాతీయ అంశాలపై అవగాహన ఉన్న మేధావిగా సిఆర్ మోహన్ ప్రజల గుండెలలో ఎప్పటికి నిలిచిపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు తాళ్లూరి బాబూరావు, సిపిఐ సహయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏరియా ఇన్‌చార్జి నాగబైరు సుబ్బాయమ్మ, పట్టణ కార్యదర్శి పేలూరి రామారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అంజయ్య, పోతురాజు, మేకపోతుల నాగేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు, బొంతా భగత్‌సింగ్, ఆరాధ్యుల రామకృష్ణ తదితర నాయకులు పాల్గొని సిఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.

## మంచినీటి చెరువుకు సాగర్ జలాలు

### ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్ గోవిందరావు

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: పట్టణంలో మంచినీటి చెరువుకు శనివారం రాత్రికి సాగర్‌జలాలు



రానున్నాయి. ఈ నేపద్యంలో రాఫిడ్ ఫిల్లింగ్ చేసుకుని, నీరు వృధా కాకుండా చెరువులు నింపేందుకు తగిన ఏర్పాట్లను కమీషనర్ గోవిందరావు మంచినీటి చెరువు వద్ద అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 620 హెచ్‌పి కెపాసిటి గల డీజిల్ మోటార్లు, ఎలక్ట్రికల్ మోటార్లు, ఇసుకబస్తాలు, తూముల వద్ద కాపలా కొరకు మనుషులను తదితర ఏర్పాట్లను పరిశీలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ వెంకటరమణ, అసిస్టెంట్ ఇంజనీర్ చల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ కమీషనర్

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: పట్టణంలో పురపాలక సంఘ పరిధిలో ఆధార్ నమోదు, మార్పులు, చేర్పులకొరకు నమోదు కేంద్రాలను పట్టణంలోని నిర్ధేశిత సచివాలయా లలో ఏర్పాటు చేసినట్లు కమీషనర్ చుక్కల గోవిందరావు తెలిపారు. వీటిలో పట్టణంలోని 4వ వార్డు సచివాలయం, పురుషోత్తమపట్నం సచివాలయం, తహసిల్దార్ ఆఫీస్ సచివాలయం, సుబ్బయ్యతోట, వేలూరు రోడ్డు సచివాలయాలలో ఆధార్ కొత్తగా నమోదు, డాక్యుమెంట్స్ అప్డేషన్, బయోమెట్రిక్ అప్డేషన్, జిల్లాల మార్పు వంటి ఆధార్ సంబందిత సేవలను ప్రభుత్వం వారు నిర్దేశించిన రసుము చెల్లించి సద్వినియోగం చేసుకోవలసిదిగా కమీషనర్ ప్రజలను కోరారు.

## టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీ

నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త : నరసరావుపేట టూటౌన్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం రాత్రి జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పరిశీలించారు. ఆకస్మికంగా పోలీస్‌స్టేషన్‌ను ఆయన విజిట్ చేశారు.



టూటౌన్ పోలీస్‌స్టేషన్‌తో పాటు రూరల్ పోలీస్‌స్టేషన్‌ను ఆయన విజిట్ చేశారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఎ.భాస్కర్, మల్లికార్జునరావులతో పాటు ఎస్.ఐ.లు రోశయ్య తదితరులు ఎస్పీ శ్రీనివాసరావుకు స్వాగతం పలికారు. ఆయా స్టేషన్‌లలో రికార్డులను ఈ సందర్భంగా ఆయన పరిశీలించారు. అదే విధంగా పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో పాటు స్టేషన్‌లకు వచ్చిన ఫిర్యాదుదారులను పలకరించి వారి ఫిర్యాదులను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సత్వరమే ఫిర్యాదుదారులకు న్యాయం అందించాలన్నారు. అదే విధంగా సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసుల పరిష్కరణ ఉండాలని తెలిపారు. సి.ఐ.లకు, ఎస్.ఐ.లకు, సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ కంచి శ్రీనివాసరావు పలు సూచనలు చేశారు.

## మంచినీటి చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నకరికల్లు, జూలై 20 ప్రభాతవార్త : నకరికల్లు మంచినీటి చెరువును, శాంతినగర్ వద్ద ఉన్న చెరువును శనివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడుతూ చెరువు కట్ల పటిష్ఠతపై అధికారుల నుండి సమాచారం తీసుకొని తగిన ఆదేశాలు ఇచ్చామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత త్రాగునీరు



అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు మంచినీటి చెరువులకు నీటి ప్రవాహం పెరిగిందన్నారు. తమకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తామనే హామీని అమలు చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. వీలైనంత త్వరగా చెరువుల్లో నీరు నింపాలని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, ఎంఈ శ్రీనివాసరావు, మున్సిపల్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

**డ్రైన్లలో పూడికతీత పరిశీలన**

పట్టణంలోని బరంపేట, బిసి కాలనీ, సత్తెనపల్లి రోడ్డు ప్రాంతాలలోని నివాసితులకు మురుగు, వర్షపునీరు ముప్పును తొలగించేందుకు ప్రధాన డ్రైన్‌లో పూడికతీత పనులను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. సత్తెనపల్లిరోడ్డులోని స్టేడియం ప్రక్కన ఉన్న డ్రైన్‌లో పేరుకుపోయిన మురుగు, చెత్తాచెదారాలను జేసిబి సహాయంతో తొలగించారు. జమ్ము, సిల్ట్, ఇతర చెత్తలను తొలగించడం వలన మురుగునీరు, వర్షపునీరు రోడ్లపైకి, ఇళ్ళల్లోకి చేరకుండా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం రాగానే లోతట్టు ప్రాంతాల్లో మురుగు చేరకుండా, దోమలు పెరిగి రోగాలభారిన పడకుండా ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పార్టీ నాయకులు క్రాంతికుమార్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## 'స్వచ్ఛ నరసరావుపేట' లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త : స్వచ్ఛ నరసరావుపేట నా లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పట్టణంలోని వివిధ ప్రాంతాలు, ఆర్టీసీ బస్టాండ్ పూర్తిగా జలమయం కావడంతో అధికారులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు ఆయా ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షాలతో నీట



మునిగిన ప్రాంతాలలో నివాసితులు ఎటువంటి ఇబ్బందులు పడకూడదని అధికారులకు ఆదేశాలిచ్చారు. ప్రజలు ఏవైనా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగానే తక్షణమే స్పందించాలన్నారు. స్వచ్ఛతకు మారుపేరుగా పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దాలన్నారు. తుఫాన్ కారణంగా గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తుందని, దీంతో పలు పారిశుద్ధ్య సమస్యలు వస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో వార్డుల్లో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందన్నారు. దీంతో పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. ఇప్పుడు ఇటువంటి వాటిని చక్కదిద్దాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కాలువలలో చెత్త పేరుకుపోవడం వలన కదలడం లేదన్నారు. దీంతో రోడ్లపైకి మురుగు ప్రవహించే అవకాశం ఉందని నీరు సక్రమంగా ప్రవహించేలా చూడాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. ప్రజలకు ఎక్కడ ఏ ఇబ్బంది ఎదురైనా అర్ధరాత్రి సమయమైనా అధికారులు స్పందించాలన్నారు. మురుగు కాలువలు, రోడ్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తొలగిస్తామన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో గుంటలు పడి వర్షపునీరు నిలిచి ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు తన దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. అదే విధంగా బస్టాండ్ ఆవరణలోని మరుగుదొడ్లకు తక్షణమే మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి, టిడిపి నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, కొట్టా కిరణ్, క్రాంతికుమార్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## షిర్డీసాయిబాబా మందిరంలో కుంభాభిషేకం



నరసరావుపేట, జూలై 20 ప్రభాతవార్త : సత్తెనపల్లిరోడ్డులో వేంచేసియున్న శ్రీ షిర్డిసాయిబాబా మందిరంలో కుంభాభిషేక కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 17వతేదీ నుండి ప్రారంభమైన కార్యక్రమాలు ఆదివారం వరకు జరుగుతాయని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, రాష్ట్ర బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు కడియాల రమేష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడారు. సాయిబాబా మందిరంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలకు హాజరవుతున్న భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం పట్ల కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అన్నదాన కార్యక్రమాలను భక్తుల సహకారంతో ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. తొలుత కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబుతో పాటు పార్టీ నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు.

## 'ఎన్ఇసి' విద్యార్థులకు పతకాలు

నరసరావుపేట టౌన్, జూలై 20 ప్రభాతవార్త : ఐదు జిల్లాల ఎన్‌సిసి శిక్షణా శిబిరంలో ఎన్ఇసి కళాశాలకు చెందిన క్యాడెట్స్ మంచి ప్రతిభను చూపారు. వారికి పతకాలు లభించాయి. విద్యార్థులను కళాశాల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తిలు అభినందించారు.





బహుమతులు గెలిచిన వారిలో కళాశాలకు చెందిన సుశ్వంత్, కె.కావేరి, జి.చిన్నమ్మాయి, సి.హెచ్.చిరంజీవి, షేక్.అఫ్రీన్, పి.వి.రాణి, జి.కావ్య, కె.గాంధీ కుమారి తదితరులు ఉన్నారని ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు తెలిపారు. ఎన్‌సిసి అధికారి ఎం.రాజేష్‌బాబును వారు ప్రశంసించారు. మొబైల్ వినియోగం అతిగా ఉంటే ఎన్నో ఇబ్బందులు ఉంటాయన్నారు. సమయపాలన, సమాజ సేవ విద్యార్థులు అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు సూచించారు.

## ఘనంగా శ్రీగురుగీతా హోమం

### -హాజరైన ఎన్ఆర్ఐలు, ఉభయ తెలుగురాష్ట్రాల భక్తులు

నాదెండ్ల,జులై20,ప్రభాతవార్త: శ్రీ గురుగీతా హోమం నిర్వహించినట్లయితే విశ్వంలో సమస్త దేవతలు, గురువులను పూజించిట్లేనని. భగవంతుని అనుగ్రహనికి ప్రాప్తులవుతారనిచిలకలూరిపేట ఆధ్యాత్మిక జ్ఞానపీఠ వ్యవస్థాపకులు దేవిశెట్టి మల్లిఖార్జునరావు తెలిపారు. శనివారం మండలంలోని







గణపవరం ఇడుపులపాడు కాటన్ మిల్స్ అయిల్ డివిజన్‌గౌడౌన్ నందు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు శ్రీ గురుగీతా హోమాన్ని నిర్వహించారు. 108 హోమగుండాలలో 151 రకాల విశేష హోమ ద్రవ్యాలతోసామూహిక హోమసహిత సంపూర్ణ హోమం జరిపారు. ప్రతి హోమగుండం వద్ద ఒక కుటుంబానికి చెందిన సభ్యులు పాల్గొని అత్యంత భక్తిశ్రద్దలతో హోమ కార్యక్రమం పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాస మహర్షి రచించిన స్కంద పురాణంలో గురువు యొక్క మహత్యం తెలుపుతూ పార్వతిదేవి కోరిక మేరకు పరమేశ్వరుడు శ్రీ గురుగీతా హోమం గురించి వివరించినట్లు తెలిపారు. ఈ హోమానికి ఎన్ఆర్ఐలతో పాటు ఉభయ తెలుగురాష్ట్రాల నుంచి పలువురు భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం ఆధ్యాత్మిక జ్ఞానపీఠం ఏర్పాటుచేశామని, గత ఐదేళ్లుగా శ్రీ గురుగీతా హోమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ జ్ఞానపీఠంలో జూమ్ యాప్ ద్వారా భక్తులకు అనేక ఆధ్యాత్మిక విషయాలపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ హోమంలో ఇడుపులపాడు కాటన్‌మిల్స్ యండి కామేపల్లి బ్రహ్మనాయుడు దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు కేతినేని శ్రీ హరిరావు, ప్రవీణ్, అంకమ్మ చౌదరి, రోటరిక్లబ్ సభ్యులు, జ్ఞానపీఠ అధ్యక్షుడు రావూరి అన్నపూర్ణ, కార్యదర్శి నల్లమల్లి పద్మజ తదితర సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## అరబ్‌దేశాలకు వెళ్లిన తెలుగుప్రజల స్థితిగతులను అధ్యయనం చేయాలి : లోక్‌సత్తా

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: పొట్ట చేతబట్టుకొని అరబ్‌దేశాలకు వెళ్లిన తెలుగువారి స్థితిగతులను ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధ్యయనం చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల శివ అనే వ్యక్తి తాను పడుతున్న కష్టాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వల్ల అది వైరల్‌గా మారి మంత్రి నారా లోకేష్ దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించి శివను స్వదేశానికి చేర్చిన సంగతి విదితమే అని అన్నారు. అదే విధంగా నేడు మరికొందరు వారు ఎదుర్కొంటున్న



చిత్రహింసలను సోషల్ మీడియా ద్వారా ఎకరువు పెడుతున్నారని తెలిపారు. ఈ విధంగా ఎంతోమంది అభాగ్యులైన యువతి, యువకులు నకిలీ ఏజెంట్ల మాటలు నమ్మి ఆయా దేశాలకు వెళ్లి దుర్భర పరిస్థితి అనుభవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా వారి యొక్క స్థితిగతులపై పూర్తి సమాచారాన్ని సేకరించి అటువంటి వారిని స్వదేశానికి రప్పించుట కొరకు తగిన ఏర్పాట్లు చేయాలని మాదాసు భానుప్రసాద్ కోరారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికే 'హాస్టల్ నిద్ర'

చిలకలూరిపేట,జులై20,ప్రభాతవార్త: ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో ప్రభుత్వ హస్టల్స్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు హస్టల్ నిద్ర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. శనివారం సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్



కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు మాట్లాడుతూ శనివారం నుండి జులై30 వరకు నియోజకవర్గం లో ఉన్నటు వంటి హస్టల్స్‌ను కమిటి నాయకులు సందర్శించి అక్కడ నిద్ర చేయడం ద్వారా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొత్తపట్నం గోపి, దాసరి హేమంత్, అన్నం శ్రీనివాస్, గుడిపల్లి జగదీష్, కంచర్ల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక నాటకాల నూతన కమిటీ అధ్యక్షునిగా సాల్మన్‌రాజు

వినుకొండ,జులై20,ప్రభాతవార్త: సాంఘిక నాటకాల నూతన కమిటీ అధ్యక్షునిగా అమృతపూడి సాల్మన్‌రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తపేటలోని సాంఘిక నాటకాల వినుకొండ డైరెక్టర్ అండ్ డాన్స్ మాస్టర్ అసోసియేషన్ గుర్రం జాషువా కళానికేతన్ కళాకారుల సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సాల్మన్‌రాజు ఎన్నుకోవడం జరిగిందని ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు.



## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి: ఎంపిడివో

నూజెండ్ల,జులై20,ప్రభాతవార్త: వానాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులు మలేరియా, డెంగ్యూ, డయేరియా వంటివి ప్రభల కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడివో టి. వీరభద్రాచారి అన్నారు. మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. కుండీల్లో నీరు, కొబ్బరి బోండాల్లో నీరు నిల్వ ఉండకండా చూసుకోవాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి రవికుమార్, కార్యదర్శులు చెన్నారావు, ప్రభుకుమార్, స్వచ్ఛభారత్ కో ఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, ఏఎన్ఎం నాగవాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## వి.రెడ్డిపాలెం మోడల్‌స్కూల్‌ను పరిశీలించిన అధికారులు

రొంపిచర్ల, జూలై 20 ప్రభాతవార్త : వి.రెడ్డిపాలెం ఏపి మోడల్‌స్కూల్‌ను శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ శనివారం పరిశీలించారు. ప్రత్యేక అధికారి కె.సూర్యప్రకాష్‌రెడ్డి పాఠశాలను పరిశీలించారు.



ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విధానాన్ని గురించి సూచనలు చేశారు. పాఠశాల రికార్డులను, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థుల హాజరు పట్టికను, రికార్డులను, ఉపాధ్యాయుల పనితీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంఈవో డి.బ్రహ్మేశ్వరరావు, ప్రిన్సిపాల్ పి.రవినాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఓక్ బ్రిడ్జి స్కూల్‌లో చదరంగ దినోత్సవం



మాచర్ల, జూలై 20 ప్రభాతవార్త: పట్టణంలోని ఓక్‌బ్రిడ్జి స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ చదరంగ దినోత్సవ వేడుకలు జరిపారు. కోచ్ కిరణ్ ఆధ్వర్యాన ఈ వేడుకలు జరిపారు. ముఖ్య అతిథిగా అండర్-7 జాతీయ క్రీడాకారుడు జోషువా మగ్నస్ హాజరయ్యారు. విద్యార్థులకు చెస్‌పోటీలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

మాచర్ల, జూలై 20 ప్రభాతవార్త: మండలంలోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతపురం జిల్లా, పుట్లూరు మండలం, చాలేముల



గ్రామానికి చెందిన దొడ్డి పవన్ కల్యాణ్ (23) పట్టణంలోని ఓ గృహంలో అద్దెకు ఉంటూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అదే కళాశాలలో విద్యనభ్యసిస్తున్న అతని సోదరుడు రాజేంద్ర శుక్రవారం రాత్రి తన అన్న ఉంటున్న ఇంటికి వచ్చాడు. కాగా అప్పటికే పవన్‌కల్యాణ్ ఇంటిలోని ఓ ఫ్యాన్ ఉరివేసుకొని విగతజీవిగా పడి ఉన్నాడు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. కాగా కడుపునొప్పి తాళలేక పవన్‌కల్యాణ్ ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

## ఆజాద్‌నగర్‌లో 'కూటమి' నేతల పర్యటన



మాచర్ల, జూలై 20 ప్రభాతవార్త: పట్టణంలోని 31వ వార్డు ఆజాద్‌నగర్‌లో శనివారం కూటమి నేతలు పర్యటించారు. వార్డులో పారిశుధ్య, తాగునీటి సమస్య నెలకొందని వార్డు వాసులు కూటమి నేతలకు వివరించారు. సమస్యలను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, పట్టణ కార్యదర్శి బండ్ల శ్రీను, బీజేపీ పట్టణ అధ్యక్షుడు క్రాంతికుమార్, ఎస్‌కె నాగూర్‌బాషా, కంభంపాటి దానంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యంను మెరుగుపరచండి: ఎమ్డీఓ

రెంటచింతల, జూలై 20 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య పనులు మెరుగుపరిచి అంటువ్యాధులు ప్రభలకుండా జాగ్రత్త పడాలని ఎంపీడీవో శంకరరావు పేర్కొన్నారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయ భవనంలో పంచాయతీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంచాయతీల్లో క్లోరినేషన్, డ్రైనేజీ, శానిటేషన్, తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా లోపాలు జరిగితే పంచాయతీ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. డయేరియా ప్రభలకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వం డయేరియా వ్యాధి పట్ల చాలా జాగ్రత్తలు తీసుకుంటోందని, అందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చాలీచాలని గదుల్లో విద్యసాగేదెలా?

### -డీఎల్‌డీవో ముందు గిరిజన విద్యార్థుల మొర

### -ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : డీఎల్‌డీవో గబ్రూనాయక్

రెంటచింతల, జూలై 20 ప్రభాతవార్త: మండల కేంద్రమైన రెంటచింతలలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 234 మంది ఉన్నామని, ఇరుకు గదుల్లో చదువుకోవడం కష్టంగా ఉందని, ఏడు తరగతి



గదులను నిర్మించాలని, ఆటస్థలం ఏర్పాటు చేయాలని, పీజీటీ బోధించే టీచర్లు కావాలని విద్యార్థులు డీఎల్‌డీవో ముందు మొరపెట్టుకున్నారు. డివిజనల్ అభివృద్ధి అధికారి గబ్రూనాయక్ శనివారం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీనిచ్చారు. వర్షాలు కురుస్తున్నందున ఆరోగ్యపరంగా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ప్రకటించిన మెనూ తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వంట గదులు, బాత్‌రూములను పరిశీలించారు. ప్రిన్సిపాల్ మోహన్ పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. గతేడాదిలాగే టెన్త్ ఈసారి కూడా నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. బోధన సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై అభ్యసన మెళకువలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాలన ఎస్ మోహన్, వైస్ ప్రిన్సిపాల్ భాగ్యమేరి, వార్డెన్ అమర నాగేశ్వరరావు ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అతిసారకు అడ్డుకట్ట వేద్దాం: ప్రత్యేకాధికారి శర్మ

రెంటచింతల, జూలై 20 ప్రభాతవార్త: గోలి గ్రామంలో అంటువ్యాధైన అతిసార వ్యాప్తి కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వర్షాలు కురుస్తున్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని



మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణశర్మ కోరారు. శనివారం గోలి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన సందర్శించి రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. రోగులు కూర్చోవడానికి బల్లాలు, సురక్షిత మంచినీరు, రిఫ్రిజిరేటర్ కావాలని డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి కోరారు. క్షయ వ్యాధి నివారణకు సంబంధించి బీసీజీ టీకాలు వేస్తున్నామని, లెప్రసీ రోగులను గుర్తించే పని కొనసాగుతుందన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శంకరరావు, సర్పంచ్ మున్నా చంద్రం, గీత, ఏఎన్ఎం రమణ, కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ప్రత్యేకాధికారి

దుర్గి, జూలై 20, ప్రభాతవార్త : దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని మండల స్పెషల్ సంజీవరావు స్థానిక అధికారులతో కలసి పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజన సదుపాయాన్ని రుచి చూశారు. విద్యార్థులు త్రాగటానికి వినియోగిస్తున్న త్రాగునీటిని



పరిశీలించి నీటి పరీక్షలు నిర్వహించారు. మెను ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని పరిశుభ్రమైన నీటిని అందించాలని, ప్రస్తుత సీజన్‌లో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని, ముఖ్యంగా పాఠశాల ముందుభాగం చెత్తచెదారాలతో అపరిశుభ్రంగా ఉందని దానిని వెంటనే తొలగించి పంచాయితీ కార్యదర్శి కృష్ణకు సూచించారు. ఆయన వెంట తహశీల్దారు రజనికుమారి, ఎవో శివ ప్రసాద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## '10రోజుల్లో రక్షితమంచినీటిని అందిస్తాం'



దుర్గి, జూలై 20, ప్రభాతవార్త : నిలిచిపోయిన ధర్మవరం రక్షితమంచినీటి సరఫరాను 10రోజుల్లో పునరుద్దరిస్తామని ఆర్‌డబ్ల్యూయస్ ఎఈ సురేష్ తెలిపారు. శనివారం ఆయన మంచినీటిని అందించే ఫిల్టర్‌బెడ్‌లను పరిశీలించారు. ఫిల్టర్‌బెడ్‌లలో అందిస్తున్న బుగ్గవాగు నీరు శుద్ధిగాక కలుషితంగా ఉండటం వలనే సరఫరాను తాత్కలికంగా నిలిపివేశామన్నారు. ఫిల్టర్‌బెడ్‌లలో ఏడు సంవత్సరాల క్రితం నింపిన ఇసుక కారణంగా నీరు శుద్ధికావటం లేదని త్వరలో ఫిల్టర్‌బెడ్‌లలో కొత్త ఇసుకను నింపి నీటి సరఫరాను అందిస్తామన్నారు.

## 'భారీ వర్షాలతో విద్యుత్ వినియోగదారులు, రైతులు అప్రమత్తం"



కారంపూడి, జూలై 20 ప్రభాతవార్త: భారీ వర్షాలు, గాలులకు విద్యుత్తు వినియోగదారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు. వాతావరణ శాఖ సూచనల మేరకు వర్షాలు పడే సమయంలో ఇళ్లలోని స్విచ్‌లను ఆపుకోవాలని, ఇళ్ల పరిసరాలలో చెట్లు, విద్యుత్తు స్తంభాలు పడిపోయినా, వాలిపోయినా కరెంటు వైర్లు తెగిపడినా విద్యుత్తు కార్యాలయానికి సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం పడే సమయంలో గేదెలు, ఆవులు, మేకలను దగ్గరుండి మేతకు తీసుకెళ్లాలని, తెగిపడిన తీగల వల్ల, ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లడం వల్ల విద్యుత్తు ప్రమాదాలు జరగవచ్చన్నారు. గాలి వాన సమయంలో కరెంటు లైన్ల కింద నిలబడవద్దని, ఇళ్లలోని కరెంటు స్విచ్ బోర్డులను, స్విచ్‌లను తడి చేత్తో తాకడం చేయకూడదన్నారు. ఇంటి ఆవరణలో ఉన్న వాటర్ మోటారు, నీటి పంపులకు ఉన్న వైర్లు తాకవద్దని తెలిపారు. ఇనుప విద్యుత్తు స్తంభాలు, వాటికి సపోర్ట్ వైర్లు తాకరాదని అన్నారు. రైతులు తమ పొలంలో ఉన్న మోటార్లు వర్షం వల్ల నీట మునగడం, తడవటం వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి విద్యుత్తు ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

బాపట్ల, జులై20, ప్రభాతవార్త: వర్షాల సీజన్ లో అంటువ్యాదులు ప్రభలకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. స్థానిక ప్రాంతీయ వైద్యశాలను జిల్లా కలెక్టర్ శనివారం అకస్మీకంగా తనీఖీ చేశారు. నాణ్యమైన వైద్యం అందించడానికే ప్రభుత్వ వైద్యశాలలు నడుస్తున్నాయన్నారు. తొలుత వైద్యశాలలో రోగుల పేర్ల నమోదు ఓపి ఇంజక్షన్ వేసే గది, హెచ్ఐవి కౌన్సిల్ గదులు, ఎక్స్ రే, స్కానింగ్ గదులు చిన్న పిల్లల వార్డు, కాన్పులు, ప్రసూతి విభాగాలను పరిశీలించారు. అయా వార్డులలో వైద్యం పొందుతున్న రోగులతో ఆయన స్వయంగా మాట్లాడి వైద్యం సక్రమంగా అందుతుందా, డాక్టర్లు బాగా చూస్తున్నారా, సకాలంలో వైద్య సేవలు



అందుతున్నాయా లేదా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా అంటూ రోగులతో మట్లాడుతూనే ఆరా తీసారు. జిల్లా కేంద్రమైన బాపట్లలోని ప్రాంతీయ వైద్యశాలలో 400కుపైగా ఓపిలు నమోదవుతున్నాయన్నారు. ఏడు విభాగాలల్లో ఓపిలు నమోదు అవుతున్నాయన్నారు. అత్యవసర సేవలు, అపరేషన్ల కొరకు సగటున ప్రతిరోజు నాలుగు నుంచి ఐదు వరకు బ్లడ్ ప్యాకెట్లు వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం బ్లడ్ స్టోరేజ్ విభాగంలో 49 బ్లడ్ ప్యాకెట్లు ఉన్నాయని, వాటి సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజూ సగటున 80 మందికి ఎక్స్‌రేలు తీయడం జరుగుతుందన్నారు. ఈ విభాగంలో కొంత సిబ్బంది కొరత ఉందన్నారు. రోగుల వెంట వచ్చిన వారు వేచి ఉండడానకి అవసరమైన షెడ్ ల ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. నిదులను సమీకరించి తక్షణమే చర్యలు తీసుకుంటామని లేదా దాతల సహాయంతో సత్వరమే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చిన వారంతా ఆరోగ్యవంతులై తిరిగి వెళ్లడమే లక్ష్యంగా వైదునయలు పనిచేయాలన్నారు. రోగులతో మాట్లాడినప్పుడు ఎటువంటి పిర్యాదులు రాలేదని వైద్యుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅ ధికారి ఎస్ విజయమ్మ, ఏపివీపి కో ఆర్డినేటర్ శేషుకుమార్, సూపర్నిడెంట్ డాక్టర్ సిద్దార్ధ, తదితరలు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్‌యూత్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం

బాపట్ల, జులై20, ప్రభాతవార్త: అపదలో ఉన్న వారికి సేవ, సహాయాన్ని అందించడంలో ఆదర్శ ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ముందజలో ఉంటుందని ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల



శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలో ని చీల్‌రోడ్డు ప్రాంతానికి చెందిన హుస్సేన్ బాష వల్లు కాలి చికిత్స పోందుతున్న నేపద్యంలోబాలుడికి ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అద్వర్యంలో శనివారం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ 8సంవత్సరాల బాదిత బాలుడు షేక్ హుస్సేన్ బాష వళ్లు కాలి ప్రవేటు వైద్యశాలలో చికిత్స పోందుతున్నాడన్నారు. ఈ మేరకు బాదితబాలుడికి రూ.5వేలు వైద్య ఖర్చుల నిమిత్తం అందించడం జరిగిందన్నారు. అధ్యక్షులు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ బాదిత బాలుడు అమ్మమ్మ బిబి అదే ప్రాంతంలో ఒక హోటల్‌లో పనిచేస్తుందన్నారు. అమె మనమడు హుస్సేన్ బాష బీబీ కోసం వెల్లి ప్లాస్టిక్ కవర్ పై కాలువేసి జారి వేడిగా ఉన్న సాంబార్ బకెట్ పై పడడంతో వేడివేడిగా ఉన్న సాంబారు బాలుడి వంటిపై పడి తీవ్రగాయాలయ్యాయన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా సహాయం చేయాలని కోరిన మేరకు ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో బాలుడికి మరికొంత మంది సహాయ సహకారాలు అందించాలని కో రారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు యాసం రాజా రమేష్, విన్నకోట శ్రీనివాసరావు, ఓటికుండల లక్ష్మణరావు, చామర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## మాతృశ్రీ ఓరియంటల్ కళాశాలకు నాక్ గుర్తింపు

బాపట్ల, జులై20, ప్రభాతవార్త: బాపట్ల మండల పరిదిలోని జిల్లెళ్ళమూడి గ్రామంలో గల మాతృశ్రీ ఓరియంటల్ కళాశాలకు నాక్ బిడబుల్ ప్లస్ గుర్తింపు వచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ అన్నదానం హానుమత్సప్రసాద్ తెలిపారు. స్థానిక కళాశాలలో శనివారం ప్రిన్సిపల్ హానుమత్సప్రాసాద్



మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలల్లో నాక్ గుర్తింపు పోందిన ఏకైక ఓరియంటల్ కళాశాల మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల మాత్రమేనన్నారు. 52 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉన్న తమ కళాశాల నుంచి ఎందరో విద్యావంతులు ఉన్నత స్థాయిలలో ఉన్నారన్నారు. విశ్వవిద్యాలయం స్థాయిలో ఎన్నో బంగారు పతకాలు సాధించటం జరగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ ట్రస్టీ గిరిధర్ కుమార్, కరస్పాండెంట్ గోగినేని రాఘవేంద్రరరావు, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## బగళాముఖి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిచిన జిల్లా జడ్జీ

పిట్టలవానిపాలెం, జులై20, ప్రభాతవార్త: మండల పరిదిలోని చందోలు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బగళళాముఖి అమ్మవారి దేవాలయంలో శనివారం జిల్లా జడ్జీ కె పి. బాలాజి తమ బందువులతో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జీ బాలాజి మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగా బందువలు మొత్తం 25 మందిని అహ్వానించి అలయానికి



తీసుకువచ్చి అమ్మవారి యొక్క అలయ విశేషాలను చరిత్రను దేవస్థానం వేద పండితుల ద్వారా తెలియపరచటం జరిగిందన్నారు. అమ్మవారి ఆశ్సీస్సులతో 90 సంవత్సరాల వయస్సుగల తన తండ్రి సమక్షంలో తన పుట్టిన రోజు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జీ బాలాజి తండ్రి, బందువులకు వేద అశీస్సులు అందించి తీర్ధప్రసాదాలు అందజేశామని అలయ కార్యనిర్వాహణ అధికారి జి.నరసింహామూర్తి తెలిపారు.

## 'విజ్ఞాన్స్' విద్యార్థికి పీహెచ్‌డీ



పొన్నూరు, జూలై 20, ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమదూఇ విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలోని ఈఈఈ డిపార్టుమెంట్‌కు చెందిన విద్యార్థి ముత్తకూరి నరేంద్రకుమార్‌కు తమ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈయన డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఆఫ్ ప్రొపోర్షనల్ రీసోనంట్ కంట్రోల్డ్ సింగల్ ఫేస్ ఫిఫ్టీన్ లెవల్ ప్యాక్డ్ యూ సెల్ మల్టిలెవల్ ఇన్వర్టర్ పీవీ అప్లికేషన్స్ అనే అంశంపై పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఈఈఈ డిపార్టుమెంట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మోపిదేవి సుబ్బారావు గైడ్‌గా వ్యవహరించారని చెప్పారు.

## 10.6మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

పొన్నూరు, జూలై 20, ప్రభాతవార్త: పొన్నూరు మండలంలో గడచిన 24గంటల్లో 10.6మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్ తెలిపారు. ప్రస్తుతం కురిసిన వర్షానికి మండలంలో ఎలాంటి నష్టం సంభవించలేదన్నారు. ఇంకా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన మీదట అన్ని గ్రామాల్లో వీఆర్వోలను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించామన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## సీనియర్ నాయకుడు కోటి మృతి తీరనిలోటు: ఎమ్మెల్యే నరేంద్ర



పొన్నూరు, జూలై 20, ప్రభాతవార్త: పట్టణంలోని ఏడవ వార్డుకు చెందిన టిడిపి సీనియర్ నాయకుడు నాగిపోగు కోటేశ్వరరావు(కోటి) మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. కోటి మరణవార్త విన్న ధూళిపాళ్ళ హుటాహుటిని డీవీసి కాలనీకి వెళ్ళి కోటి మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నరేంద్రకుమార్ వెంట చెన్నుపాటి భాస్కర్, ఆరె వరప్రసాద్, పఠాన్ అహ్మద్‌ఖాన్, లక్ష్మీనారాయణచౌదరి తదితరులున్నారు.

## ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

పొన్నూరు, జూలై 20, ప్రభాతవార్త: భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) చేబ్రోలు మండల అధ్యక్షుడిగా వి.జగదీష్, కార్యదర్శిగా ఎ.సాయి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్



తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఎ.అఖిలేష్, సహకార్యదర్శిగా జి.అరుణ్ ఎన్నికయ్యారు. మొత్తం తొమ్మిది మందితో నూతనంగా కమిటిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యం పెరగాలన్నారు. జాతీయ విద్యావిధానం విద్యారంగంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో వై.యశ్వంత్ కె.అభి, కె.పుష్పహాస్, ఎ.తిరుమలేష్ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత: ఎక్సైజ్ సీఐ కిషోర్

వెల్దుర్తి, జులై 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని శ్రీరాంపురం తండా గ్రామంలో అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ కిషోర్ తెలిపారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను 43 క్వార్టర్ బాటిళ్లను పాత్లావత్ రూబెన్ నాయక్ నుండి స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తిపై కేసు నమోదు చేశారు. సీఐతోపాటు ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత బాధ్యతగా మెలగాలి: మాచర్ల జడ్జి శ్రీనివాస కల్యాణ్

విజయపురిసౌత్, జులై 20 ప్రభాతవార్త: యువత బాధ్యతగా ఉండాలని మాచర్ల కోర్టు అడిషనల్ సివిల్ జడ్జి ఎస్.శ్రీనివాస కల్యాణ్ అన్నారు. స్థానిక గురుకుల డిగ్రీ కళాశాలలో వాహన ప్రమాదాలపై అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ వాహన ప్రమాదాలు, భద్రత, దేశ రక్షణ విధానం, యువత మేలుకొలుపు, యువత బాధ్యత వంటి అంశాలపై విద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పారు. అనంతరం విజయపురిసౌత్ ఎస్సై పట్టాభి రామయ్య మాట్లాడుతూ బైక్‌లు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు 100కి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. యువత రకరకాల విన్యాసాలు చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారన్నారు. ప్రమాదాల బారిన పడి వారి కుటుంబాల్లో తీరని వేదన మిగులుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ మొహమద్ బాష, డా॥ ఎస్.నయీమ్‌భాను, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ జి.వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు జి.సత్యనారాయణ, సీహెచ్ నాగిరెడ్డి, మాచర్ల కళాశాల అధ్యాపకులు, స్థానిక అధ్యాపకుల బృందం పాల్గొన్నారు.

## గేదెను ఢీకొన్న ఆటో: మహిళకు గాయాలు

వెల్దుర్తి, జులై 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని రచ్చమల్లపాడు క్రాస్‌రోడ్డు వద్ద గేదెను ఢీకొనడంతో ఆటో బోల్తా పడి మహిళకు గాయాలైన సంఘటన శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఎండ్రుపాలెం గ్రామానికి చెందిన కొంతమంది ఆటోలో సాగరమాత ఆలయానికి వెళుతుండగా ప్రమాదవశాత్తు ఆటో గేదెను ఢీకొట్టడంతో కె.సంధ్య అనే మహిళ తలకు గాయాలయ్యాయి. గాయపడ్డ సంధ్యను స్థానికులు 108 అంబులెన్సులో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సై సత్యనారాయణ సంఘటనపై విచారణ చేస్తున్నారు.

## యువత రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలి: సరిత

పొన్నూరు, జూలై 20, ప్రభాతవార్త: ఉత్సాహవంతులైన యువత రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొని పలువురికి ఆదర్శంగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ సిఐడి విభాగం ఎస్పీ కెజివి సరిత అన్నారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పొన్నూరు సబ్ బ్రాంచి ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరాన్ని



నిర్వహించారు. ఎస్పీ సరిత మాట్లాడుతూ యువత చెడ వ్యవసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు ఆకాంక్షల మేరకు విద్యనభ్యసించడంతోపాటు సేవా కార్యక్రమాలో పాల్గొనాలన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు నిరుపమాణమన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ పొన్నూరు అధ్యక్షులు, తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్, చేబ్రోలు తహశీల్దార్ ఈగా రమాదేవి, ఆర్‌వి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రావెళ్ళ వెంకటకృష్ణయ్య, రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ వివి గుప్తా, వైస్ ఛైర్మన్ ఆర్.శ్రీనివాసకిరణ్ తదితరులు ప్రసంగించారు.

## ప్రజలను మభ్యపెట్టడమే జగన్ అజెండా: 'ఆలపాటి'

తెనాలి, జులై 20, ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వినుకొండ నియోజకవర్గ పర్యటన ఆపరేషన్ సక్సెస్, పేషెంట్ డెడ్ అన్న తీరుగా ఉందని, అధికారంలో ఉన్నపుడు, అధికారం కోల్పోయాక ప్రజలను మభ్యపెట్టడమే లక్ష్యంగా జగన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని, స్నేహితుల వివాదం వల్ల జరిగిన హత్యను రాజకీయ హత్యగా



చిత్రీకరించే ప్రయత్నం అత్యంత దారుణమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాజీ ముఖ్యమంత్రి తీరును దుయ్యబట్టారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆలపాటి మాట్లాడుతూ అధికారంలో ఉన్నపుడు ఏ విధంగా వ్యవహరించారో కోల్పోయాక కూడా అదే తీరుగా వ్యవహరించాలనుకోవడం అవివేకమన్నారు. జగన్ పార్టీ వైసిపి పార్టీ కాదని, భూ కబ్జాల పార్టీ అని అన్నారు. వైజాక్‌లో ఐదు వందల కోట్లతో ప్యాలెస్ కట్టింది పేదల కోసమా, పెత్తందారుల కోసమా సమాధానం చెప్పకుండా తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 151మంది గాందారీ పుత్రులు, పేదవాడి ఇంటి కల అంటూ కోట్ల రూపాయలు కబ్జా చేశారని ఆరోపించారు. సమావేశంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మైనార్టీ నాయకులు ఖుద్దూస్, కౌన్సిల్ ఫ్లోర్‌లీడర్ పసుపులేటి త్రిమూర్తులు, కొండా రమాదేవి, కుదరవల్లి శ్రీనివాస్, తదితర పార్టీలోని వివిధ స్థాయి నాయకులు ఉన్నారు.

## 'విద్యుత్ బిల్లుల భారం తగ్గించి వినియోగదారులకు ఊరట కల్పించాలి'

తెనాలి, జులై 20, ప్రభాతవార్త :విద్యుత్ బిల్లులో అధనపు భారం తగ్గించి వినియోగదారులకు ఊరల కల్పించాలని విద్యుత్ వినియోగదారుల సంఘం నాయకులు విద్యుత్ ఉన్నతాధికారులకు పలు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. స్థానిక చెంచుపేటలోని విద్యుత్ డిఈ కార్యాలయంలో డి.ఇ.ఇ.చిరంజీవి అధ్యక్షతన శనివారం విద్యుత్




వినియోగదారుల సమావేశం నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల సంఘ సభ్యులు, సిపిఎం నాయకులు అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. డి.ఇ.ఇ.చిరంజీవి మాట్లాడుతూ తమ పరిధిలోని అంశాలను వెంటనే పరిష్కరించే విధంగా తమ కార్యాలయ సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. ఫోన్ ద్వారా కూడా వినియోగదారులు తమ సమస్యలను తెలియజేయవచ్చునన్నారు. విద్యుత్ సమస్యలు పెండింగ్‌లో ఉంచకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సిపిఎం పార్టీ తెనాలి ఏరియా కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్, సిపిఎం సీనియర్ నాయకులు షేక్ హుస్సేన్‌వలి, పట్టణ పరిసర ప్రాంత అభివృద్ధి సంఘం నాయకులు నారాయణం కమల్‌కుమార్, ఆర్.శివశంకరరావు, సోమయ్యశాస్త్రి, ఎడిఎ అశోక్‌కుమార్, ఎఈఈలు దుర్గారావు, లక్ష్మీనారాయణ, సుధీర్, వసంతరావు తదితరులున్నారు.

## వెదపద్ధతి సాగులో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: సిపిఎం

తెనాలి, జులై 20, ప్రభాతవార్త : గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వెదపద్ధతి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర నాయకులు పాశం రామారావు డిమాండ్ చేశారు. శనివారం తెనాలి మండలంలోని తేలప్రోలు, నేలపాడు, ఐతానగర్ ప్రాంతాల్లో వెద పద్ధతి ద్వారా సాగు చేసి వర్షాల కారణంగా మునిగిపోయిన పొలాలను రామారావు రైతు నాయకులతో వెళ్ళి పరిశీలించారు. ఆ ప్రాంత రైతులతో మాట్లాడి జరిగిన నష్టంపై ఆరాతీశారు. అనంతరం రామారావు మీడియాతో మాట్లాడుతూ కౌలు రైతులు రూ.20వేల నుండి రూ.25వేల వరకు కౌలు చెల్లించి వెదపద్ధతి సాగుకు ఇప్పటి వరకు రూ.8వేలు ఖర్చు చేశారని, తుఫాన్ కారణంగా కురిసిన వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన రైతాంగాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా ఆదుకోవాలన్నారు. కాల్వల్లో గుర్రపుడెక్క, తూటికాడ యుద్ధ ప్రాతిపధికన తొలగించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థినుల పట్ల శ్రద్ధ చూపాలి: స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వరరెడ్డి



వెల్దుర్తి, జులై 20 ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ ప్రతి శనివారం స్పెషల్ ఆఫీసర్ ఆశ్రమ పాఠశాలతో సహా మిగిలిన పాఠశాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆఫీసర్ జగదీశ్వరరెడ్డి గుడిపాడు చెరువు గ్రామంలో బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో బాలికలకు వసతి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం మరుగుదొడ్లు, వంట గదులు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయో లేదో అని తిరిగి చూశారు. విద్యార్థులకు సరైన భోజన సదుపాయాలు ప్రభుత్వ మెనూ ప్రకారం చేస్తున్నారో లేదో పరిశీలించారు. అనంతరం బాలికలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ ముత్తమ్మతో మాట్లాడుతూ బాలికలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆయన వెంట ఎస్ఆర్పీ పూర్ణచంద్రరావు ఉన్నారు.

## అన్ని శాఖలు సక్రమంగా పనిచేయాలి: ఎంపీపీ సంజీవరెడ్డి

వెల్దుర్తి, జులై 20 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ మండలంలో అన్ని శాఖల అధికారులు ప్రజలకు మేలు చేకూర్చే ప్రతి పనిని శ్రద్ధగా వారికి అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామీణ ప్రంతాల్లో ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. మండలంతో తాగునీటి సమస్య అధికంగా ఉందని, పరిష్కారానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలో పశు సంపద ఎక్కువగా ఉన్నందున ప్రకృతి వైపరీత్యాల వల్ల హాని కలిగితే యజమాని నష్టపోకుండా ఇన్సూరెన్సు చేయించేలా పశు సంవర్ధక శాఖ అధికారులు పనిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు పురుడు పోసుకోవడానికి వ్యయ ప్రయాసలు పడి దూర ప్రాంతాల్లోని వైద్యశాలను ఆశ్రయించాల్సి వస్తుందని, అలాకాకుండా స్థానికంగా ఉన్న వైద్యశాలలో కాన్పులు చేసే విధంగా డాక్టర్లు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపాల్, తహశీల్దారు చంద్రశేఖర్, ఎంపీడీఓ నరసింహం, ఈఓపీఆర్డీ మకట్‌లాల్, సూపరింటెండెంట్ ప్రసాదరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గోపాల్ నాయక్, ఆర్టీసీ అధికారి లాలూనాయక్, వైద్యాధికారులు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# 'డార్లింగ్'ని ఎంజాయ్ చేయండి..

## సక్సెస్ మీట్‌లో హీరో ప్రియదర్శి

ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో నటించిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ 'డార్లింగ్'. అశ్విన్ రామ్ దర్శకత్వం వహించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ కె నిరంజన్ రెడ్డి, శ్రీమతి చైతన్య నిర్మించిన ఈ చిత్రం ప్రిమియర్స్‌కి ట్రెమండస్



రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా విడుదలైన అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనతో డార్లింగ్ ఘన విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ మీట్ నిర్వహించింది. సక్సెస్ మీట్‌లో హీరో ప్రియదర్శి మాట్లాడుతూ, శ్రీరాములు థియేటర్, ట్రిపుల్ ఏలో ప్రిమియర్స్ హౌస్ ఫుల్ షోస్ చూసిన తర్వాత చాలా మంచి గా అనిపించింది. క్రౌడ్ రెస్పాన్స్ అదిరిపోయింది. కామెడీ, ఎమోషన్స్‌కి అద్భుతంగా కనెక్ట్ అవుతు న్నారు. సినిమా చూసిన మా అమ్మ క్లాప్స్ కొట్ట డం చాలా ఆనందంగా అనిపించింది. మన ఇంట్లో నే మనం చేసిన వర్క్‌కి అలాంటి అప్రిషియేషన్ వస్తే ఆ సంతోషం వేరుంటుంది. విమెన్ ఆడి యన్స్ చాలా కనెక్ట్ అయ్యారు. సినిమా చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు. అందరి నుంచి చాలా అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. రానున్న రోజుల్లో ఫ్యామిలీ ఆడియన్స్ అంతా థియేటర్స్‌కి డార్లింగ్ చూడాలని కోరుకుంటున్నాను. డార్లింగ్ ఫ్యామిలీ ఆడియన్స్ అందరూ చూడదగ్గ సినిమా. తప్పకుండా థియేటర్స్‌కి వచ్చి డార్లింగ్ చూసి ఎంజాయ్ చేయండి. హ్యాపీ డార్లింగ్ డే. థాంక్స్ యూ' అన్నారు. హీరోయిన్ నభా నటేష్ మాట్లాడుతూ, డార్లింగ్ క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్. ఎక్కువ మంది ఫ్యామిలీ ఆడియన్స్, అమ్మాయిలు సినిమాని, దర్శి, నా కెమిస్ట్రీని చాలా ఇష్టపడుతున్నారు. జనాలు చాలా నచ్చుతుంది. ఆడియన్స్ రెస్పాన్స్ చాలా బావుంది. ప్రిమియర్స్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. సెకండ్ హాఫ్‌లో కొన్ని ఎమోషనల్ సీన్స్‌కి క్లాప్స్ పడడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఆడియన్స్ సపోర్ట్ ఇలానే ఉండాలని కోరుకుటు న్నాను. అందరికీ థాంక్స్ యూ సో మచ్' అన్నారు. డైరెక్టర్ అశ్విన్ రామ్ మాట్లాడుతూ, డార్లింగ్ మేము ఊహించి నట్లే ఆడియన్స్‌కి అద్భుతంగా రీచ్ అయ్యింది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ ఇష్టపడుతు న్నారు. రానున్న రోజుల్లో మరింతగా ఫ్యామిలీ, విమెన్ ఆడియన్స్ డార్లింగ్‌ని ఇష్టపడతారని ఆశిస్తు న్నాం' అన్నారు.


# అందరినీ ఆకట్టుకునే చిత్రం 'ఆయ్'

## థీమ్ సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో అల్లు అరవింద్

ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొం దిన చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటించారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహించారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మించారు. ఇప్పటికే రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఈ చిత్రం నుంచి థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో అల్లు అరవింద్ మాట్లా డుతూ, 'ఆయ్' అని టైటిల్ పడితే ఒక ప్రాంతానికే పరిమితం అవుతుందా? అని అనుకున్నాం. దాని కోసం ఇరవై రకాల వేరియేషన్స్‌లో అనుకున్నాం. కానీ ఫిదా టైటిల్ అన్ని చోట్ల వర్కౌట్ అయింది. కథ బాగుంటే అందరూ ఆదరిస్తారు. ఈ కథను ఒప్పుకున్న నితిన్ గారికి థాంక్స్. 'కథ చాలా సరదాగా ఉంది. కథ హిట్ అయితే అదే హీరోయిజం' అని నితిన్ అన్నారు. ఈస్ట్ గోదావరిలో వర్షంలో తీస్తానని అన్నారు. వర్షం కోసమే కోటిపైనా ఖర్చు పెట్టారు. రషెస్ చూశాను. సినిమా చూస్తే మనం నిజంగానే ఆ ఊర్లోకి వెళ్లి వర్షంలో తడుస్తున్నట్టుగా అనిపిస్తుంది అన్నారు. దర్శకుడు అంజి కె.మణిపుత్ర మాట్లాడుతూ, ఇప్పటి వరకు గోదావరి ప్రాంతాన్ని బేస్ చేసుకుని వచ్చిన చిత్రాలన్నింటిల్లోకెల్లా ది బెస్ట్ చిత్రం అవుతుంది అన్నారు. అంకిత్ కొయ్య మాట్లాడుతూ, 'నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరీ వంటి చిత్రా ల్లోని కామెడీని యూట్యూబ్‌లో చూస్తుంటాం. అలాంటి కోవలోనే ఈ ఆయ్ కూడా వస్తుంది. ఫ్యామిలీ అంతా కలిసి ఎంజాయ్ చేసేలా ఎంతో వినోదాత్మకంగా ఈ చిత్రం ఉంటుంది అన్నారు. అజయ్ అరసాడ మాట్లా డుతూ, ఈ చిత్రానికి మ్యూజిక్ చేసే అవకాశం ఇచ్చిన బన్నీ వాస్‌కి, అల్లు అరవింద్‌కి థ్యాంక్స్ అన్నారు. చైతన్య మాట్లాడుతూ ఈ సినిమాను కొంత చూశాను. చాలా యేళ్ల తర్వాత సినిమాను చూసి బాగా నవ్వాను. ఈ చిత్రాన్ని అంజి బాగా తీశారు. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. లిరిసిస్ట్ సురేష్ బనిశెట్టి మాట్లాడుతూ, రామ్ మిర్యాల రంగనాయకి పాట నేనే రాశాను. అజయ్ అరసాడ ఈ థీమ్ పాటని కూడా నేనే రాశాను. పాటలు ఎంత పెద్ద హిట్ అవుతున్నాయో సినిమాను కూడా అంత పెద్ద హిట్ చేస్తారని ఆశిస్తున్నాను. ఇంత పెద్ద బ్యానర్లో పాటలు రాసే అవకాశం రావడం ఆనందంగా ఉంది అని అన్నారు. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, డైనమిక్, యంగ్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ కలయికలో జీఏ2 పిక్చర్స్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను అందిస్తూ వస్తున్నారు. భలే భలే మగాడివోయ్, గీతా గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వంటి హిట్ చిత్రాలు ఈ బ్యానర్‌లో రూపొందాయి.



# ఆగస్టు 15న 'తంగలాన్' రిలీజ్



చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పిరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్' రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేనరటికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. తంగలాన్ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. తంగలాన్ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందించారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన తంగలాన్ సినిమా ట్రైలర్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే మనకి మనకి లిరికల్ సాంగ్ కూడా ఛాట్ బస్టర్ అయ్యింది. రిలీజ్ చేసిన ప్రతి కంటెంట్‌కు మంచి రెస్పాన్స్ రావడం తంగలాన్ మూవీ మీద ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా చెప్పుకోవచ్చు. తంగలాన్ ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచంలోకి వెళ్లిన అనుభూతిని కలిగించనుంది. నటీనటులు: చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బుదురై తదితరులు.

# 'ఉరుకు పటేల' ఫస్ట్ లుక్ విడుదల




హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులు మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల, ఇప్పుడు మరింతగా ప్రేక్షకులకు దగ్గరయ్యే కథాంశాలతో సినిమాలు చేయటంపై తన దృష్టిని సారిస్తున్నారు. అందులో భాగంగా తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకుల పటేల'తో ఆడియెన్స్‌ను అలరించబోతున్నారు. 'గెట్ ఉరికిఫైడ్' సినిమా ట్యాగ్‌లైన్. మేకర్స్ 'ఉరుకు పటేల' ఫస్ట్‌లుక్‌ను విడుదలైంది. పోస్టర్‌ను గమనిస్తే తేజస్ కంచర్ల పరిగెడుతుంటే అతని వెనుక కత్తిని ఎవరో విసిరేసినట్లు కనిపిస్తుంది. మరోవైపు మంగళసూత్రం, పోస్టల్ బ్యాలెట్ పేపర్, పాల క్యాన్ అన్నీ కనిపిస్తున్నాయి. ఇది గ్రామీణ నేపథ్యంలో భావోద్వేగాల ప్రధానంగా సాగే చిత్రమని తెలుస్తోంది. ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తి పెంపొదించేలా ఉంది. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాలభాను ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సన్నీ కూరపాటి సినిమా టోగ్రఫీ అంది స్తోన్న ఈ సినిమాకు ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఇప్పటికే సినిమా చిత్రీకరణ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేస్తామని చిత్రయూనిట్ తెలియజేసింది.

## శృతి రెడ్డి నయా లుక్



# 'రాబిన్‌హుడ్' ఫస్ట్ లుక్

హీరో నితిన్ యూనిక్ యాక్షన్, హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ 'రాబిన్‌హుడ్'. శ్రీలీలా హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషిస్తున్నారు. రాజేంద్రప్రసాద్ బర్త్‌డే సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా బర్త్‌డే విషెస్ అందిస్తూ రాబిన్‌హుడ్‌లో ఆయన ఫస్ట్ లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్ ఏజెంట్ జాన్ స్నో అకా జనార్ధన్ సున్నిపెంటగా ఆయన క్యారెక్టర్‌ని పరిచయం చేశారు. ఏజెంట్ గెటప్‌లో ఆయన కనిపించడం చాలా ఇంట్రస్టింగ్‌గా ఉంది. ఇందులో ఆయన క్యారెక్టర్ చాలా క్రూసియల్ అండ్ ఎంటర్ టైనింగ్‌గా ఉండబోతోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. సాయి శ్రీరామ్ డివోపిగా పనిచేస్తున్నారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. ప్రవీణ్ పూడి ఎడిటర్, రామ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. రాబిడ్‌హుడ్ క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 20న విడుదల కానుంది. నటీనటులు: నితిన్, శ్రీలీల, రాజేంద్రప్రసాద్, వెన్నెల కిషోర్ తదితరులు.




# 'యావరేజ్ స్టూడెంట్ నాని' 'సారా సారా' సాంగ్

టాలీవుడ్‌లో ట్రెండ్ మారింది. ఆడియెన్స్ టేస్ట్‌కు తగ్గట్టుగా సినిమాలు వస్తున్నాయి. పెద్ద హీరోల చిత్రాలను కూడా ప్రేక్షకులు తిరస్కరిస్తున్నారు. కంటెంట్ ఉంటే చిన్న చిత్రాలను నెత్తిన పెట్టుకుంటున్నారు. అందుకే టాలీవుడ్ మేకర్లు కొత్త కథలు, కాన్సెప్టుల మీద ఫోకస్ పెడుతున్నారు. ఈ క్రమంలోనే దర్శకులు హీరోలుగా, హీరోలు దర్శక రచయితలుగా మారుతున్నారు. మెరిసే మెరిసే చిత్రంతో పవన్ కుమార్ కొత్తూరి దర్శకుడిగా విజయాన్ని అందుకు న్నారు. ఇప్పుడు ఈ దర్శకుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'యావరేజ్ స్టూడెంట్ నాని' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన కాన్సెప్ట్ పోస్టర్, మోషన్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఇలా అన్నీ కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ కూల్ అప్‌డేట్‌ను ఇచ్చారు. బయట ఉన్న కూల్ వెదర్‌కు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా, హాయినిచ్చేలా సాగే ఓ మెలోడీ పాటను వదిలారు. సారా సారా అంటూ సాగే ఈ పాటను శివకృష్ణచారి ఎర్రోజు రచించగా, పద్మలత, అనుదీప్ దేవ్ ఆలపించారు. కార్తిక్ బి కొడకండ్ల ఇచ్చిన బాణీ ఎంతో వినసొంపుగా ఉంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమాలో స్నేహ మాలవ్య, సాహిబా భాసిన్, వివియ సంత్‌లు హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి సజీష్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫీని నిర్వహించగా, కార్తిక్ బి కొడకండ్ల సంగీతం అందించారు. ఉద్ధవ్ ఎస్ బి ఈ చిత్రానికి ఎడిటర్‌గా పనిచేశారు. తారాగణం: పవన్ కుమార్ కొత్తూరి, స్నేహ మాలవ్య, సాహిబా భాసిన్, వివియా సంత్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, ఖలేజా గిరి తదితరులు.



సాంకేతిక సిబ్బంది: రచయిత, దర్శకుడు: పవన్ కుమార్ కొత్తూరి, నిర్మాతలు: పవన్ కుమార్ కొత్తూరి, బిషాలి గోయెల్, సంగీతం: కార్తిక్ బి కొడకండ్ల, డిఓపి: సజీష్ రాజేంద్రన్, ఎడిటర్: ఉద్ధవ్ ఎస్‌బి, సాంగ్స్ కొరియోగ్రఫీ: రాజ్ పైడి మాస్టర్, ఫైట్స్: నందు, పిఆర్ఓ: ఎస్ ఆర్ ప్రమోషన్స్.

# అక్టోబర్ 31న 'మెకానిక్ రాకీ'



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో విశ్వక్ సేన్ తన అప్ కమింగ్ మూవీలో 'మెకానిక్ రాకీ'గా అలరించబోతున్నారు. నూతన దర్శకుడు రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత రామ్ తాళ్లూరి నిర్మించారు. హై బడ్జెట్‌తో భారీ కాన్వాస్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విశ్వక్‌సేన్ సరసన మీనాక్షిచౌదరి హీరోయిన్ నటిస్తోంది. మెకానిక్ రాకీ చిత్రాన్ని అక్టోబర్ 31న దీపావళి సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. రిలీజ్ డేట్‌పోస్టర్ విశ్వక్‌సేన్ గన్, రెంచ్‌ను పట్టుకుని బాడ్‌యాస్ అవతార్‌లో కనిపించారు. మెకానిక్ తన క్యారెక్టర్ ప్రజెంట్ చేస్తూ, పోస్టర్‌లో ఓల్డ్‌కార్స్ కూడా వున్నాయి. కామెడీ, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రంలో టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు. మనోజ్ కటసాని డీవోపీ, అన్వర్‌అలీ ఎడిటర్, క్రాంతిప్రియం ప్రొడక్షన్ డిజైనర్. సత్యం రాజేష్, విద్యాసాగర్ జె ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్స్. నటీనటులు: విశ్వక్‌సేన్, మీనాక్షిచౌదరి, నరేష్, వైవాహర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘురామ్.
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: రవితేజ ముళ్లపూడి, నిర్మాత: రామ్‌తాళ్లూరి, ప్రొడక్షన్ బ్యానర్: ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం: జేక్స్ బిజోయ్, డీవోపీ: మనోజ్ కటసాని, ప్రొడక్షన్ డిజైనర్: క్రాంతి ప్రియం, ఎడిటర్: అన్వర్ అలీ: ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: సత్యంరాజేష్, విద్యాసాగర్ జె, కాస్ట్యూమ్ డిజైనర్: కళ్యాణి, ప్రీతమ్ జుక్కర్ తదితరులు.

# ఘర్షణల కట్టడికి బంగ్లాదేశ్‌లో కర్ఫ్యూ

### 1000మందికి పైగా భారత్‌కు విద్యార్థులు రాక

### నేపాల్, భూటాన్ విద్యార్థులకూ భారత్ బాసట


### చిట్టగాంగ్, ఢాకా ఎయిర్‌పోర్టులు మీదుగా విద్యార్థుల ప్రయాణం

### అంతర్జాతీయ సరిహద్దు నుంచి కూడా భారత్‌లోకి ప్రవేశించే వెసులుబాటు



**ఢాకా, జులై 20:** యూనివర్సిటీల్లో రిజర్వేషన్లపై జరుగుతున్న ఘర్షణలు తీవ్రస్థాయికి చేరి హింసగా మారడంతో భారత్‌కు చెందిన సుమారు వెయ్యిమంది విద్యార్థులు వెనక్కి వచ్చేస్తున్నారు. మరో 200 మంది విద్యార్థులు ఇప్పటికే విమానసర్వీసుల్లో ఢాకా, చిట్టగాంగ్ ఎయిర్‌పోర్టుల మీదుగా ఢిల్లీకి చేరుకున్నారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయం సుమారు 4వేల మంది విద్యార్థులతో టచ్‌లో ఉంది. అలాగే బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి వచ్చే అంతర్జాతీయ సరిహద్దు మీదుగా విద్యార్థులు వచ్చేందుకు ఇరుదేశాల ప్రభుత్వాలు స్వేఛ్ఛా వసతులు కల్పిస్తున్నాయి. విదేశాంగశాఖ ఇప్పటికే పౌరవిమానయానశాఖ, ఇమ్మిగ్రేషన్, ఓడరేవులు, బిఎస్ఎఫ్ వంటి విభాగాలతో సంప్రదింపులు జరుపుతూ విద్యార్థులు స్వేఛ్ఛగా భారత్‌లోకి వచ్చేందుకు వీలు కల్పిస్తోంది. ఇప్పటివరకూ 778మంది రాగా మరో 200 మంది విమానసర్వీసులద్వారా వచ్చేసారు. మరో 4వేల మంది విద్యార్థులు ఇప్పటికీ బంగ్లాదేశ్‌లోని వివిధ యూనివర్సిటీల్లో చదువుతున్నారు. నేపాల్, భూటాన్ నుంచి వెళ్లిన విద్యార్థులకు కూడా భారత్ సహాయ సహకారాలు అందిస్తోంది. అనేకమంది ముందుగానే ఎయిర్ టికెట్లు బుక్‌చేసుకున్నారు. అయితే కర్ఫ్యూ కారణంగా వారు ఎయిర్‌పోర్టులకు రాలేకపోయారు. అనేక విమానసర్వీసులు కూడా రద్దయ్యాయి. ఇప్పటికీ అనేకమంది విద్యార్థులు హాస్టళ్లకే పరిమితమై ఉన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలగలేదని ప్రభుత్వం ప్రకటించింది. ఢాకాలోని భారత హైకమిషన్ అధికారులు కూడా ఆదేశ పౌరవిమానయానశాఖ అధికారులతోను, వాణిజ్య ఎయిర్‌లైన్ సంస్థలతోను సంప్రదింపులు జరుపుతున్నారు. నిరంతరాయంగా విమానసర్వీసులు ఏర్పాటు చేయాలని కోరారు. ఢాకా, చిట్టగాంగ్ ఎయిర్‌పోర్టులనుంచి మరిన్ని సర్వీసులు నడిపించాలని విమానసంస్థలకు ఆదేశాలు వెళ్లాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటా వ్యవస్థపై విద్యార్థుల్లో ఆందోళన పెరిగింది. ప్రభుత్వ సానుకూల వర్గం వ్యతిరేకవర్గాలు బాహాబాహీకి దిగాయి. రానురాను హింసపెట్రేగిపోయి జాతీయ స్థాయిలో బంద్‌లు ప్రదర్శనలకు దారితీసింది. యూనివర్సిటీల్లోనే ఈపరిస్థితి అత్యంత ఎక్కువగా ఉంది. అశాంతి కారణంగానే వర్సిటీలన్నింటినీ మూసివేసారు. బంగ్లాదేశ్ విముక్తిపోరాటంలో పాల్గొన్న యోధుల కుటుంబాలకు 30శాతం ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు.

అయితే ఈస్కీం కేవలం ప్రధాన మంత్రి షేక్ హసీనా ఆవామి లీగ్‌పార్టీకి మాత్రమే మేలు చేస్తుందని, మెరిట్ ఆధారిత వ్యవస్థను కల్పించాలని వారు డిమాండ్‌చేస్తున్నారు. రాను రాను పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చివరకు సైన్యం రంగంలోకి దిగింది. ప్రభుత్వ కర్ఫ్యూను ఉల్లంఘించినవారిపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ వారంలో జరిగిన అల్లర్లలో కనీసం 115 మంది చనిపోయినట్లు తేలింది. ఈ సమస్య ప్రధాని హసీనా ప్రభుత్వానికి సవాల్‌గా పరిణమించింది. దేశవ్యాప్తంగా సైన్యం రంగంలోకి దిగింది. ఆదివారం ఉదయం పది గంటల వరకూ కర్ఫ్యూ అమలులో ఉంటుందని ఆర్మీ ప్రతినిధి షాదత్ హుస్సేన్ వెల్లడించారు.



# 22న పార్లమెంటులో ఆర్థిక సర్వే

**న్యూఢిల్లీ,జులై 20:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక సర్వేను ఈనెల 22వ తేదీనే లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆ మరుసటిరోజు 23వ తేదీ కేంద్ర సమగ్ర బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ తీరుతెన్నులు, భవిష్యత్ సవాళ్లు వంటివి ఈ సర్వేలో పొందుపరుస్తారు. ప్రధాన ఆర్థికసలహాదారు వి అనంత నాగేశ్వరన్ అధ్యక్షతన ఒక ప్రత్యేక టీమ్ ఈఆర్థికసర్వేను రూపొందిస్తుంది. ఆర్థికసర్వే పూర్తి గణాంక సమాచారం అందుబాటులోకి తెస్తుంది. ఆర్థిక వ్యవస్థలో కీలకంగా ఉన్న అనేక రంగాలకు సంబంధించిన డేటా ఉంటుంది. అలాగే ఉపాధి కల్పన, జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణం, బడ్జెట్‌లోటు కూడా కనిపిస్తాయి. భారత్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా కొనసా గుతోంది. ఐఎంఎఫ్ భారత్ ఆర్థికవృద్ధి అంచనాలను 2025లతో ఏడు శాతానికి పెంచిన తరుణంలో ఆర్థికసర్వే విడుదల వుతోంది. ఆర్థికవృద్ధి అంచనాలు రివైజ్ అయ్యాయి. ఏడుశాతంగా ఉన్నట్లు ఐఎంఎఫ్ వెల్లడించింది. ప్రైవేటు వినియోగం ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో మరింతగా ఉండటంతోనే ఆర్థికవృద్ధి పెరుగుతుందని అంచనావేసారు. జూన్‌లో రిజర్వు బ్యాంకు 7.2 నుంచి ఏడుశాతం వృద్ధి ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. క్రమేపీ ఈ వృద్ధి పెరిగి ఎనిమిదిశాతానికి చేరుతుందని అంచనావేసారు. జిఎస్టీ వంటి నిర్మాణాత్మక సంస్కరణలవల్లనే ఆర్థికవృద్ధిపెరుగుతుందని వెల్లడించింది. గడచిన మూడేళ్లుగా సగటు ఆర్థిక వృద్ధిని పరిశీలిస్తే 8.3శాతంగా ఉందని తేలింది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 7.2శాతం ఉంటుందని ఆర్బీఐ గవర్నర్‌శక్తికాంతదాస్ పేర్కొన్నారు. గత ఏడాదిలో భారత్ ఆర్థిక వనయవస్థ ప్రపంచ వృద్ధిలో 18.5శాతం వాటాతో ఉందని ఇదొక గొప్ప విజయమని ఆయన అన్నారు.

# డిఎంకే మంత్రులందరూ డిప్యూటీ సీఎంలే!

### ఉదయనిధి స్టాలిన్ జోకులు



**చెన్నై, జులై 20:** తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కుమారుడు కేబినెట్‌మంత్రి కూడా అయిన యువజన విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ ఉపముఖ్యమంత్రిగా పదోన్నతి పొందుతున్నారన్న ఊహాగానాలపై ఆయన శనివారం విచిత్రంగా స్పందించారు. డిఎంకె ప్రభుత్వంలోని మంత్రులంతా డిప్యూటీ సిఎంలే అనినవ్వుతూ చెప్పారు. గతంలోకూడా తాను ఇదే చెప్పానని పోస్ట్ ఏది ఇచ్చినా తనకు అన్నింటికంటే యువజన విభాగం కార్యదర్శి పదవే చాలా ఇష్టమైన పదవి అని వివరించారు. డిఎంకె ప్రస్తుత టార్గెట్ 2026 ఎన్నికల్లో తిరిగి గెలవడమేనని ఉదయనిధి స్టాలిన్ చెప్పారు. గత ఎన్నికల తరహాలోనే తామంతా ఈ సారి కూడా కష్టపడి పనిచేస్తామని గెలిచి తీరుతామని ధీమా వ్యక్తంచేసారు. ఎవరితో పొత్తులు పెట్టుకున్నా తమ నేతలు గెలుస్తారని తమ ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ తిరిగి తమిళనాడు సీఎం అవుతారని కచ్చితంగా 2026లో గెలుపు డిఎంకేదేనని ఉదయనిధి అన్నారు. సోషల్‌మీడియాలో యువజన కార్యకర్తలు ప్రతిరోజూ ఉదయం సాయంత్రం పదేసి నిమిషాల చొప్పున కేటాయించాలని కోరారు.

# ప్రధాని మోడీకి ఎలాన్ మస్క్ అభినందనలు

### 'ఎక్స్'లో పదికోట్ల ఫాలోవర్ల మార్కు దాటిన ప్రధాని మోడీ



**న్యూయార్క్, జులై 20:** ప్రపంచ వ్యాప్తంగా విశేష ప్రాచుర్యం పొందిన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లుకలిగిన ప్రపంచ నేతగా రికార్డు సాధించిన ప్రధానిమోడీకి టెస్లా అధినేత, ఎక్స్ అధినేత ఎలాన్‌మస్క్ శుభాకాంక్షలు తెలిపారు. అత్యధిక ఫాలోవర్లతో ఉన్న ప్రధాని మోడీకి కంగ్రాట్స్ అంటూ ట్వీట్‌చేసారు. ఈనెల 14న ఎక్స్‌లో మోడీ ఫాలోవర్ల సంఖ్య పదికోట్లు దాటింది. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. దీనితో ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన జాబితాల్లో అగ్రస్థానంలో నిలిచారు. గ్లోబల్ సెలబ్రిటీలైన టేలర్ స్విఫ్ట్‌కు 95.3 మిలియన్ ఫాలోవర్లు ఉండగా లేడీ గాగాకు 83.1 మిలియన్లు, కిమ్ కర్దాషియన్‌కు 75.2 మిలియన్లమంది ఫాలోవర్లు ఉన్నారు. ఇక రాజకీయ నేతల్లో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు 38.1 మిలియన్లమంది ఫాలోవర్లు ఉండగా దుబాయ్‌కి చెందిన షేక్ మహ్మద్‌కు 11.2 మిలియన్ల మంది ఫాలోవర్లున్నారు. అలాగే పోప్ ఫ్రాన్సిస్‌కు 18.5మిలియన్ల మంది, క్రికెటర్ విరాట్‌కోహ్లీకి 64.1 మిలియన్లు, బ్రెజిల్ ఫుట్‌బాల్ స్టార్ నేమార్ జూనియర్‌కు 63.6 మిలియన్లు,బాస్కెట్ బాల్ దిగ్గజం లెబ్రాన్ జేమ్స్‌కు 52.9 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఢిల్లీముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు 2.75 కోట్లమంది, కాంగ్రెస్‌నేత రాహుల్ గాంధీకి 2.64 కోట్లమంది చొప్పున ఫాలోవర్లు ఉన్నట్లు ఎక్స్ తన సర్వేలో వెల్లడించింది.

# రోజుకు రూ.66,903 కోట్ల యుపిఐ లావాదేవీలు

### ఏటికేడాది పెరుగుతున్న యుపిఐ చెల్లింపుల వ్యవస్థ




**న్యూఢిల్లీ,జులై 20:** యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వచ్చిన తర్వాత దేశంలో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ ఏటికేడాది పెరుగుతూ వస్తోంది. కొత్తగా ప్రతి నెలా 60 లక్షలమంది యూజర్లు యుపిఐ పరిధిలోకి వస్తున్నారు. రూపే క్రెడిట్‌కార్డుతో యుపిఐ చెల్లింపుల వ్యవస్థ ప్రారంభించడంతో విదేశీ చెల్లింపులు సైతం జరుగుతుండటంతో యూజర్ల సంఖ్య భారీఎత్తున పెరిగింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డేటా ప్రకారం యుపిఐ ప్లాట్‌ఫామ్‌పై చెల్లింపులు 49శాతం ఏటికేడాది పెరిగాయి. 13.9 బిలియన్‌లావాదేవీలు జరిగినట్లు తేలింది. లావాదేవీల విలువ కూడా 36 శాతంపెరిగి 20.1 లక్షలకోట్లరూపాయలుగా ఉన్నట్లు ఎన్పీసిఐ వెల్లడించింది. సగటున రోజువారి లావాదేవీలు 463 మిలియన్లుగా ఉన్నాయి. రోజువారి లావాదేవీల సగటు మొత్తం కూడా 66,903 కోట్లుగా ఉంది. ఎన్పీసిఐ చీఫ్ ఆపరేటింగ్ అధికారి ప్రవీణా రాయ్ గణాంకాలను చూస్తే రూపే క్రెడిట్‌కార్డులు పదిశాతం పెరిగాయి. మూడేళ్లక్రితం కేవలం ఒకటిశాతం మాత్రమే ఉంటే ఇపుడు ఆసంఖ్య పదిశాతానికి పెరిగింది. ప్రతినెలలోను యుపిఐ సగటున 3నుంచి ఆరు మిలియన్ల యూజర్లు వచ్చి చేరుతున్నారని రాయ్ వివరించారు. యుఎఇ కేంద్రంగా ఉన్న అల్‌మాయా సూపర్ మార్కెట కూడా యుపిఐ చెల్లింపులు అనుమతిస్తామని ప్రకటించింది. ఎన్పీసిఐ స్వతంత్ర డైరెక్టర్ అజయ్ కుమార్ చౌదరి మాట్లాడుతూ ఈఫిల్ టవర్ వద్దకూడా ఉందని, ప్యారిస్ ఒలింపిక్స్ జరుగుతున్నందున గలేరీస్ లాఫాయెట్టి ఫ్లాగ్‌షిప్ స్టోర్‌లో కూడాయుపిఐ చెల్లింపులు అనుమతిస్తున్నారని వెల్లడించారు. మధ్యప్రాచ్యంలోని మరికొన్ని దేశాల్లోకూడా యుపిఐ పట్ల మక్కువ చూపిస్తున్నారు. ఆయా దేశాల ప్రభుత్వాలతో భారత్‌సైతం ఒప్పందాలుచేసుకుంటోంది. రానున్న రోజుల్లో సగటున రోజుకు వందకోట్ల యుపిఐ లావాదేవీలు జరుగుతాయనిచౌదరి అంచనా వేసారు. డిజిటల్ ఆర్థికవ్యవస్థవైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, యువత, టెక్ రంగ జనాభా కూడా ఇపుడు ఫిన్‌టెక్ డిజిటల్ సెక్టార్‌వైపే అడుగులు వేస్తుండటంతో యుపిఐ చెల్లింపులు భారీ ఎత్తున పెరుగుతున్నాయి.

# 'ఉగ్ర' కట్టడికి 500 మంది పారాకమాండోలు



**న్యూఢిల్లీ,జులై 20:** జమ్ముకాశ్మీర్‌లో జవాన్లపై జరుగుతున్న ఉగ్రదాడులు ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ దాడుల్లో సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. జమ్ము, రాజౌరి, పూంఛ్, రియాసి, కథువా జిల్లాలు ఉగ్రవాదులకు కేంద్రాలుగా మారుతుండటంతో భద్రతా దళాలు గాలింపు చర్యలు ముమ్మరంచేసాయి. జమ్ములో శిక్షణపొందిన పాకిస్తానీ ఉగ్రవాదుల చొరబాటు దృష్ట్యా భారత సైన్యం ఆ ప్రాంతంలో భారీగా మొహరించి సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఉగ్రవాదులను వేటాడేందుకు దాదాపు 500 మంది పారా స్పెషల్‌ఫోర్సెస్ కమాండోలను ఆప్రాంతంలో మొహరించినట్లు రక్షణవర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కూడా తమ చర్యలను వేగవంతంచేసాయి. ఉగ్రవాదులకు మద్దతిచ్చేవారిపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లుగా అధికారులు వెల్లడించారు. పాకిస్థాన్ దురాక్రమణలను ఎదుర్కోవడానికి ఇప్పటికే నాలుగువేలమంది భద్రతా దళాలను మొహరించామని అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉండగా ఉగ్రవ్యతిరేక ఆపరేషన్లలో భాగంగా భద్రతా దళాల సంసిద్ధతను సమీక్షిం చేందుకు ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది జమ్ముకశ్మీర్‌లో పర్యటిస్తున్నారు. జమ్ములో ఇటీవలజరిగిన దాడుల్లో ఉగ్రవాదులు గెరిల్లా యుద్ధ వ్యూహాలు వారివద్ద ఉన్న అత్యాధునిక ఆయుధాలను బట్టి వారు సాధారణ ఉగ్రవాదులు కాదని అధికారులు అన్నారు. వారిలో కచ్చితంగా కొందరు మాజీ పాక్ ఆర్మీ సైనికుల హస్తం ఉండొచ్చని ఇంటెలిజెన్స్ అధికారులు అనుమానిస్తున్నారు. మాజీ డిజిపి డాక్టర్‌ఎస్పీ వైద్‌మాట్లాడుతూ జమ్ములో ప్రస్తుతపరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఈ సమయంలో తక్షణం చర్యలు అవసరమనికొందరు పాకిస్థాన్ ఆర్మీ మాజీ సైనికులు స్థానిక ఉగ్రవాద గ్రూపులకు మార్గనిర్దేశం చేస్తున్నారని సమాచారం ఉందన్నారు. గతవారంలోనే జమ్ముకాశ్మీంలోని దోడా జిల్లాలో ఉగ్రవాదులు భద్రతా బల గాలకు మధ్య జరిగిన కాల్పుల్లో ఓ అధికారి సహా నలుగురు ఆర్మీసైనికులు అమరులయ్యారు. మరి కొందరు పోలీసులు గాయపడ్డారు.




## వీధికుక్కల నియంత్రణకు ఏడుగురు ఐఎఎస్‌లతో కమిటీ

**భోపాల్, జులై 20:** వీధికుక్కల బెడదను తగ్గించేందుకు మధ్యప్రదేశ్‌ప్రభుత్వం ఏడుగురు సీనియర్ ఐఎఎస్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కుక్కల బెడద కేవలం వీధులు నివాసప్రాంతాల్లోనే కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రదేశాల్లో ఎక్కువగా ఉండటంతో సాధారణ పరిపాలనాశాఖ ఈమేరకు ఉత్తర్వులు జారీచేసింది. ఈ కమిటీలో ఐఎఎస్ అధికారులతోపాటు మొత్తం 15మంది సభ్యులు ఉన్నారు. రాష్ట్రంలో సంవత్సర కాలంలో 21వేల కుక్కకాటుకేసులు నమోదవుతున్నాయి. ఆసుపత్రులు అందించిన సమాచారంప్రకారం 2022లో 8124 కేసులు నమోదుకాగా వాటిసంఖ్య 2023 నాటికి రెండురెట్లు అధికంగా పెరిగి 16,387కి పెరిగింది. ఒక్కభోపాల్‌లోనే రోజుకు సగటున 55 కేసులునమోదవుతున్నాయి. దీనిపై ప్రభుత్వం కమిటీ వేయడాన్ని విపక్షం విమర్శించింది. ఇది ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తిచూపుతున్నదని విపక్షం పేర్కొంది. అయితే జంతు సంరక్షణ సంస్థలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాయి. ఉన్నతాధికారులు మంచి నిర్ణయాలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాయి. ఇదే విషయంపై రాష్ట్ర పశుసంవర్థకశాఖమంత్రి లఖన్‌పటేల్ మాట్లాడుతూ సమాచారాన్ని క్షుణ్ణంగాపరిశీలించాకనే ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రజల ప్రాణాలు రక్షించడమే మా బాధ్యత అందుకే ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

# అధికమరణాల నివేదికపై కేంద్రం ధ్వజం

### అధ్యయన నివేదిక తప్పు అన్న ఆరోగ్యశాఖ




**న్యూఢిల్లీ,జులై 20:** నాలుగేళ్లక్రితం యావత్‌ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ మహమ్మారి కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. భారత్‌లోనూ ఈ వైరస్ కారణంగా 5.3 లక్షలమంది మృతిచెందారు. అయితే కొవిడ్ సమయంలో భారత్‌లో మరణాలసంఖ్య నివేదించిన దానికన్నా చాలా ఎక్కువగా ఉన్నట్లు ఒక అంతర్జాతీయ అధ్యయనం తాజాగా వెల్లడించింది. 2020లో 11.9 లక్షల అధికమరణాలు చోటు చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ అధ్యయనంపై కేంద్ర ఆరోగ్యశాఖ తీవ్రంగా మండిపడింది. ఇది తప్పుదోవ పట్టించే నివేదిక అని కొట్టిపారేసింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సహా పలు విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధకులు ఈ అధ్యయనం నిర్వహించారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5ను విశ్లేషించి భారత్‌లో కరోనా విజృంభణ సమయంలో అత్యధిక మరణాలు చోటు చేసుకున్నట్లు నివేదికలో వెల్లడించారు. కొన్ని మీడియా కథనాలు ఈ అధ్యయనం ప్రచురించడంతో కేంద్రారోగ్య మంత్రిత్వశాఖ దీన్ని ఖండిస్తూ ప్రకటన విడుదలచేసింది. ఆ అధ్యయనంచేసిన అంచనాలు తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయని లోపభూయిష్టమైన పద్దతిలో వారు చేసిన అధ్యయనం ఆమోదయోగ్యం కాదని ప్రకటించింది. జాతీయ కుటుంబ ఆరోగ్య ర్వే నుంచి సేకరించిన సమాచారం మొత్తం దేశానికి ఆపాదిం చలేమని, అంతేకాక దేశంలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ అత్యంత విశ్వసనీయమైనదని వెల్లడించింది. దేశంలో 99శాతం మరణాలు ఇందులో రికార్డు అవుతాయని దీనిప్రకారం 2019తో పోలిస్తే 2020లో మరణాలు 4.74 లక్షలుపెరిగాయి. అంతకుముందు రెండేళ్లలోను అంటే 2018లో 4.86 లక్షలు, 2019లో 6.90 లక్షలు పెరిగినట్లు తేలింది. మరణాల్లో ఇలాంటి అత్యధిక పెరుగుదల నమోదయిందని, అయితే అధికంగా నమోదయిన మరణాలన్నింటికీ కొవిడ్‌మహమ్మారి కారణమని చెప్పలేమని, ఇతరత్రా ఆరోగ్య సమస్యలూ ఉంటాయని ఆరోగ్యశాఖ వెల్లడించింది.



## రష్యాతో యుద్ధాన్ని ముగిస్తా

### జెలెన్‌స్కీకి ట్రంప్ హామీ

**వాషింగ్టన్, జులై 20 :** చర్చల ద్వారా రష్యాతో జరు గుతున్న ఘర్షణ ఆగేలా చూస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి డొనాల్డ్ ట్రంప్ భరోసా ఇచ్చారు. తమ మధ్య మంచి సంభాషణ జరిగిందని వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'జెలెన్‌స్కీ, నేను ఫోన్‌లో మాట్లాడుకున్నాం. రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సు విజయవంతమైనందుకు ఆయన నాకు అభినందనలు తెలిపారు. అలాగే నాపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు' అని తెలిపారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే జనవరిలో అధికారం చేపట్టక ముందే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ వెల్లడించారు. 2022లో తాను అధికారంలో ఉండి ఉంటే, అసలు ఈయుద్ధం జరిగేది కాదన్నారు. చర్చల ద్వారా యుద్ధాలను ముగించి, శాంతిని తీసుకువస్తానని తెలిపారు. జెలెన్‌స్కీ కూడా ఈ ఫోన్‌కాల్ గురించి పోస్టు పెట్టారు. రష్యా ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా అందిస్తోన్న సహకారంపై కృతజ్ఞతతో ఉంటా మన్నారు. అయితే తమ నగరాలపై రష్యా దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. శాంతి చర్చలకు తాము సుముఖంగా ఉన్నామని తెలిపారు.

### చైనాలో ఆకస్మిక వరదలు..

# వంతెన కూలి 11 మంది మృతి

**బీజింగ్, జులై 20:** ఆకస్మిక వరదల కారణంగా హైవేపై ఉన్న వంతెన కూలిన ఘటన చైనాలోని షాంగ్సీ ప్రావిన్స్‌లో చోటుచేసుకుంది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం ఇటీవల కురుస్తున్న ఆకస్మిక వర్షాలు, వరదల కారణంగా షాంగ్లూ నగరంలోని ఝుషుయ్ కౌంటీలోని హైవేపై ఉన్న వంతెన శుక్రవారం కూలిపో యింది. వంతెన పాక్షికంగా కూలిపోవడంతో దానిపై ప్రయాణిస్తున్న 11 మంది మరణిం చినట్లుగా శనివారం అధికారులు పేర్కొన్నారు. కాగా, మరికొంత మందికి తీవ్ర గాయాల య్యాయి. వంతెన కింద ఉన్న నదిలో గల్లంతైన వారిని కనుగొనడానికి 736 మంది రెస్క్యూ సిబ్బంది, 76 వాహనాలు, 18 పడవలు, 32 డ్రోన్‌లను ఏర్పాటు చేసినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు నదిలో పడిన ఐదు వాహనాలను రెస్క్యూ బృందాలు స్వాధీనం చేసుకున్నాయని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని శనివారం అధికారులు పేర్కొన్నారు.




# హర్యానా ఎన్నికల కోసం ఆప్ కేజ్రీవాల్ గ్యారంటీలు!




**పంచకుల(హర్యానా), జులై 20:** ఉచిత హామీలతో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలప్రచారానికి ఆమ్ ఆద్మీ పార్టీ శనివారం శ్రీకారంచుట్టింది. ఉచిత విద్యుత్, 24 గంటల నిరంతర విద్యుత్, ఉచిత వైద్యచికిత్స, ఉచిత విద్య మహిళలకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రతినెలా ప్రోత్సాహకాలు, యువకులందరికీ ఉద్యోగం వంటి ఐదు హామీలనుప్రకటించింది. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ తరపున ఆయన భార్య సునీత కేజ్రీవాల్ ఢిల్లీ సీఎం గ్యారంటీస్ పేరుతో ముందస్తుప్రచారాన్ని ప్రారంభించారు. మనీలాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌జైలులో ఉండటంతో హర్యానాలో పార్టీ గెలుపు బాధ్యతను సునీత తీసుకున్నారు. పంచకుల టౌన్ హాలులో జరిగిన కార్యక్రమంలో కేజ్రీవాల్ గ్యారంటీలను ఆమె ప్రకటించారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆప్ జాతీయ ప్రధాన కార్యదర్శి సందీప్ పాఠక్, రాజ్య సభ ఎంపి సంజయ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు. కాగా హర్యానాలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు ఒంటరిగానే పోటీచేస్తామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. జులై 20వతేదీ అరవింద్‌కేజ్రీవాల్ ఆప్ ప్రవేశపెడుతున్న కేజ్రీవాల్ గ్యారంటీలనుప్రకటిస్తామన్నారు. ఈ ఏడాది చివరిలో హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగాల్సి ఉంది.

# నీట్ యుజి ఫలితాలు విడుదల




**న్యూఢిల్లీ, జులై 20:** నీట్ యూజి 2024 పరీక్షలో పేపర్ లీకేజి, అవకతవకల వ్యవహారంపై దుమారం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా నీట్ యూసి ఫలితాలు జాతీయ పరీక్షల సంస్థ శనివారం వెల్లడించింది. ఫలితాలను వెల్లడించేటప్పుడు విద్యార్థుల గుర్తింపు బహిర్గతం కాకుండా జాగ్రత్త పడింది. నీట్‌యూజి పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన 40కిపైగా పిటిషన్లపై ఇటీవల భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వైచంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాలను శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోగా విడుదల చేయాలని ఎన్టీఏను ఆదేశించింది. మిగతా కేంద్రాలతో పోలిస్తే అనుమానిత పరీక్ష కేంద్రాల్లో రాసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చాయా లేదా అని తెలుసుకోవడానికే ఈ జాబితాను కోరుతున్నామని తెలిపింది. ఫలితాలను ఎన్టీఏ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని, అయితే విద్యార్థుల గుర్తింపు బయటపకుండా చూడాలని సూచించింది. ఈ క్రమంలోనే ఎన్టీఏ నేడు ఫలితాలను విడుదల చేసింది. ఈ వ్యవహారంపై జులై 22న ధర్మాసనం తదుపరి విచారణ చేపట్టనుంది. ఈ యేడాది మే 5న నీట్‌యూజీ పరీక్ష జరిగింది. 571 నగరాల్లోని 4,750 సెంటర్లలో నిర్వహించిన ఈ పరీక్షకు 24లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇందులో 14 కేంద్రాలు విదేశాల్లో ఉన్నాయి.

# యూపిఎస్సీ ఛైర్మన్ అనూహ్య రాజీనామా!



**న్యూఢిల్లీ, జులై 20:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ మనోజ్ సోని తన పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారి వర్గాలు వెల్లడించాయి. గతేడాది ఏప్రిల్ నెలలోనే బాధ్యతలు చేపట్టిన ఆయన ఇంకా అయిదేళ్ల పదవీ కాలం ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేయడం గమనార్హం. ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారి పూజాఖేద్కర్ వివాదం వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ వివాదంతో మనోజ్ సోనీ రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు పదిహేను రోజుల క్రితమే ఆయన తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించినట్లు పేర్కొన్నాయి. అయితే దీన్ని ఇంకా ఆమోదించలేదని సదరు వర్గాలు తెలిపాయి. 2017లో యూపిఎస్సీ కమిషన్‌లో సభ్యుడిగా చేరి గతేడాది మే నెలలోఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. 2029 మే 15 వరకు ఆయన పదవీకాలం ఉంది. అయితే ఛైర్మన్ పదవి చేపట్టడానికి ఆయన ముందునుంచి సుముఖంగా లేరని సమాచారం. తనను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని గతంలోనే ఓ సారి అభ్యర్థించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇకపై ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించాలని సోనీ కోరుకుంటున్నట్లు తెలిపాయి. యూపిఎస్సీ ఛైర్మన్ పదవికిముందు ఆయన గుజరాత్‌లోని డా.బాబా సాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీలో వరుసగా రెండుసార్లు విసిగా సేవ లందించారు. అఖిలభారత సర్వీసులైన ఐఎఎస్, ఐఎఫ్ఎస్, ఐపిఎస్ తదితర ఉద్యోగులను ఎంపిక చేసేందుకు యూపిఎస్సీ ఏటా సివిల్స్ సర్వీసెస్ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షతోనే ఐఎఎస్‌కు ఎంపికైన ప్రొబెషనరీ ఐఎఎస్ అధికారిణి పూజాఖేద్కర్ ఇటీవల అధికార దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టిన యూపిఎస్సీ ఆమెకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.

# విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

## - టెలి కాన్ఫరెన్స్‌లో మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త** వర్షాల ప్రభావంతో కలిగే విద్యుత్ ప్రమాదాలు విద్యుత్ అంతరాయాల పట్ల అప్రమత్తంగా వ్యవ హరించాలని విద్యుత్ శాఖ సిబ్బందిని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. విద్యుత్ పునరుద్ధరణ చర్యలపై విద్యుత్ సిబ్బందికి అవసరమైన సూచన లిచ్చేందుకు ఏపీ ఈపీడీసీఎల్ సీఎం డీ పృధ్వీతేజ ఇమ్మడి సంస్థ డైరెక్టర్లు ఎస్ఈలు, ఈఈ లతో టెలీ కాన్ఫరెన్స్ లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ వర్షాల కారణంగా ఏర్పడిన విద్యుత్ అంతరాయాలను త్వరితగతిన పునరుద్ధరించాలని ఎటు వంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రజలకు విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండి సకాలంలో సేవలందించాలని ఆదేశించారు. వరద ప్రవాహానికి గురైన కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాల పరిస్థితిపై ప్రత్యేకంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు వర్షాల కారణంగా తెగి పడిన విద్యుత్ వైర్లను, విద్యుత్ స్తంభాలను ట్రాన్స్ఫార్మర్లను సరిచేయడానికి అవసరమైన యంత్రాంగాన్ని పరికరాలను అందుబాటులో ఉంచుకొని సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సిబ్బంది సెలవులు తీసుకోకుండా సేవలందించాలన్నారు అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్లకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల వలన కలిగేప్రమదాలను నివారించేందుకు వాటి క్రింద ఏర్పాటు చేసిన సిమ్మెంటు దిమ్మల ఎత్తున పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్కువ ఎత్తులో వేలాడుతున్న విద్యుత్ వైర్ల కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు అంతరాయాలకు సిబందించి సమాచారానిన ప్రజల నుంచి తీసుకొనేందుకు కంట్రోలు రూములను 24ఇంటు 7 అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కంట్రోలు రూములు ఏర్పాటు ఏపీఈపీడీసీఎల్ సీయండి పృధ్వీతేజ్ ఇమ్మడి వినియోగదారుల నుంచి వచ్చే విద్యుత్ అంతరాయాల ఫిర్యాదులను సమస్యలను నమోదు చేసుకునేందుకు ఐదు సర్కిళ్లలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసామని ఏపీఈపీడీసీఎల్ సీయండి పృధ్వీతేజ్ తెలిపారు. తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు స్తంభాలపైన ట్రాన్స్ఫార్మర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సమాచారాన్ని టోల్ ఫ్రీ నెం. 8500001912 కంట్రోలు రూమ్ నెంబర్లకు తెలియజేయాలని సియండి విజ్ఞప్తి చేశారు.

# స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలి

## - డా. రమాదేవి గౌరీనేని

**రేణిగుంట, జూలై 20 ప్రభాతవార్త:** స్త్రీలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళల సాధికారతతోనే దేశం అభివృద్ధి చెందుతుందని అమర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ ఐడబ్ల్యుఎన్ ఛైర్‌పర్సన్ డా. రమాదేవి గౌరీనేని అన్నారు. రేణిగుంట మండలం కరకంబాడి అమర రాజా కంపెనీ లిమిటెడ్ ఆడిటోరియంలో 2024వ సంవత్సరం సీఐఐ ఇండియన్ ఉమన్ నెట్‌వర్క్ ఏపీ లీడర్‌షిప్ కంక్లేవ్(సమావేశం) జరిగింది. ముందుగా అమర రాజా కంపెనీ లిమిటెడ్ కో-ఫౌండర్‌ఛైర్మన్ గల్లా జయదేవ్, అమర ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. రమాదేవి, అరవింద ఐకేర్ సిస్టం వ్యవస్థాపక సభ్యులు డా. నాటి చైర్, సోషల్ ఎంట్రీ ప్లీనర్ గ్రీన్ తత్వ కో-ఫౌండర్ రూప మాగంటి, భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డైరెక్టర్ సుచిత్ర ఎల్లా తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశానికి హాజరైన మహిళా మణిమకుటాలను ఘనంగా సత్కరించారు. సమావేశంలో మహిళల అభివృద్ధి కోసం అనేక సలహాలు సూచనలు ఇచ్చారు. మహిళల అభివృద్ధి ధ్యేయంగా సీఐఐ ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ ఏపీ పని చేస్తున్నదని తెలియజేశారు. సదరు నెట్‌వర్క్‌ను మహిళలు వినియోగించుకోవచ్చన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు నెట్‌వర్క్ ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని, మహిళలకు సలహాలు సూచనలు ఇవ్వడానికి నెట్‌వర్క్ సిద్ధంగా ఉందన్నారు.

# శవ రాజకీయాల్లో ఆరితేరిన వైఎస్సార్సీ నేతలను ప్రజలు నమ్మరు

## - గత ప్రభుత్వంలో చలనంలేని మాజీ సిఎం జగన్‌కు ఇపుడు జనం గుర్తుకొచ్చారా? - వినుకొండ పర్యటనతో పబ్బం గడుపుకోవాలని కుట్ర -'జనసేన' రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు



**అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** దళితుడైన డ్రైవర్‌ను వైఎస్సార్సీ ఎమ్మెల్సీ హత్య చేసి డెడ్‌బాడీని ఇంటికి పార్సిల్ పంపినపుడు ఈ మాజీ సిఎం జగన్‌కు చట్టం గుర్తుకురాలేదా? అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు మండిపడ్డారు. గత ప్రభుత్వంలోమాస్కులు కావాలని అడిగిన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిగా ముద్రవేసి, ఆత్మహత్య చేసుకునేలా చేసినపుడు ప్రశ్నించాలనే బుద్ధి ఈ జగన్‌కు ఏమైంది? అని ప్రశ్నించారు. తన అక్కను లైంగికంగా వేధిస్తు న్నాడని ఓ వ్యక్తిని ప్రశ్నించిన 13 ఏళ్ల అమర్నాధ్ గౌడ్‌ను చెరుకుతోటల్లోకి తీసుకెళ్లి పెట్రోల్ పోసి తగలబెట్టినపుడు ఈ మాజీ సిఎం ఎక్కడున్నారు? అని నిలదీశారు. రాష్ట్రంలో 32 వేల మంది ఆడ పడుచులు అదృశ్యం అయ్యారని తమ అధినేత పవన్‌కళ్యాణ్ లెక్కలతో సహా చెప్పినా...,కనీసం దానిపై సమీక్ష కూడా చేయని ఈ వైసిపి నాయకుడికి ఇపుడు తీరిక దొరికిందా? అని నాగబాబు నిలదీశారు. అధికారం పోగానే ఇపుడు రాష్ట్రం గుర్తుకొచ్చిందా? అని ప్రశ్నించారు. అధికారం ఉన్నపుడు నటించి.. అధికారం పోయినపుడు నటించటం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు. వినుకొండలో జరిగిన హత్య పూర్తి వ్యక్తిగత కక్షల కారణంగా జరిగిందని, దానికి రాజకీయ రంగు పులిమి లబ్దికోసం వైసిపి నాయ కుడు ప్రయత్ని స్తున్నా రని ధ్వజమెత్తారు. 'కూటమి' ప్రభుత్వం శాంతి భద్రతల పరిరక్ష ణకు పూర్తిప్రా ధాన్యం ఇస్తుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రజలకు మంచి చేయాలనే నిబ ద్ధతతో పాలన చేస్తు న్నారని అన్నారు. రాష్ట్ర ప్రగతి, శాంతి భద్రతలపై దూరదృష్టి ఉందన్నారు. వైసిపి పాలనలో జరిగిన భూ అక్రమాలు, దౌర్జ న్యాలు, దాష్టీకాలు అన్నీఇన్నీకావన్నారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయికి కేరాఫ్‌గా ఆంధ్రప్రదేశ్‌ను చేసేశారని అన్నారు. వినుకొండ రషీద్ హత్యలో కూడా నిందితుడు గంజాయి తీసుకుని విచక్షణా రహితంగా నడిరోడ్డుపై హత్య చేసినట్టు ప్రాథమికంగా ఒక సమాచారం ఉందన్నారు. ప్రతి చోటా గంజాయి దొరికేలా గత ప్రభుత్వం నేరస్తులను ప్రోత్సహించిన తీరే దీనికి ప్రధాన కారణమన్నారు.

# సింగపూర్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందిన అనా కొణిదెల


## - సతీమణికి డిప్యూటీ సిఎం అభినందన



మాస్టర్స్‌డిగ్రీ పట్టా పుచ్చుకున్న సతీమణితో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

**అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర డిప్యూటీ సిఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ సతీమణి అనా కొణిదెల సింగపూర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. అనాకు ఇది రెండో మాస్టర్స్ డిగ్రీ. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్‌లో వైభవంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో పట్టా స్వీకరించారు. ఆగ్నేయాసియా దేశాల కళలు, సామాజిక విజ్ఞానం (ఆర్ట్స్, సోషల్ సైన్సెస్)లో ఆమె ఈ మాస్టర్స్ చేశారు. మాస్టర్స్ పట్టా పొందినందుకు సతీమణికి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అభినందనలు తెలిపారు. అనా కొణిదెల రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్సిటీలో విద్యనభ్యసించారు. అక్కడ ఓరియంటల్ స్టడీస్‌లో హానర్స్ పొట్టా పొందారు. ఆసియా దేశాల చరిత్ర, భాషలు, జీవన విధానంపై అధ్యయనానికిగానూ తొలుత డిగ్రీ పొందారు. ఆ అధ్యయనంలో థాయిల్యాండ్ చరిత్ర ఒక ప్రత్యేక సబ్జెక్టుగా ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్సిటీలో ఉండగానే మూడు భాషలు కూడా నేర్చుకున్నారు. ఆ తర్వాత బ్యాంకాక్‌లోని చులాలాంగ్‌కార్న్ యూనివర్సిటీ నుంచి థాయ్ స్టడీస్‌లో అనా మొదటి మాస్టర్స్ డిగ్రీ సాధించారు.

# వర్షాలపై విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష



**విశాఖపట్నం, జూలై 20, ప్రభాతవార్త** ఏపీలో వర్షాలపై విపత్తుల నిర్వాహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లతో వీడియో కన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఆయా జిల్లాలో వర్షాల ప్రభావం తాజా పరిస్దితిపై ఆమె ఆరా తీసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలి అని వివరించారు. చెరువులు వాగులలో వరద ప్రవాహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు ఆదేశించారు.

# ఆటో డ్రైవర్ దారుణ హత్య



సంఘటన స్థలంలో ఆరా తీస్తున్న ఎస్పీ

**ధర్మవరం, జులై 20 ప్రభాతవార్త** మండల పరిధిలోని సిసి కొత్త కోట సమీపంలో ఉడతరాళ్ల గుట్ట వద్ద వెల్దుర్తి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తాడిమర్రి సూర్యనారాయణ (48) ఈ నెల 19వ తేది రాత్రి దారుణంగా కొంత మంది దుండగులు హత్య చేసి పరారయ్యారు. ఉడతరాల గుట్ట వద్ద గల ఉన్న రైతులు సమాచారాన్ని పోలీసులకు, వెల్దుర్తి గ్రామంలోని కుటుంబ సభ్యులకు అందజేశారు. సంఘటన స్థలానికి రూరల్ ఎస్పై నరేంద్రతోపాటు సిబ్బంది చేరుకొని హత్య జరిగిన తీరును వారు పరిశీలించారు. రాళ్లతో కొట్టి క ఒంత మంది దుండగులు చంపివేశారని పోలీసులు తెలిపారు. మృతుడు స్వగ్రామం ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలానికి చెందినవాడు అని కుటుంబ పోషణ దృష్ట్యా వెల్దుర్తి గ్రామానికి చేరుకొని ఆటో నడుపుతూ తన కుటుంబాన్ని పోషించు కుంనేవాడు. మరి సూర్యనారాయణను ఎవరు చంపారు..? అన్నది పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. తదుపరి డాగ్‌స్క్వాడ్ కూడా తెప్పించి పరిశీలించారు. 22 సంవత్సరాల కింద వివాహం జరిగిన అన్యోన్యంగా వారి జీవనం కొనసాగేది. వెల్దుర్తిలోగాని, వేరే మండలంలో గాని స్నేహితుడు గాని, శత్రువులు కానీ చంపారా..? అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. తదుపరి మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, శవ పరీక్ష అనంతరం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ దారుణ హత్యను తొందర్లోనే చేదిస్తామని రూరల్ ఎస్పై తెలిపారు. మృతునికి భార్య కృష్ణవేణితోపాటు, శిరీష, నందిని కూతుళ్లు, కుమారుడు వంశీకృష్ణ ఉ న్నారు.

# ట్రాక్‌మెన్ ఆత్మహత్యకు రైల్వేదే పూర్తి బాధ్యత:బంధువుల ఆరోపణలు

**గుంతకల్లు రైల్వే, జులై 20 ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే డివిజన్‌లో సంచలనం సృష్టించిన ట్రాక్ మెన్ హరి ఓం నారాయణ ఆత్మహత్యకు రైల్వేదే పూర్తి బాధ్యత అని మృతుడి సమీప బంధువులు ఆదిత్య నారాయణ, విజయకుమార్‌లు ఆరోపించారు. శనివారం వారు స్థానిక రైల్వే స్టేషన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. తమ సోదరుడు హరి ఓం నారాయణ, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ కేంద్రంలోని ఇంజినీరింగ్ విభాగానికి చెందిన రైలు మార్గాల నిర్వహణ (బ్రాడ్ గేజ్) యస్.యస్.ఇ కార్యాలయంలో ట్రాక్‌మెన్‌గా పని చేసేవాడన్నారు. తాను ఈ నెల 14న ఉదయం సమస్తీపూర్‌లోని కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడుతూ.. తన ఆరోగ్యం బాగోలేదని సిక్ చేశానని, అయినా తమ డిపో ఇన్‌చార్జ్ ఎస్ఎస్ఇ దుర్భాషలాడుతుండటం తనకు తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తోందని చెబుతూ వాపోయాడన్నారు. సంబంధిత ఎస్ఎస్ఇ ఒత్తిళ్లలోనే హరి ఓం నారాయణ మానసిక క్షోభకు గురై తుదకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు అని వారు బరువెక్కిన వేదనా భరిత హృదయంతో గద్గద స్వరంతో అన్నారు. బీహార్‌లోని సమస్తీపూర్‌కు చెందిన హరి ఓం నారాయణ 2019 ఆగస్టు 17 గుంతకల్లులోని పిడబ్ల్యుఐ కార్యాలయంలో ట్రాక్ మెన్‌గా ఉద్యోగంలో చేరాడని పేర్కొంటూ, అయితే గత పది మాసాలుగా అతను పడుతున్న ఇబ్బందులను చెప్పేవాడన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సిక్ లీవ్‌లో ఉన్న నారాయణ ఈనెల 15న గుంతకల్లు-మల్లప్పగేట్ మధ్య రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని, హరి ఓం నారాయణ ఆత్మహత్యకు కారకులైన వారిని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సిక్ లీవ్‌లో ఉన్న ఉద్యోగి నిర్ణీత కాల వ్యవధిలోగా ఆసుపత్రికి రిపోర్ట్ చేయని పక్షంలో, రైల్వే ఆసుపత్రి యంత్రాంగం, సిక్ లీవ్‌లో ఉన్న సదరు ఉద్యోగి ఆసుపత్రికి రిపోర్టు చేయలేదనే విషయాన్ని సంబంధిత డిపో ఇన్‌చార్జ్/యంత్రాంగానికి తెలియచేయక పోవడం బాధ్యత రాహిత్యమని, తమ సోదరుడు హరి ఓం నారాయణ మరణించిన విషయాన్నిరైల్వే అధికారి యంత్రాంగం ఎలాంటి సమాచారం లేదన్నారు.

# 'కోడి కత్తి', 'గులకరాయి' డ్రామాలతో నవ్వులపాలయ్యారు

## -ఢిల్లీ వెళ్తా .. ధర్నా చేస్తా..అని చెప్పటంపై ఆత్మపరిశీలన చేసుకోండి - విజయసాయి 'విషయం' రాష్ట్రమంతా చర్చించుకుంటున్న సంగతి మీకు తెలుసా? - మాజీ సిఎం జగన్‌కు టిడిపి నేత వర్ల రామయ్య బహిరంగ లేఖ



**అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి శనివారం బహిరంగ లేఖ రాశారు. వివరాలిలా ఉన్నాయి. వినుకొండలో మీ పార్టీకి చెందిన ఇద్దరు కార్యకర్తలు వ్యక్తిగత తగాదాల నేపథ్యంలో దాడిచేసుకోవటం , ఆ క్రమంలో జిలానీ అనే వ్యక్తి రషీదన అనే వ్యక్తిని నరికి చంపటం అందరికీ విదితమే అని పేర్కొన్నారు. ఈ హత్యను ఆధారంగా చేసుకుని మీరు శవరాజకీయాలకు తెరలేపటం, మీ అధికార దాహాన్ని బట్టబయలు చేస్తుందని పేర్కొన్నారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని, ప్రజాస్వామ్యం కుప్పకూలిందని అందుకే రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన పెట్టాలని మీరు వినుకొండలో ఆవేశంగా మాట్లాడటం మీరు అధికారాన్ని కోల్పోయి దాంతోపాటు నిగ్రత, సంయమనం పూర్తిగా కోల్పోయినట్టు ప్రస్ఫుటమైందని తెలిపారు. 'ఢిల్లీ వెళ్తా.. రాష్ట్రపతిని, ప్రధాన మంత్రిని కలుస్తా.. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కోరతా..' అని మేకపోతు గాంభీర్యంతో మాట్లాడటం మీకు భారతదేశ రాజ్యాంగంపట్ల ఏమాత్రం అవగాహనలేదని, ఆర్టికల్ 356 గురించి మీకు తెలిసింది శూన్యమని, నాకు, అదేవిధంగా రాష్ట్ర ప్రజలకు పూర్తిగా అర్థమైందన్నారు. నెలరోజులకే చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు సరిగాలేవు, కేంద్ర పాలన కావాలని కోరే మీరు గత ఐదు సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పరిపాలించినపుడు శాంతి భద్రతలు ఏవిధంగా ఉండేవి? ప్రజాస్వామ్యాన్ని ఏ రకంగా మీరు కాపాడారు? రాజ్యాంగాన్ని ఏ విధంగా గౌరవించారు? అవినీతి, బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం ఏరకంగా విచ్చలవిడగా చెలరేగింది.? అనే విషయాలపై ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. అలాంటిదేం లేకుండా మీ పాలనలో మీ కంటిలోని దూలాన్ని గుర్తించకుండా, నెలరోజుల చంద్రబాబు పాలనలోని నలుసును బూతద్దంలో ఢిల్లీ పురవీధుల్లో చూపిస్తానని తాపత్రయ పడటం మీ అధికార దాహం మరోసారి రాష్ట్ర ప్రజలకు ప్రస్ఫుటంగా తెలిసిందన్నారు. మీ పాలనలో మీరు కోడికత్తి, గులకరాయి డ్రామాలతో ప్రజల్లో నవ్వులపాలైన విషయం., హు కిల్డ్ యువర్ బాబాయ్.? అనే ప్రశ్నకు సరైన సమాధానం రాష్ట్ర ప్రజలకు చెప్పలేని మీరు ఢిల్లీ వెళ్తానని, అక్కడ దీక్ష చేస్తానని ప్రకటించటం మీకు ఆత్మపరిశీలన చేసుకోవాలన్న ఆలోచన లేదని రాష్ట్రప్రజలకు అర్థమైందన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయి, ఎర్రచందనం మాఫియాల ద్వారాతాడేపల్లికి వచ్చే ఆదాయం గత నెలరోజులుగా ఆగిపోయిందని మీ రు చిర్రెత్తిపోతున్నట్టుగా బాహాటంగా మాట్లాడు తున్న విషయం మీదాకా రాకపోవటం శోచనీయం.



# పార్ట్‌టైం వీఆర్‌ఒల గౌరవ వేతనం పెంచండి: మంత్రి అనగానికి వినతి

**విజయవాడ, జూలై 20, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో పనిచేస్తున్న పార్ట్‌టైం వీఆర్‌వోల గౌరవ వేతనాన్ని రు.15వేలకు పెంచాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామరెవెన్యూ అధికారుల సంఘం విజ్ఞప్తి చేసింది. శనివారం సంఘ రాష్ట్రాధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు తదితర నేతలు మంత్రిని కలిసి ఈ మేరకు వినతి పత్రం అందించారు. అలాగే వారికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు ఇచ్చి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా ప్రతిస్పందించి త్వరలో వారి సమస్యను పరిష్కరించి న్యాయం చేయడానికి చేస్తామని హామీ ఇచ్చారని భూపతిరాజు రవీంద్రరాజు తెలిపారు.

# రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయండి

## వైఎస్సార్సీఎంపిలకు మాజీ సిఎం జగన్ ఆదేశాలు



**విజయవాడ.జూలై 20,ప్రభాతవార్త,ప్రతినిధి:** రాష్ట్రంలో రాక్షసపాలనపై కేంద్రానికి ఛాయా చిత్రాలు, వీడియోలు ద్వారా వివరించండి. పార్లమెంటు ఉభయసభలో ఏపీలో రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయండని మాజీ సీఎం, వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు.తాడేపల్లిలోని తన నివాసగృహంలో శనివారం వైకాంగ్రెస్‌పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది.లోక్‌సభ, రాజ్యసభలో పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో మాజీ సీఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలనపై ఈ నెల 22 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశంలో నిరసన తెలుపుతామన్నారు. బుధవారం ఢిల్లీలో రాష్ట్రంలో హింసా త్మక పాలనపై నిరసన తెలుపుతామన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యంఒ చెందిందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మీద దారుణంగా దాడులు జరుగుతున్నాయి. ప్రజలందరు చూస్తుండగా,నడి రోడ్డు మీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషమన్నారు. రాజకీయ ప్రత్యర్థులకు,వైకాంగ్రెస్‌పార్టీ నాయకులకు,. కార్యకర్తలకు ఒక సందేశం పంపడానికి చేసిన ప్రయత్నం ఇదన్నారు.రషీద్ వైన్‌షాపులో సూపర్‌వైజరుగా పనిచేస్తున్నాడు.జరిగిన ఘటనను వక్రీకరించడానికి ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఏదో బైక్ కాల్చిన ఘటనకు, జరిగిన దారుణ హత్యకు ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.మా కొడుకు ఏం తప్పుచేసాడని తల్లిదండ్రులు కన్నీరు.మున్నీరుగా విలపించారు.జగన్ ఉంటే, మంచి జరుగుతుందని నమ్మడం మా తప్పు అవుతుందా ? అని వాళ్ళను ప్రశ్నిస్తు న్నారని తెలిపారు.కొత్త ఎస్పీ వచ్చిన రెండు,మూడు రోజుల్లోనే ఘటనలు జరిగాయి.దీనికి ముందు ఉన్న ఎస్పీ మల్లికా గార్గ్‌ను ఉద్దేశపూర్వకంగా బదిలీ చేసారు.

తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడులు చేసారు.టీడీపీ మనుషులను అక్కడ కావాలని ఉంచేలా పోలీసులతో ప్లాన్ చేసి దాడులు చేసారు.మాజీ ఎంపీ రెడ్డప్ప,న్యాయవాదైనప్పటికి ఆయన ఇంటికి వెళ్తే దాడు చేసారు.తప్పులు వారు చేసి తిరిగి మన పార్టీ వాళ్ళ మీద కేసులు పెడుతున్నారన్నారు.ఇక్కడ జరుగుతున్న ప్రతి అంశాన్ని పార్లమెంటులో ప్రస్తావించాలని మాజీ సీఎం జగన్ ఎంపీలకు నిర్దేశించారు.

# తాడిపత్రి ఏమైనా జెసి జాగీరా

## - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి తనను బహిష్కరించాలని జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతున్నారని, నన్ను బహిష్కరించేందుకు తాడిపత్రి ఏమైనా జేసి జాగీరా అని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రశ్నించారు. నా ఊపిరి ఉన్నంత వరకు తాడిపత్రిలోనే ఉంటానని, నన్ను అభిమానించే వారికి అన్ని వేళలా అండగాఉంటానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డిపెద్దారెడ్డి స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురంలో వేరువేరుగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో జరిగిన గొడవల్లో హై కోర్టు తనకు షరతులతో కూడిన బైల్‌ను మంజూరు చేసిందని, షూరిటీలు అందించేందుకు గతంలోనే ప్రయత్నించగా పోలీసులు అనుమతించలేదని, శనివారం తాడిపత్రికి వెళ్లి షూరిటీలను పోలీస్‌స్టేషన్‌లో అందించడం జరిగిందన్నారు. తనతోపాటు జేసి ప్రభాకర్‌రెడ్డి, జేసి అస్మిన్‌తరెడ్డితోపాటు మరో 10 మందికిసైతం ఇవే గొడవల్లో బెయిల్ మంజూరు చేసినా ఇప్పటికీ షూరిటీలు అందించకుండా తాడిపత్రిలోనే ఉంటున్నారని, తాను పోలీసు వ్యవస్థను, పోలీసులను గౌరవించి హైకోర్టు షరతుల మేరకు నడుచుకుంటున్నానన్నారు. అయితే జేసి ప్రభాకర్‌రెడ్డి పోలీసులపైనే వాడిన భాష, ప్రవర్ధన పోలీసులు కూడా అలవాటు చేసుకున్నట్లు ఉన్నారన్నారు. తనను తాడిపత్రి, జిల్లా, రాష్ట్ర బహిష్కరణ చేయాలని జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతున్నారని, తాడిపత్రి ఏమైనా జేసి కుటుంబ జాగీరా అని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా తనను తాడిపత్రిలోకి వస్తే పంచ ఊడగొట్టి కొడతానంటున్నారని, తానేమైనా వారి ఆస్తులలోకి, వారి జాగీరులోకి వెళ్లానా అని ప్రశ్నించారు. జేసి ప్రభాకర్‌రెడ్డి ఏమైనా పోలీసు అధికారా.. కలెక్టరా.. సీఎంమా.. జిల్లా బహిష్కరణ చేసేందుకని ఆయనకున్న అర్హత ఏమిటో ముందు చెప్పాలన్నారు. అంతేకాకుండా తమ అంతు చూస్తానని జేసి ప్రభాకర్‌రెడ్డి అంటున్నారని, అంతు చూస్తే చూపించుకోవడానికి, కొడితే కొట్టించుకోవడానికి నేనేమీ వారి ఇంట్లో పనివాడిని కాదని, వాళ్ల ఇంట్లో డ్రైవర్‌ని కాదని పేర్కొన్నారు. నాకు నీకు కుటుంబ సభ్యులు ఉన్నారని దానిని గుర్తుంచుకోవాలని సూచించారు. గతంలో మా సోదరుడిని చంపించావని, ఫ్యాక్షన్ వద్దనుకుని ఇంత కాలం ఉన్నామన్నారు.

# 15 సెంట్ల స్థలాన్ని సెంటు పట్టాల జాబితాలో కలిపి పరిహారం కొట్టేశారు

## - ఫోర్జరీ సంతకాలతో రూ.30లక్షల రుణాలు తెచ్చుకున్నారు: చిలకలూరిపేట డ్వాక్రా మహిళల ఆవేదన - సిఎం చంద్రబాబుకు బాధితుల వినతులు -విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ



శనివారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

**అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ అధినేత సిఎం చంద్రబాబునాయుడు శనివారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులనుస్వీకరించారు. ప్రజలు, కార్యకర్తల నుంచి నేరుగా వినతులు తీసుకుని వారి సమస్యలు విన్నారు. గత ప్రభుత్వంలో తాము ఎలా బాధితులు అయ్యిందీ వివరించారు. వైసిపి నేతలు అక్రమంగా లాక్కున్న తమ ఆస్తులను తిరిగి తమకు అప్పగించేలా చూడాలని కోరారు. సంతకాలు ఫోర్జరీ చేసి బ్యాంకుల్లో రుణాలు తీసుకొచ్చారని యానిమేటర్లపై డ్వాక్రామ సంఘాల సభ్యులు ఫిర్యాదు చేశారు. ప్రతిశనివారం పార్టీ కార్యాలయానికి సిఎం వస్తుండటంతో వికలాంగులు, వృద్ధులు వచ్చిన తమ బాధలు చెప్పుకున్నారు. ఆచంట నియోజకవర్గ, వెంకటాలచెరువుకు చెందిన పిల్లి పార్వతి అనే మహిళ తన భూమిని వైసిపిలోని తమ బంధువులు ఆక్రమించారని సిఎంకు తెలిపారు. తన భూమిని తిరిగి ఇప్పించాలని కోరారు. బాధితురాలు పార్వతి తెలియజేసిన సమస్యను సావధానంగా విన్న సిఎం చంద్రబాబు తిరిగి స్థలం వచ్చేలా చూస్తానని హామీనిచ్చారు. చిలకలూరిపేట నియోజకవర్గం తిమ్మాపురమునకు చెందిన అనీలా డ్వాక్రా సంఘ సభ్యులు సిఎంను కలిశారు. గ్రూపు సభ్యుల అనుమతి లేకుండా యానిమేటర్లు తమ సంతకాలు ఫోర్జరీ చేశారని, తద్వారా బ్యాంకుల్లో రూ.30లక్షల రుణాలు తీసుకున్నారని సిఎం దృష్టికి తెచ్చారు. తాము పోలీసులను ఆశ్రయించగా, 5 నెలల్లో సొమ్ము తిరిగి ఇసానతమని అంగీకార పత్రం రాసిచ్చినప్పటికీ నేటికీ ఆ సొమ్ము చెల్లించలేదన్నారు. పైగా పోలీసులతో కుమ్మక్కై బెదిరిస్తున్నారని వాపోయారు. రుణం సొమ్ము చెల్లించాలని బ్యాంకులు ఒత్తిడి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణ చేయించి నిందితులపై చర్యలు తీసుకుని సొమ్మును రికవరీ చేయిస్తామని సిఎం చంద్రబాబు హామీనిచ్చారు.

# వరద సహాయక చర్యల్లో అధికారులకుసహకరించండి

## -'జనసేన' శ్రేణులకు నాగబాబు విజ్ఞప్తి

**అమరావతి, జూలై 20, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా, వరదల వల్ల ప్రజలు ఇబ్బందులు పాలవుతున్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే అప్రమత్తమై సహాయక చర్యలకు ఉపక్రమించిందన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, ఉపముఖ్యమంత్రి అధికారులతో ఎప్పటికపుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో అధికారులకు సహకరించాలినసందిగా జనసేన నాయకులు, శ్రేణులకు నాగబాబు విజ్ఞప్తిచేశారు. మంచినీరు, ఔష ధాలు, ఆహారం అందించాలని, మరో రెండు రోజులు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో అప్రమత్తం చేయన్నారు.

21-7P□g7exHMNWJQE.qxd:21-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:26 AM Page 1



# పలు జిల్లాల్లో భారీ వర్షాలు-అనంతలో మాత్రం తుంపరే

## - ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఖరీఫ్ కష్టాలు

**అనంతపురం, జులై 20 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్నదాతలకు ఖరీఫ్ కష్టాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. విత్తనం వేయని రైతులు, విత్తనం వేసిన రైతులు మేఘాలవైపు చూస్తున్నారు. జులై నెలలో సరైన వర్షాలు రాకపోవడంతో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నాయి. జూన్ నెలలో మంచి వర్షాలు వచ్చినప్పటికీ జులై నెలలో వర్షాలు సరిగా రాకపోవడంతో ఇటు అనంతపురం జిల్లాలోనూ, అటు శ్రీ సత్యసాయి జిల్లాలోనూ రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైంది. గత రెండు మూడు రోజుల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వంకలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఆయా జిల్లాల్లో విపత్తు నివారణకు జిల్లా అధికార యంత్రాంగాలు ముందస్తు చర్యలు చేపట్టాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమ్మడి అనంతపురంజిల్లాల కలెక్టర్లు అధికారులతో ఇక్కడ ప్రత్యేక సమావేశం నిర్వహించి భారీ వర్షాలు వస్తే ఎలాంటి చర్యలు తీసుకోవాలని ప్రకటనలు కూడా జారీ చేశారు. అయితే ఉమ్మడి అనంతపురంజిల్లాలో గత రెండు మూడు రోజులుగా మేఘాలు కమ్ముకుంటున్నాయి కానీ వర్షాలు మాత్రం పడటం లేదు. అక్కడక్కడ తుంపెర పడి వర్షపు జల్లులు పడుతున్నాయి. రాష్ట్రంలో భారీ వర్షాలు వస్తే మనకు కూడా ఓ మోస్తారు వర్షాలు వస్తాయని, తద్వారా తమ కష్టాలు తీరుతాయని, అన్నదాతలు ఆశాభావంతో ఎదురు చూస్తున్నారు. అనంతపురం జిల్లాలో 3,72,794 హెక్టార్ల సాధారణ విస్తీరణం కాగా, 80,000 హెక్టార్లు మాత్రమే సాగైంది. ఉమ్మడి అనంతపురంజిల్లాలో సబ్సిడి వేరుశనగ విత్తనాలు కూడా గతంలో మాదిరే భారీ ఎత్తున పంపిణీ చేశారు. అయినప్పటికీ వేరుశనగ విస్తీర్ణం కూడా తగ్గింది. అనంతపురం జిల్లాలో జూన్ నెలలో సగటు 61 మి.మీ వర్షం పడాల్సి ఉండగా 147 మి.మీ వర్షం పడింది. జులై నెలలో 42.7 వర్షం పడాల్సి ఉండగా 17.2 మి.మీ వర్షం పడింది. దీనిని బట్టి జులై నెలలో భారీగా వర్షం తగ్గిందని చెప్పవచ్చు. అదే విధంగా శ్రీ సత్యసాయి జిల్లాలో 66.6 మి.మీ. వర్షం పడాల్సి ఉండగా, 148 మి.మీ వర్షం పడింది. జులైలో 70.9 మిమి వర్షం పడాల్సి ఉండగా 34.4 మి.మీ వర్షం పడింది. ఈ విధంగా జులై నెలలో తక్కువ వర్షం పడింది. జులై 15 తరువాత పంటలు సాగు చేస్తే ఎక్కువ దిగుబడి రాదని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు నెలకొంటే తగిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు రచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పెద్ద ఎత్తున శనిగలు, కంది, జొన్న, కొర్ర తదితర ఇతర విత్తనాలను సబ్సిడి ధరలతో అందించేందుకు కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తుంగభద్ర జలాశయం పైభాగంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయంలోకి నీరు పోటెత్తుతోంది. గత పది రోజులుగా నీటి ప్రవాహం పెరుగుతూ వచ్చింది. శనివారం రోజు తుంగభద్ర జలాశయంలోకి సగటున 1,03,956 క్యూసెక్కులు కాగా, అవుట్‌ఫ్లో 2,739 క్యూసెక్కులు ఉంది. శుక్రవారం రోజు కర్ణాటకలోని కొన్ని కెనాల్స్‌కు నీరు విడుదల చేయగా ఆదివారం రోజు బళ్లారి, అనంతపురం జిల్లాలకు సంబంధించిన హెచ్ఎల్‌సి కెనాల్‌కు టిబి డ్యాం బోర్డు అధికారులు విడుదల చేయనున్నారు. తుంగభద్ర జలాశయం నుంచి నదిలోకి నీరు విడుదల చేయలేదని, కాలువలకు మాత్రమే నీటిని విడుదల చేస్తున్నారని, అధికారులు చెబుతున్నారు. తుంగభద్ర జలాశయం పూర్తి నీటి మట్టం 105.788 టీఎంసీలు కాగా శనివారం నాటికి 68.776 టీఎంసీల నీరు చేరుకుంది. దీంతో తుంగభద్ర జలాశయం ప్రస్తుతం నిండు కుండలా తయారైంది. శనివారం ఉదయం టిబి డ్యాం అధికారులు పెద్ద ఎత్తున హెచ్చరికలు చేశారు. ఏ క్షణమైనా జలాశయం నిండిపోతుంది. లోతట్టు ప్రాంతాలకు నీరు విడుదల చేసే అవకాశం ఉంది.



ఫొటో కలదు : ఎన్నెస్పీ-పెద్దవాగు,చిదిలమైన రోడ్లు,చిన్నాభిన్నమైన జీవితాలు

# కట్ట తెంచుకున్న పెద్దవాగు, కొట్టుకుపోయిన జీవితాలు

## మూడు రోజుల నుండి అంధకారంతోనే అల్లూరినగర్,కమ్మరిగూడెం కోయమాధవరం గ్రామాలు

**ప్రభాతవార్త జూలై 20: వేలేరుపాడు,ఏలూరు.** కట్ట తెంచుకున్న పెద్దవాగు ప్రజల జీవితాల్లో వెలుగు లేకుండా చేసింది.పూర్తిగా గత మూడు రోజుల నుండి పది గ్రామాలు ప్రజలు కరెంట్,తిండి తిప్పలులేక అంధకారంలోనే ఉంటున్నారు. ఈ వాగు చేసిన ఆస్థి నష్టం కొన్ని వేల ఎకరాల్లో వుంది. అల్లూరినగర్,మేడేపల్లి,కోయమాధవరం గుల్లపై గ్రామాల వాగు పక్క పొలాలు చాలా వరకు నామరూపాలు లేకుండాపోయాయి,కొన్ని ఇసుక మేటలు వేసాయి. ఈ ఇసుకని తీయటానికి ఒక రైతుకి లక్ష రూపాయలు వరకు పడుతుందని అంచనా,కొన్ని చోట్ల ఇల్లు నామరూపాలు లేకుండాపోయాయి. రహదారులు, కరెంట్ స్తంబాలు ఊహించని స్థాయిలో కొట్టుకుపోయాయి. ఒక పక్క అధికారులు కరెంట్‌ని పునరుద్ధరణ చేయటానికి నానా తంటాలు పడుతున్నారు. భోజనాలు,మంచినీటి ట్యాంకర్‌లు కూడా ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. కమ్మరిగూడెం,పూటగుంపుకు రాకపోకలు లేకపోవడంతో తెలంగాణ నుండి సహాయ సహకారాలు అందుతున్నాయి. ఎంత నష్టపరిహారం ఇచ్చినా కూడా తీరని నష్టం జరిగిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం. వరద నీరు తగ్గిన వెంటనే నష్టాలపై గణన చేస్తాం....బాధితులకు నష్టపరిహారం అందిస్తాం-రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి. వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహనిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. కుక్కునూరు,వేలేరుపాడు మండలాల్లోని వరద బాధితులను శాసనసభ్యులు చిర్రి బాలరాజు,చింతమనేని ప్రభాకర్,సొంగా రోషన్‌కుమార్,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి ఇతర జిల్లా అధికారులతో కలిసి శనివారం కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి వేలేరు పాడు మం డలం అల్లూరినగర్, మేడి పల్లిలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రతీ ఇంటిని పరిశీలించి, ప్రతీ బాధిత కుటుంబం వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అల్లూరినగర్,మేడిపల్లిలోని వరద బాధితులు వరద కారణంగా తాము సర్వస్వం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందన్నారు.ఇళ్లు కోల్పోయిన వారికి ఇల్లు అందించడంతోపాటు,పంటలు,పాడి పశువుల కోల్పోయిన వారికి తగిన నష్ట పరిహారం అందించడం జరుగుతుందన్నారు. పెద్దవాగుకు వచ్చిన ఆకస్మిక వరదలు కారణంగా ఇటువంటి పరిస్థితి ఏర్పడిందన్నారు.వరద నీరు తగ్గిన వెంటనే వరద ప్రభావిత గ్రామాలలో వరద నష్టాలను ఆయా శాఖల అధికారులు లెక్కించడం జరుగుతుందని, సదరు గణనను అనుసరించి బాధితులకు నష్టపరిహారం అందించడం జరుగుతుందన్నారు. భారీ వర్షాలు ప్రారంభం అయినప్పటి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గోదావరికి వరద వచ్చే అవకాశం ఉన్న కుక్కునూరు,వేలేరుపాడు,పోలవరం తదితర మండలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నారన్నారు. వరదనీరు పెరగడంతో శుక్రవారం నుండి ప్రతీ గంట గంటకు జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు,జిల్లా కలెక్టర్ నుండి సమాచారాన్ని తెలుసుకుంటున్నారని,ఎటువంటి ప్రాణ,ఆస్థి నష్టాలు జరగకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. సహాయ కేంద్రానికి దూరంగా ఉన్న ప్రజలకు వారి ఇంటివద్దకు ఉదయం అల్పాహారం,మధ్యాహ్నం,రాత్రి భోజనాలను అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.సహాయ కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. బాధిత కుటుంబాలకు బియ్యం,కందిపప్పు,వంటనూనె వంటి నిత్యావసర సరుకులను అందించాలన్నారు. పారిశుధ్యం పూర్తి స్థాయిలో ఉండేలా చూడాలన్నారు. వరదల కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అనంతరం మేడిపల్లిలో నిత్యావసర వస్తువుల స్టాక్ పాయింట్‌ను మంత్రి పరిశీలించారు. ముందుగా మంత్రి పెద్దవాగుపై కుమ్మరిగూడెం వద్ద వరద కారణంగా దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు.మంత్రి వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కె.అద్దయ్య,జిల్లా పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్,జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి ఆర్.ఎస్.సత్యనారాయణరాజు,జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, ఆర్.డబ్ల్యుఎస్ ఎస్ఈ సత్యనారాయణ ప్రభృద్దులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు రూ.2 వేల కోట్ల మేర రుణాలు : సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ,జూలై 20,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆర్ధికంగా మరింత పటిష్టవంతమయ్యేందుకు వీలుగా తమ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆ దిశలోనే డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.అయిదు లక్షల వరకు రూ.5 లక్షల రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఆ దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు.డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పీఎంఈజీపీ) దీనికి అనుసంధానించాలని నిర్ణయించిందని తెలిపారు.డ్వాక్రా సంఘాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలను పునరుత్తేజం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఈ సంఘాలపై సమీక్ష సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసారు.. పొదుపు సంఘాల్లోని మహిళల జీవనోపాధి కల్పనకు బ్యాంకుల ద్వారా ఇస్తున్న గ్రూప్ రుణాలతోపాటు పెద్ద మొత్తంలో వ్యక్తిగత రుణాలు కూడా అందించి ప్రోత్సహించాలని నిర్ణయించింది. బ్యాంకులతో మాట్లాడి ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణంగా ఇప్పిస్తారు. ఒకే సమయంలో సంఘంలో గరిష్ఠంగా ముగ్గురికి అందించే వెసులుబాటు ఉంది. ఇప్పటికే ఏదైనా యూనిట్ (జీవనోపాధి) ఉన్నవారికి, కొత్తగా ఏర్పాటు చేసుకోవాలనే వారికి ఈ రుణాలు అందిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2 వేల కోట్ల మేర వ్యక్తిగత రుణాలు అందించాలని సెర్ప్ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 1.35 లక్షల మందికి రూ.లక్ష మేర, 15 వేల మందికి రూ.5 లక్షల రుణాలను అందించనున్నారు. లబ్ధిదారుల ఆసక్తి, యూనిట్ ఏర్పాటు వ్యయానికి అనుగుణంగా రుణాన్ని భవిష్యత్తులో రూ.10 లక్షలకు కూడా పెంచుతామని పేర్కొంటున్నారు. డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పీఎంఈజీపీ) పథకం కింద ఎంపిక చేసిన జీవనోపాధి ఏర్పాటు చేసుకున్నవారికి రుణంలో 35 శాతం రాయితీ వర్తిస్తుంది. ఉదాహరణకు రూ.లక్ష రుణం తీసుకుంటే రూ.35 వేలు రాయితీ కింద మినహాయిస్తారు. మిగతా మొత్తాన్ని లబ్ధిదారులు నెలవారీ వాయిదాల్లో తిరిగి చెల్లించాలి. 35% రాయితీ వర్తించే..రూ.లక్ష నుంచి రూ.5 లక్షలతో ఏర్పాటు చేసుకోగలిగే యూనిట్లు ఈ పరిధిలోకి వస్తాయి.కారంపొడి, పసుపు మసాలా పొడి ప్యాకింగ్ యూనిట్,తేనే తాయరీ,బేకరీ, స్వీట్ షాప్,ఐస్‌క్రీమ్,ఊరగాయల తయారీ, ప్యాకింగ్ యూనిట్ ,అప్పడాల తయారీ,వెజిటబుల్ సోలార్ డ్రయ్యర్ ,భోజనం (బఫే) ప్లేట్ల తయారీ,డీజే సౌండ్ సిస్టమ్,డెయిరీ(పాడి పరిశ్రమ),పౌల్ట్రీ(కోళ్ళఫారాలు) తదితరాలకు పధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం పరిధిలో సహకారం లభిస్తోంది.ఇవి కాక ఇన్నోవేటివ్



ఉపాధి అంశాలకు బ్యాంకర్లును ఒప్పించి రుణాలను అందిస్తారు. పీలో భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబునాయుడు శనివారం కుడా పలు పర్యాయాలు ఉత్తరాంధ్ర,కోస్తాంధ్రాలకు చెందిన పలు జిల్లాల కలెక్టరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.బంగాళా ఏర్పడిన వాయిగుండం తీరం దాటే తరుణంలో రాష్ట్రంలో భారీవర్షాలు,వరదలు కొనసాగుతున్నాయని వాతావరణ శాఖ స్పష్టం చేస్తుందన్నారు. ఇటువంటి పరిస్దితుల్లో అత్యంత అప్రమత్తత్తో వ్యవహరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. పూర్తి అలెర్ట్‌గా ఉండి ప్రాణ,ఆస్తి,నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యుద్ధప్రతిపాదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు.ఏపీలో భారీ వర్షాలు,వరదలపై .ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారం తెలుసుకున్నారు.

# గోదావరిలో పెరుగుతున్న వరద!

## - ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 11 అడుగులకు చేరుకున్న నీటిమట్టం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 20, (ప్రభాతవార్త) :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలోకి భారీగా వరద నీరు చేరుతోంది. ఈ క్రమంలోనే వరద ఉధృతి పెరుగుతుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ధవళేశ్వరం సర్‌ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద నీటిమట్టం శుక్రవారం సాయంత్రం నాటికి 11 అడుగులకు చేరుకుంది. అయితే రాత్రి నాటికి వరద కాస్త తగ్గుముఖం పట్టి 8.70 అడుగుల స్థాయికి చేరుకుంది. గత మూడు రోజులుగా 9.5 అడుగుల వద్ద నిలకడగా ఉన్న నీటిమట్టం శుక్రవారం ఉదయం నాటికి పెరిగింది. ఇదిలా ఉంటే 4,09,459 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి వదులుతున్నారు. పంట కాలువల ద్వారా 1,800 క్యూసెక్కుల సాగునీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. బ్యారేజీ దిగువ లంక గ్రామాల్లో అప్రమత్తం.. గోదావరిలో వరద ఉధృతి పెరుగుతుండటంతో అధికారులు లంక గ్రామాల ప్రజలను ఇప్పటికే అప్రమత్తం చేశారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద పది అడుగులకు మించి పెరిగే అవకాశాలున్నందున సముద్రంలోకి 4 లక్షల క్యూసెక్కులకు పైబడి వరద నీరు వదిలే అవకాశాలున్నందున లంక గ్రామాల్లోకి వరద వచ్చే అవకాశాలున్నందున ఆయా మండల అధికారులు, గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ, పోలీస్, ఫైర్, వైద్య ఆరోగ్యశాఖ, మత్స్యశాఖ, హార్టీకల్చర్, అగ్రికల్చర్, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన తూర్పుగోదావరి జిల్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లా కలెక్టర్లు వరదలు సమర్థవంతంగా ఎదు ర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముంపు ముప్పు.. అఖండ గోదావరి నుంచి వరద ఉధృతి బాగా పెరుగుతుండటంతో ధవళేశ్వరం ఆనకట్ట వద్ద భారీగా వరద నీరు చేరుతోంది. ఇప్పటికే పది అడుగుల నీటిమట్టం స్థాయికి చేరుకున్న వరదనీరు రెండు రోజుల్లో మరింత పెరిగే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు.ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దిగువకు శుక్రవారం సాయంత్రం నాటికి 4 లక్షలకు పైబడి క్యూసెక్కుల వరద నీరు వదలడంతో గౌతమి, వశిష్ట, వైనతేయ, వృద్ధ గౌతమి నదీపాయల్లో వరద ఉరకలెత్తి క్రిందకు పారుతోంది. ఈ నదీ పాయలు మొత్తం అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో ఉండటంతో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ ఇప్పటికే అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలో కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు, ముమ్మిడివరం, అమలాపురం, మండపేట, రామచంద్రాపురం నియోజకవర్గాల్లో ముంపు సమస్య ఉండటంతో లంక గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు.



కరకట్టల పటిష్టతపై ఆందోళన... అంబేద్కర్ కోనసీమ జిల్లా గోదావరి నదీపాయల కరకట్టలకు సంబంధించి పటిష్టతపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది.

గత ఏడాది వరదల సమయంలో పలుచోట్ల ఏటిగట్లు బలహీనంగా మారడంతో అక్కడ యుద్ధ ప్రాతిపదికన ఇసుక బస్తాలతో బలపరిచి ఊపిరి పీల్చుకున్నారు. గత ఏడాది మూడుసార్లు వరదలు విరుచుకుపడటంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వశిష్ట నదీపాయను ఆనుకుని రాజోలు ప్రాంతంలో ఉన్న ఎడమ కరకట్ట చాలా బలహీనంగా ఉన్నట్లు గత ఏడాదే అధికారులు గుర్తించారు. అయితే అప్పట్లో ఇసుక బస్తాల ద్వారా గట్టును బలపరిచినా అది చాలా అదువుగా ఉన్నందున ఆందోళన వ్యక్తం అవుతోంది.

# దుర్గమ్మకు శ్రీశైలం, శ్రీకాళహస్తి నుండి ఆషాఢం సారె

## - శాకంబరి ఉత్సవాలకు భక్తజన సందోహం

**ఇంద్రకీలాద్రి, జూలై 20, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ శాకంబరి మాతగా శనివారం దర్శనమిచ్చి భక్తులను అనుగ్రహించింది. ఈ సందర్భంగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివార్ల దేవస్థానం, శ్రీ కాళహిస్తీర స్వామివార్ల దేవస్థానం నుండి శనివారం ఆషాడం సారె ను దుర్గమ్మకు అందించారు. ముందుగా శ్రీశైలం దేవస్థానం ఇఒ పెద్దిరాజు దంపతులు, అర్చకులు, అధికారులు శ్రీ అమ్మవారికి ఆషాడం సారెను తీసుకురాగా వారికి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనాలతో ఆహ్వానం పలికి దుర్గమ్మ సన్నిధికి తొడ్కొని వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దుర్గమ్మవారి దర్శనానంతరం పవిత్ర సారెను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెవిఎస్ రామారావుకు వారు సారెను అందించారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మవారికి సారెను అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం దేవస్థానం ఇఒ, అధికారులు, సిబ్బంది, అర్చకులకు శ్రీ దుర్గమ్మ వారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మకు శ్రీకాళహస్తి దేవస్థానం నుండి ఆషాడం సారె అందింది. శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత కాళహిస్తీర స్వామివార్ల దేవస్థానం నుండి శనివారం ఆషాడం సారె ను దుర్గమ్మకు అందించారు. ముందుగా కాళహస్తి దేవస్థానం నుండి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల శ్రీధర్, శ్రీకాళహస్తి దేవస్థానం ఏఇఒ ఎస్ఆర్ కృష్ణారెడ్డి, ఇతర అధికారులు శ్రీ దుర్గమ్మవారికి ఆషాడం సారె సమర్పించడానికి తీసుకురాగా వారికి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, మంత్రపఠనాలతో ఆహ్వానం పలికి దుర్గమ్మ సన్నిధికి తొడ్కొని వెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి దుర్గమ్మవారి దర్శనానంతరం పవిత్ర సారెను శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెవిఎస్ రామారావుకు వారు సారెను అందించారు. అనంతరం 6వ అంతస్తులోని దుర్గమ్మవారికి సారెను అందజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమెమ్మెల్యే బొజ్జల శ్రీధర్, శ్రీకాళహస్తి దేవస్థానం ఏఇఒ, అధికారులు, సిబ్బంది, అర్చకులకు శ్రీ దుర్గమ్మ వారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మను శనివారం కేంద్ర సాహిత్య అకాడమి ఉప కార్యదర్శి డా నారాయణం సురేష్‌బాబు దర్శించుకున్నారు. అలాగే విజయవాడ నగర పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖర్‌బాబు దంపతులు దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఇఒ కెవిఎస్ రామారావు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 5.55 గంటలకు ప్రారంభిస్తామని ఇఒ కెవిఎస్ రామారావు తెలిపారు. శ్రీకామధేను అమ్మవారి వద్ద పూజలునిర్వహించిన అనంతరం గిరి ప్రదక్షణ ప్రారంభమవుతుందని, అక్కడినుండి కుమ్మరిపాలెం, విద్యాధరపురం, నాలుగుస్థంబాల సెంటర్, కబేళా, పాలఫ్యాక్టరీ, కెబిఎన్‌కాలేజ్, బ్రాహ్మణవీధి మీదుగా దుర్గమ్మ ఆలయానికి గిరి ప్రదక్షణ కొనసాగుతుందని భక్తులు విరివిగా పాల్గొనాలని ఇఒ తెలిపారు. దుర్గమ్మ శాకంబరి మాతగా దర్శనమిస్తున్న శుభతరుణంలో రెండవరోజు శాకంబరి ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంతో పాటు ఉపాలయాలు ఆలయ పరిసర ప్రాంతాలన్నీ పలు రకాల కూరగాయలు, పండ్లు, పూలతో దుర్గమ్మ ఆలయాన్ని చూడముచ్చటగా ముస్తాబు చేశారు.




బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ ను సత్కరిస్తున్న ఇఓ



కూరగాయలు, పండ్లతో దుర్గమ్మ కు అలంకరణ

# మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో సంక్షేమం, క్లీన్ ఎనర్జీ

## దేశంలో స్వయంసమృద్ధి, పురోగమన దిశగా ప్రభుత్వం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 20, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పారదర్శకతతో మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలు సంక్షేమం, క్లీన్ ఎనర్జీని పెంపొందిండచమే మా ఉద్దేశం అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం బేగంపేటలో జరిగిన మిన రల్ ఎక్స్‌ప్లోరేషన్ హ్యాకథాన్, క్రిటికల్ మినరల్ రోడ్‌షోలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గనులకు ఎక్స్‌ప్లోరే షన్‌కు సంబంధించి ఇది చాలా ముఖ్యమైన సమయం అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగం భాగస్వామ్యంతో గనుల తవ్వకంలో నూతన ఆవిష్క రణలతో పాటు మైనింగ్ సంబంధిత వర్గాల సంక్షేమం విషయంలో మా ప్రభుత్వం నూతన ఆవిష్కరణలతో వైవిధ్యంగా ముందుకు వెళ్తున్నా మన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడి నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు స్వయం సమృద్ధిని పెంచడమే మా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. మనదేశం వేగంగా అభివృద్ధి చెందు తోంది. దీంతో పాటు మినరల్స్‌కు డిమాండ్ పెరుగు తున్నది. అందుకే ఆధునిక టెక్నాలజీతో ఖనిజ సంపదను అన్వే షించాల్సిన సమయం ఇది అన్నారు. దీని కోసం జిఎస్ఐ ద్వారా ఎక్స్ ద్వారా ఎక్స్‌టెన్సివ్ జియోలాజికల్ డేటాను రూపొందించామన్నారు. ఎక్స్‌ప్లోరేషన్‌నుపెంచడానికి నేషనల్ మినరల్స్ ఎక్స్‌ప్లోరేషన్ ట్రస్ట్‌ను కూడా ఏర్పాటు చేశామని, మినరల్ ఎక్స్‌ప్లోరేసన్ కోసం ప్రైవేటు కంపెనీలను కూడా నోటిఫై చేశామని, జిఎస్ఐ ద్వారా నేషనల్ జియోసైన్స్ డేటా డిపాజిటరీపై బేస్‌లైన్ జియోసైన్ డేటాను అందుబాటులోకి తెస్తామన్నారు. మినరల్ ఎక్స్ ప్లోరేషన్‌లో జిఎస్ఐ కొత్త పుంతలు తొక్కుతుందని, ఈ రోజు హ్యాకథాన్‌పై అన్నోవేటీవ్ మినరల్ హాంట్ టెక్నిక్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 2015కు ముందు మైనింగ్ సెక్టార్‌లో అనేక సవాళ్లు ఉండేవి, బ్లాక్స్ కేటాయింపుపై అనేక కోర్టు కేసులు నడిచేవని, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన భాగస్వామ్యం లభించేంది కాదన్నారు. తగిన నిర్ణయం తీసుకోకపోవడం వల్ల గ్రాంట్, రెన్యువల్స్ ఆగిపోయేవన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి నేతృత్వంలో 2015లో ఎంఎండిఆర్ చట్టంలో పలు సవరణలు తెచ్చిన తరువాత మైనింగ్ రంగంలో సంస్కరణలు మొదలయ్యాయన్నారు. ఆ సంస్కరణల లాభం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంద న్నారు. ఇప్పటి వరకు 373కిపైగా మైనింగ్ బ్లాక్స్ వేలం పూర్తయిందన్నారు. అయితే ఈ ప్రయాణంలో 2023లో 24 క్రిటికల్ అండ్ స్టాటజికల్ బ్లాక్స్‌ను వేలం వేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. క్రిటికల్ మినరల్‌కు సంబంధించిన రెండవ, మూడవ ట్రాంచ్‌కు చెందిన బిడ్డర్స్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. వారికి నా అభినందనలు తెలిపారు.

అరుణాచల్ ప్రదేశ్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, కర్ణాటక, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ ఈ ఆరు రాష్ట్రాల్లో వేలం వేయడానికి 10 కొత్త క్రిటికల్ అండ్ స్ట్రాటజిక్ మినరల్ బ్లాక్‌లను గనుల శాఖ ఎంపిక చేసిందన్నారు. మినరల్ ప్రభావిత వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం 2015లో 23 రాష్ట్రాలలో 645 జిల్లాల్లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్‌లు ఏర్పాటు చేసిందన్నారు. మినరల్ రంగంలో ఇదో కీలక పరిణా మం, మైనింగ్ ప్రభావిత వర్గాల సంక్షేమం విద్యా, వైద్య, స్కిల్ డెవలప్‌మెంట్, వారి జీవనోపాధికి ఈ ఫండ్ కీలకంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా నేషనల్ డిఎంఎఫ్ పోర్టల్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిహార్ ఉప ముఖ్య మంత్రి విజయ్‌కుమార్ సిన్హా, మినిస్ట్రీ ఆఫ్ మైన్స్ జాయింట్‌సెక్రటరీ వీణాకుమారి, సర్వే ఆఫ్ ఇండియా జియాలజికల్ డైరక్టర్ జనార్ధన్ ప్రసాద్, తెలంగాణ డిజిఎం సుశీల్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# మేజర్ లీగ్‌లో వాషింగ్టన్ జైత్ర యాత్ర

## 42 పరుగుల తేడాతో టెక్సాస్ ఓటమి

## ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ అద్భుత ప్రదర్శన



**ఢిల్లీ:** మేజర్ లీగ్ క్రికెట్-2024 టోర్నీలో వాషింగ్టన్ ఫ్రీడమ్ తమ జైత్ర యాత్రను కొనసాగిస్తోంది. డల్లాస్ వేదికగా శనివారం జరిగిన టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 42 పరుగుల తేడాతో వాషింగ్టన్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వాషింగ్టన్ ఫ్రీడమ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 206 పరుగుల భారీ స్కోరు సాధించింది. వాషింగ్టన్ బ్యాటర్లలో కెప్టెన్ స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. హెడ్ కేవలం 22 బంతుల్లోన 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 పరుగులు చేయగా, స్మిత్ 40 బంతుల్లోన 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 57 రన్స్ చేశాడు. వీరిద్దరితో పాటు, మాక్స్‌వెల్ 34 పరుగులు, ఫియోనార్ 33 పరుగులతో రాణించారు. సూపర్ కింగ్స్ బౌలర్లలో నూర్ అహ్మద్ మూడు వికెట్లు, బ్రావో రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం 207 పరుగుల భారీ లక్ష్య ఛేదనతో బరిలోకి దిగిన టెక్సాస్ సూపర్ కింగ్స్ 164 పరుగులకే ఆలౌట్ అయింది. వాషింగ్టన్ బౌలర్లలో రచిన్ రవీంద్ర 4 వికెట్లతో సత్తా చాటాడు. ఇక జస్‌దీప్ సింగ్, గ్లెన్ మాక్స్‌వెల్ తలా మూడు వికెట్లు పడగొట్టి సూపర్ కింగ్స్ పతనాన్ని శాసించారు. సూపర్ కింగ్స్ బ్యాటర్లలో కెప్టెన్ డుప్లెసిస్ 32 బంతుల్లో 55 పరుగులు, 5 ఫోర్లు, 5 సిక్స్‌లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే క్లావెన్ సావాగ్ 23 బంతుల్లో 35 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో రాణించాడు. ఇక ఈ జట్టులో డెవాన్ కాన్వే 10 బంతుల్లోన 16 పరుగులు, అరోన్ హెర్డై 13 బంతుల్లో 19 పరుగులు, జోషు ట్రంప్ 7 బంతుల్లోన 2 పరుగులు, మెర్క్యూస్ స్టోనీస్ 15 బంతుల్లో 16 పరుగులు, మిలింద్ కుమార్ 4 బంతుల్లో 2 పరుగులు, డ్వానే బ్రోవ 2 బంతుల్లోన 1 పరుగు, మహ్మద్ మోహసిన్ 7 బంతుల్లో 8 పరుగులు, నూర్ అహ్మద్ 5 బంతుల్లో 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేశారు. చివరిగా జియా ఉల్ హక్ నాటౌట్‌గా 1 పరుగుతో నిలిచాడు. దీంతో సూపర్ కింగ్స్ 10 వికెట్ల నష్టానికి 164 పరుగులకే పరిమితమై చేతులెత్తేసింది.



# టీమిండియాకు అసిస్టెంట్ కోచ్‌లకై వేట

## నైట్ రైడర్స్ అభిషేక్, నెదర్లాండ్స్ టెన్‌కు అవకాశం

**ఢిల్లీ:** శ్రీలంక పర్యటనతో టీమిండియా ప్రధాన కోచ్‌గా మాజీ క్రికెటర్ గౌతం గంభీర్ ప్రస్థానం మొదలు కానుంది. శ్రీలంక పర్యటనలో భాగంగా అతడు భారత్ జట్టుకు మార్గనిర్దేశం చేయనున్నాడు. ఈ నెల 27వ తేదీ నుండి ఆరంభం కానున్న ద్వైపాక్షిక సిరీస్ నేపథ్యంలో గంభీర్‌కు సహాయక సిబ్బంది కూడా బాధ్యతలు చేపట్టనున్నారు. కోల్‌కతా నైట్ రైడర్స్‌లో గంభీర్‌తో కలిసి పనిచేసిన అభిషేక్ నాయర్, నెదర్లాండ్స్ మాజీ క్రికెటర్ టెన్ డస్కాటే టీమిండియా అసిస్టెంట్ కోచ్‌లుగా పనిచేయనున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా రాహుల్ ద్రవిడ్ హయంలో ఫీలిండ్ కోచ్‌గా పనిచేసిన టి దిలీప్ రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే బౌలింగ్ కోచ్ విషయంలో మాత్రం ఇంకా చర్చలు కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి. దక్షిణాఫ్రికా మాజీ పేసర్ మోర్నే మోర్కెల్ భారత్ బౌలింగ్ కోచ్‌గా నియమితులయ్యే ఛాన్స్ ఉండటంతో అతని పేరు పరిశీలనలో ఉంది. కాగా మోర్నే మోర్కెల్ సైతం గౌతమ్ గంభీర్‌తో గతంలో కలిసి పనిచేశాడు. ల్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా గౌతమ్ రెండేళ్ల సేవలు అందించాడు. ఆ సమయంలో మోర్నే మోర్కెలన కూడా లక్నో సిబ్బందిలో ఉండటం గమనార్హం. ఇక శ్రీలంక పర్యటనకు వెళ్లనున్న భారత్ జట్టుతో గంభీర్‌తో పాటు, దిలీప్, నాయర్ కూడా సోమవారం బయలు దేరనున్నట్లు తెలియవచ్చింది. టెన్ డష్కాటి మాత్రం తర్వాత జట్టుతో చేరనున్నాడు. కాగా టీమిండియా శ్రీలంకతో మూడు టీ 20, మూడు వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. టీ 20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్, వన్డే జట్టుకు రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నారు.

# డబ్ల్యూ టెన్నిస్ టోర్నీ క్వార్టర్ ఫైనల్స్‌లోకి సహజ

**ఢిల్లీ:** అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య డబ్ల్యూ 75 టోర్నీలో భారత్ తరపున ఆడుతున్న తెలంగాణ క్రీడాకారిణి యామలపల్లి సహజ సింగిల్స్‌లో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అమెరికాలో జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రపంచ 318వ ర్యాంకర్ సహజ 6-3, 7-6 (7/5)తో ప్రపంచ 177వ ర్యాంకర్ అమెరికాకు చెందిన రెండో సీడ్ ఎలిజబెత్ మాండ్లిక్‌పై అద్భుతమైన ఆట తీరుతో విజయం సాధించింది. డబుల్స్‌లో భారత్ నుండి సహజ, జపాన్‌కు చెందిన మీరోకో కువాటా జోడీ సెమీ ఫైనల్స్‌లోకి చేరింది.

# ఒలింపిక్స్‌లో వీరిపైనే ఆశలు

## 10 పార్ (పతకాలు) నినాదంతో భారత్

## 3 విభాగాల్లో శిక్షణకై రూ.210 కోట్లు ఖర్చు

## ఒక్క నీరజ్ చోప్రాపై రూ.5.72 కోట్లు వ్యయం

**ఢిల్లీ:** ప్రపంచంలోనే అతి పెద్ద క్రీడా సంగ్రామానికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంకో ఐదు రోజుల్లో పారిస్ ఒలింపిక్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఆసియా క్రీడలు 2022లో కేంద్ర ప్రభుత్వం 'ఈసారి 100 పార్' (ఈసారి 100 పతకాలు) అనే నినాదాన్ని ఇచ్చింది. ఇప్పుడు 2024 పారిస్ ఒలింపిక్స్ వంతు వచ్చింది. ఈ ఒలిపిక్స్ కోసం 'ఈసారి 10 పార్' అనే నినాదంతో పాల్గొంటోంది. టోక్యో ఒలింపికన్స్‌లో 7 పతకాలతో రికార్డు సృష్టించిన తర్వాత ఇప్పుడు భారత్ అథ్లెటిక్స్



లక్ష్యం 10 పతకాలు. ఈ నేపథ్యంలో తాజాగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఒక నివేదికను విడుదల చేసింది. దీనిలో టోక్యో ఒలింపిక్స్ తర్వాత పారిస్ సైకిల్ తయారీకి వివిధ క్రీడలు, ఆటగాళ్ల కోసం ఎంత ఖర్చు చేశారో వెల్లడించింది. దీని ప్రకారం అథ్లెటిక్స్ కోసం అత్యధికంగా రూ.96 కోట్లు ఖర్చు చేయగా, బ్యాడ్మింటన్‌కు రూ.72 కోట్లు, హాకీ ప్లేయర్లకు రూ.41.81 కోట్లు ఖర్చు చేసింది. ఈ మొత్తంతో పారిస్ ఒలింపిక్స్‌కు రెడీ అవుతున్న 5 గురు అథ్లెట్ల శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. ఒలింపిక్స్ సన్నద్ధత కోసం గత 3 ఏళ్లలో దాదాపు ప్రతీ అథ్లెట్‌పై భారత ప్రభుత్వం కోట్లు, లక్షలు ఖర్చు చేసింది. ఇందులో టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా అగ్రస్థానంలో ఉన్నాడు. ఇతనిపై మరోసారి భారీ అంచనాలు ఉన్నాయి. ఒలింపిక్స్ తర్వాత జరిగిన అనేక పెద్ద ఈవెంట్లలో పతకాలు సాధించాడు. అందుకే ఈ బల్లెం వీరుడిపై మరోసారి పెద్ద పెద్ద ఆశలు పెట్టుకుంది. ఈ మూడేళ్లలో నీరజ్‌కు విదేశాల్లో శిక్షణ, విదేశీ కోచ్, ఇతర అవసరాల కోసం రూ.5.72 కోట్లను వెచ్చించింది. ఇక బ్యాడ్మింటన్‌లో భారత్‌కు అతి పెద్ద ఆశాకిరణంగా నిలిచిన పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్ శెట్టిలకు పెద్ద మొత్తంలో ఖర్చు చేసింది. తాజాగా బీడబ్ల్యూఎఫ్ ర్యాంకింగ్స్‌లో నవంబర్-1 జోడీగా నిలిచి చరిత్ర సృష్టించిన సాత్విక్, చిరాగ్‌లకు విదేశాల్లో శిక్షణ, టోర్నీల్లో పాల్గొనడమే కాకుండా, విదేశీ కోచ్‌ల కోసం ఖర్చు చేసిన మొత్తం రూ.5.62 కోట్లు. అలాగే వరుసగా రెండు ఒలింపిక్స్‌లో రజతం, కాంస్య పతకాలు సాధించి అద్భుతాలు చేసిన స్టార్ షట్లర్ పీవీ సింధుకు ప్రభుత్వం భారీగానే ఖర్చు చేసింది. వరుసగా మూడో ఒలింపిక్స్‌లో పతకం సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా అవతరించాలని భావిస్తున్న ప్రభుత్వం జర్మనీలో శిక్షణ సౌకర్యాలతో పాటు, విదేశీ కోచ్, సహాయక సిబ్బందిని కూడా నియమించింది. ఇందు కోసం ప్రభుత్వం రూ.3.13 కోట్లను ఖర్చు చేసింది. కాగా గత ఒలింపిక్స్‌లో రజత పతకంతో దేశం ఒలింపిక్స్‌లో పతకాల పట్టికలో ఖాతా తెరచిన వెటరన్ వెయిట్ లిఫ్టర్ మీరాబాయి దానుపై ఈ సారి కూడా పతకం సాధిస్తుందనే నమ్మకాలు ఉన్నాయి. అందుకే మీరాబాయికి అమెరికాలో శిక్షణతో పాటు, బయోమెకానికల్ పరికరాల వంటి ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.2.74 కోట్ల రూపాయలు వ్యయం చేసింది. అలాగే 21 ఏళ్ల షూటర్ అనీష్ భన్వాలా ద్వారా గత రెండు వరుస ఒలింపిక్స్‌లో షూటింగ్ జట్టు వైఫల్యానికి ముగింపు పలకాలని భావిస్తోంది. ఒలింపిక్స్‌లో అరంగేట్రం చేయనున్న అనీష్‌కు వ్యక్తిగత కోచ్‌తో జర్మనీలో శిక్షణతో పాటు, మందుగుండు సామాగ్రి కొనుగోలులో సహాయంగా భారత్ ప్రభుత్వం రూ.2.41 కోట్ల రూపాయలను వెచ్చించింది. మరి ఈ ఒలింపిక్స్‌లో వీరంతా ఏ మేరకు పతకాలు తెస్తారనేది యావత్ భారత్ ఆతృతతో ఎదురు చూస్తోంది

# అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ లీగ్ ఖరారు

## 8 జట్లు 23 మ్యాచ్‌లు

**ఢిల్లీ:** అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ (యూటీటీ) లీగ్‌కు వేళయింది. దీనికి సంబంధించిన షెడ్యూల్



ఖరారైంది. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వేదికగా అగస్టు 22వ తేదీ నుండి సెప్టెంబరు 7వ తేదీ వరకూ ఈ అల్టిమేట్ టేబుల్ టెన్నిస్ టోర్నీ జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం ఎనిమిది జట్లు పాల్గొంటుండగా, 23 మ్యాచ్‌ల్లో ఇవి తలపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ గోవా ఛాలెంజర్స్ తమ తొలి మ్యాచ్‌లో జైపూర్ ప్యాట్రియాట్స్‌ను ఎదుర్కోనుంది. లీగ్‌లో స్టార్ ప్యాడర్లు శరత్‌కమల్, మనికా బత్రా, ఆకుల శ్రీజతో పాటు, బెర్నాండెటె, నినా మిత్లెహామ్, ఖాద్రి అరున లాంటి విదేశీ స్టార్లు పోటీ పడనున్నారు. కాగా ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ఒక్కో పోరులో ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇందులో పురుషుల, మహిళల సింగిల్స్ రెండేసి మ్యాచ్‌లు, ఒక మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.









Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14